08-03Pg1fB 1 ONG_08-03Pg1fB.qxd 07/Mar/26 11:45 PM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

epaper.vaartha.com WWW.VAARTHA.COM

: fb.com/vaartha Digital




Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-3-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 36 పేజీలు: 12 వెల: 8.00



08-3Pg2exHMNWJQEPVC 2_08-3Pg2exHMNWJQEPVC.qxd 08/Mar/26 12:19 AM Page 1



# భారత్ అవకాశాల గని

>> లీప్ లాంటి ప్రోత్సాహకాలను అందించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. ఓ ప్రజాప్రతినిధిగా గతంలో జనాభా నియంత్రణ పై మాట్లాడాను. ఇప్పుడు భవిష్యత్ ప్రమాదాన్ని గుర్తించి జనాభా నిర్వహణ పాలసీని ప్రోత్సహిస్తున్నాం. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ఇప్పుడు జనాభా వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. భారత్‌లో గతంలో పెద్ద కుటుంబ వ్యవస్థలు ఉండేవి. దేశానికి అదో పెద్ద ఆస్తి కూడా. ప్రస్తుతం మైక్రో ఫ్యామిలీలుగా మారాయి. ఈ విషయంలో ప్రజల దృష్టి కోణం మార్చాలన్న ప్రయత్నంలో ఉన్నామన్నారు.ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు ఉన్నత స్థానాల్లో ఉండడానికి 30 ఏళ్ల క్రితం తీసుకున్న వివిధ సంస్కరణలతో కూడిన నిర్ణయాలే కారణమన్నారు. 9 అంశాలతో కూడిన నగరాలను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని, క్రియేటివ్ సిటీని కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ప్రైవేటు శాటిలైట్లను కూడా తయారు చేసి లాంచ్ చేసేలా ఓ స్పేస్ సిటీని, డ్రోన్ల కోసం డ్రోన్ సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని సీఎం వివరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ సహా 110 దేశాల నుంచి 2700 మందికి పైగా ప్రతినిధులు, మేధావులు, నిపుణులు, వ్యూహకర్తలు హాజరయ్యారు. 2016 నుంచి జరుగుతున్న ప్రతిష్ఠాత్మక రైసినా డైలాగ్ సదస్సుకు తొలిసారిగా ఓ రాష్ట్ర ముఖ్యమంత్రికి నిర్వాహకులు ఆహ్వానం పలికారు. వారి ఆహ్వానం మేరకు సీఎం చంద్రబాబు ఈ రైసినా డైలాగ్ కు హాజరై తన అభిప్రాయాలను వివరించారు.

**భవిష్యత్‌లో అనేక దేశాలకు మన విద్యుత్: చంద్రబాబు:** అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారన్నారు. సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ–అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహించిన రైసినా డైలాగ్ సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంతో కలిసి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఏఐలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందే. మన దేశ భవిష్యత్తులో అనేక దేశాలకు విద్యుత్ ఇవ్వనుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉన్నారు. ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధులు పెరుగుతున్నారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5 శాతమే ఉంది. 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలని చెబుతున్నాం. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తాం. భవిష్యత్తులో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉంది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. విప్లవంగా ఆలోచించే వారికోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నాం. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్ సిటీలు కూడా నిర్మిస్తున్నాం. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో పెను మార్పులు వస్తాయి. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయి అని చంద్రబాబు అన్నారు.



శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రులు పియూష్ గోయెల్, జైశంకర్‌తో సీఎం చంద్రబాబు

## నాన్‌బెయిలబుల్ వారంట్

>> నిర్ణయించింది. ఈ క్రమంలో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. అక్కడ ఊరట లభించలేదు. ఈ క్రమంలో రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు రోజాకు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో లక్ష్మీదుర్గను ఏ2గా చేర్చిన సిట్ అధికారులు. రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టులో అను బంధ ఛార్జిషీట్ దాఖలు చేసిన సిట్ నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీతో లక్ష్మీదుర్గ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## ముగ్గురికి బెయిల్

>> రాజ్ కెసిరెడ్డి ప్రతినిధిగా బూనేటి చాణక్య కీలక పాత్రపోషించారు. బాలాజీ కుమార్ యాదవ్, ఎద్దల నవీన్‌కృష్ణ వైఎస్సార్సీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి ప్రధాన అనుచరులుగా ఉన్నారు. చెవిరెడ్డి ఆదేశాల మేరకు ముడుపుల సొమ్ము తరలింపులో క్రియాశీలకంగా వ్యవహరించారు. వీరు ముగ్గురుబెయిలు కోసం దాఖలు చేసిన పిటిషన్లపై ఇటీవల వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వు చేసిన న్యాయమూర్తి శుక్రవారం నిర్ణయాన్ని ప్రకటించారు. షరతులతో బెయిలు మంజూరు చేశారు.

# రివర్స్ టెండరింగ్‌తో వేలకోట్లు వృధా

>> ప్రత్యామ్నాయ భూములకు ల్యాండ్ బ్యాంకు ఏర్పాటుచేయడంలోనూ వైఫల్యం కనిపించినట్లు కాగ్ ఆక్షేపించింది. ఇది తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అమలు కాకపోవడం నిరక్ష్యమ్లేనని వ్యాఖ్యానించింది. పోలవరం ప్రాజెక్టులో జగన్ ప్రభుత్వం చేసిన కాంట్రాక్టర్ మార్పు ప్రాథమికంగా కీలక తప్పిదంగా కాగ్ స్పష్టం చేసింది. పాత కాంట్రాక్టర్‌ను ముందే తప్పించడం మరో తప్పని తేల్చిచెప్పింది. పోలవరం అథారిటీ చెప్పినా జగన్ సర్కారు పెడచెవినపెట్టడం వల్ల 2019 వరకు చేసిన కట్టడాలకు దిక్కులేకుండా పోయిందని పేర్కొంది. అందుకే డయాఫ్రమ్ వాల్, ఎగువ కాఫర్‌డ్యామ్‌లకు తీవ్ర నష్టం వాటిల్లిందని కాగ్ స్పష్టం చేసింది. రివర్స్ టెండర్ల వల్ల నిధులు ఆదా చేశామని వైఎస్సార్సీపీ చెబుతున్నవన్నీ ఉత్తుత్తి మాటలేనని కాగ్ ఉద్ఘాటించింది. గుత్తేదారులకు నిర్దేశించిన అర్హతలు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా లేవని కాగ్ స్పష్టం చేసింది. పైగా బిడ్డింగ్‌కు 21 రోజులకు బదులు 16 రోజులే గడువిచ్చారని వెల్లడించింది. మరింత సమయమివ్వాలని 14 మంది బిడ్డర్లు కోరినా పట్టించుకోలేదని పేర్కొంది. చివరకు ఒక్క బిడ్డర్ మాత్రమే టెండర్ ప్రక్రియలో పాల్గొనగా, ఆ సంస్థకే ఖరారు చేశారని తెలిపింది. కనీసం ఇద్దరు పాల్గొనాలన్న నిబంధనను కాలరాశారని కాగ్ తన నివేదికలో పేర్కొంది. ప్రధాన పనికి అనుబంధంగా అదనపు పనులను ఒప్పంద ధరల ప్రకారం కాంట్రాక్టర్ చేపట్టాలని కాగ్ గుర్తుచేసింది. అలాకాకుండా 2020–21 ఎస్ఎస్ఆర్ ధరలతో రూ. 669 కోట్ల 48 లక్షల రూపాయలకు అదే కాంట్రాక్టరు అప్పగించారని వెల్లడించింది. ప్రాజెక్టులో తవ్వితీసిన రూ.1660కోట్ల విలువైన మట్టిఉందని, కాలువలకు సంబంధించి రూ. 12.69కోట్ల విలువైన మట్టిఉందని, ఇందులో ఎక్కువభాగం దొంగిలించారని, రికవరీ చేయడానికి తీసుకున్న చర్యలులేవని పేర్కొన్నారు. కాలువల అలైన్‌మెంట్ మార్చడంవల్ల 4 కోట్లు వృథా అయిందని, కంకరమట్టిని యూనిట్‌రేటు రూ.0.60కోట్లకు బదులు రూ.5.96 కోట్లుగా తీసుకున్నారని, దీనివల్ల 5.36 కోట్లు నష్టపోయారని తెలిపారు. అనుమతి లేని అదనపు పనులు చేయించి రూ.15.74 కోట్లను చెల్లించారని తెలిపారు.

**గత ఆర్థిక సంవత్సరమంతా అప్పులే:** గత ఆర్థిక సంవత్సరం అంతా రుణాలు, చేబదుళ్లు, ఓవర్ డ్రాఫ్టులతోనే ప్రభుత్వం ఖజానాను నెట్టుకొచ్చింది. మొత్తం రాబడిలో ఏకంగా 31 శాతం మొత్తాన్ని రుణాల ద్వారానే గత ఏడాది ప్రభుత్వం సేకరించింది. 202425 సంవత్సరపు ఆర్థిక పరిస్థితిపై కాగ్ శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టిన నివేదికలో ఈ విషయం పేర్కొంది. ఖజానాలో ఒక్క రూపాయి కూడా ఉండని పరిస్థితుల్లోనే ఓవర్‌డ్రాఫ్టుకు వెళ్లాల్సి ఉంటుంది. గత ఏడాది 107 రోజుల పాటు ఈ సౌకర్యాన్ని రాష్ట్రం వినియోగించుకుంది. రు.56,631 కోట్లను ఓడిగా తీసుకుంది. దీనిపై కూడా 32 కోట్లను వడ్డీగా చెల్లించాల్సి వచ్చింది. స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీ, వేస్ అండ్ మీన్స్, ఓవర్ డ్రాఫ్ట ద్వారా సేకరించిన మొత్తం రూ.1,72,532 కోట్లు సేకరించినట్లు కాగ్ తెలిపింది. భారీగా తీసుకున్న రుణాల కారణంగానే ఆదాయ, ద్రవ్యలోటు కూడా పెరిగింది.

2023–24లో 38,683 కోట్లుగా ఉన్న ఆదాయ లోటు 2024–25 సంవత్సరానికి 60 వేల కోట్లు దాటినట్లు కాగ్ పేర్కొంది. ద్రవ్యలోటు కూడా 2023–24లో 62,720 కోట్లుగా ఉండగా, 2024–25 సంవత్సరానికి 81,071 కోట్లకు చేరినట్లు కాగ్ వెల్లడించింది.

## బెజవాడ బస్టాండ్ సమీపంలో కార్డన్ సెర్చ్

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 7,ప్రభాతవార్త:** శనివారం సాయంత్రం సిపి కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో ఈస్ట్ జోన్ డిసిపి కృష్ణకాంత్ పటేల్ అధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ఈగల్ ఐజి రవికృష్ణ పర్యవేక్షణలో వజ్రప్రహార్ ఆపరేషన్ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజాము ఐదు గంటల సమయంలో నగరం లోని అన్ని ప్రదేశాలలో,లాడ్జిలలో,బస్టాండ్‌లలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించారన్నారు. ఈ తనిఖీలలో వివిధ విభాగాలకు చెందిన సుమారు 70 మంది సిబ్బంది పాల్గొన్నారు. కృష్ణలంక స్టేషన్ పరిధి లోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో కృష్ణలంక సిఐ నాగరాజు వారి సిబ్బంది టాస్క్‌ఫోర్స్ ,ఈగల్ బృందాలతో ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తున్న సమయంలో షిర్డి బాలాజీ హోటల్ డార్మిటరీలో ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో తనిఖీలను నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి బ్యాగును చెక్ చేస్తున్న సమయంలో సదరు బ్యాగులో నుండి ఒక రివాల్వర్ తీసి తనిఖీ చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎం.విజయ సారథి నాయక్‌కు గురిపెట్టి ఇక్కడి నుండి వారు వెళ్ళకపోతే చంపేస్తానని బెదిరించాడు. రూం బయట ఉన్న సిబ్బంది రూం లోకి రాగా వారిని త్రోసివేసి అక్కడ నుండి పారిపోయాడు. ఈ విషయంపై హెడ్ కానిస్టేబుల్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం కనకం మురళికి నాలుగు నెలల క్రితం ట్రైన్‌లో బీహార్‌కు చెదిన సోనూ అనే వ్యక్తి పరిచయమైనట్లు,అతని ఫోన్లో చాలా ఆయుధాలు పట్టుకుని దిగిన ఫోటోలను చూసినాడు. ఈ క్రమంలో గతంలో మురళి,అతని స్నేహితులకు అదే గ్రామానికి చెందిన మరో వర్గం వారికి మధ్య ఘర్షణ జరిగింది. పెద్ద మనుష్యుల సమక్షంలో రాజీ చేశారు. వేరొక వర్గం వారు ఎప్పుడైనా వీరిపై దాడి చేసి చంపుతారనే భయం మురళికి ఉండటంతో సోనుతో ఫోన్‌లో మాట్లాడి తనకు ఒక గన్ కావాలని అడిగాడు. సోనూ డబ్బులు తీసుకొంని బీహార్ వస్తే ఇప్పిస్తానని చెప్పగా డిసెంబరు నెలలో వెళ్ళి ఒక పిస్టోల్,ఐదు రౌండ్లను తీసుకొని వచ్చాడు. వాటిని తన వద్దే ఉంచుకున్నాడు. గుంటూరులో గుడారాల పండుగకు వెళ్ళేందుకు విజయవాడ వచ్చి,పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపం లోని బాలాజీ డార్మిటరీలో రూం తీసుకొన్నాడు. ఈ క్రమంలో పోలీసు వారి తనిఖీలను చూసి భయపడి ఏ విధంగానైనా తప్పించుకోవాలని గన్ బయటకు తీసి పోలీసు వారికి చూపించి పోలీసు వారిని కాల్చి చంపుతానని బెదిరించి పరారయ్యాడు. అనంతరం ఈ సంఘటనపై కృష్ణలంక పోలీసు స్టేషన్ నందు ఆర్మ్ చట్టం,హత్యాయత్నం తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. ఇతనిని రాజీవ్‌గాంధీ పార్క్ ఎదురుగా ఉన్న కృష్ణానదిలో రైల్వే ట్రాక్ క్రింద కృష్ణలంక పోలీసులు మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేసి అతని నుండి యుఎస్ఎ ఎన్ 1177 అని రాని ఉన్న బేరల్ రెండవ వైపు 7.69 ఎంఎం రివాల్వర్‌ను,5 బులెట్లను,పెప్పర్ స్ప్రేను,ఎలక్ట్రికల్ షాకింగ్ గన్‌ను స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పాన్ కార్డు నిబంధనల్లో భారీ మార్పులు చేసిన ఐటి శాఖ

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** పాన్ కార్డు నిబంధనల్లో భారీ మార్పులను ఐటి శాఖ చేసింది..ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి రానున్న ఆదాయపు పన్ను చట్టం2025 సామాన్యులకు ఊరటనిస్తోంది. బ్యాంకింగ్ లావాదేవీల్లో రోజువారీ రూ.50 వేల పరిమితిని తొలగించి, వార్షికంగా రూ.10 లక్షలకు మార్చారు. ఆస్తి కొనుగోలుపై పాన్ పరిమితిని రూ.20 లక్షలకు, హోటల్ బిల్లులపై రూ.లక్షకు పెంచారు. రూ.5 లక్షల లోపు వాహనాలకు పాన్ అవసరం లేదు. పన్ను నిబంధనలను సరళతరం చేస్తూ సెక్షన్లను 536కి తగ్గించారు.

# ఇంత ప్రోటోకాల్ వైఫల్యమా?

>> బెంగాల్ బిడ్డనే అని అన్నారు.9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్‌లోని సిలిగురికి వెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతికి ముఖ్యమంత్రి లేదా ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు స్వాగతం పలకాలి. కానీ అధికారికంగా స్వాగతం పలకడానికి ప్రభుత్వం తరఫున ఎవరూ రాలేదు. అంతర్జాతీయ సంతాల్ సదస్సును బిధాన్ నగర్‌లో నిర్వహించాల్సి ఉండగా, అధికారులు సిలిగురిలోని గోసాయిన్ పూర్‌కు మార్చారని ద్రౌపది ముర్ము తెలిపారు. సంతాల్ సదస్సుకు పెద్ద ఎత్తున సంతాల్ ఆదివాసీలు తరలి వస్తుండటం తాను చూశానని, కానీ వారిని కొంతమంది అడ్డుకున్నారని ఆరోపించారు. సంతాల్ జాతీయులు ఏకంకావడం, చదువుకోవడం, బలోపేతం కావడం వారికి ఇష్టం లేనట్లుగా ఉందని అన్నారు.

# ఫ్రీజర్ లోపంవల్లే పాల మృతులు!

>> పరిధిలోని చౌడేశ్వరనగర్ మరియు స్వరూప్‌నగర్ ప్రాంతాలలో నివాసం ఉంటున్న వారికి ఈ పాలను గత కొంతకాలంగా సరఫరా చేస్తూ పాల వ్యాపారం చేస్తున్నాడు. అ ప్పటినుండి అనగా ఈ నెల .16. నుండి 24 వరకు సుమారు 20 మంది బాధితులు వివిధ ఆసుపత్రులలో చేరగా, వారిలో ఇప్పటివరకు 9 మంది మరణించడం జరిగింది. మిగిలిన 11 మంది వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 15 న పోసిన పాలు చేదుగా ఉన్నట్టుగా, వాటిని అమ్మితే ఏదైనా ఇబ్బంది రావచ్చని కొంతమంది ఖాతాదారులు గణేశ్వరరావు కి చెప్పడం జరిగింది. కానీ గణేశ్వరరావు ఆ మరుసటి రోజు అనగా 16 న కూడా ఆ పాలు రాజమహేంద్రవరంలోని వివిధ ప్రాంతాలలోని ఖాతాదారులకు యధావిధిగా సరఫరా చేశారు. వారిలో కొంతమంది వరుసటి రోజు పాలు చేదుగా ఉన్నాయని రిపోర్ట్ చేయడం జరిగింది. గణేశ్వరరావు ఫ్రీజర్ లీక్ అవుతున్నట్టు గమనించి, ఫ్రీజర్ ను రాజమహేంద్రవరం లోని టింకరింగ్ వర్క్ షాప్ వద్దకు రిపేరు నిమిత్తం తీసుకువెళ్లి, దానిని రిపేరు చేయిపించి, లీక్ అవుతున్న కంటైనర్ కు ఫ్రీజర్ వాల్స్ కు, ఎంసీలు అతికించినట్లు విచారణలో గుర్తించారు. ల్యాబ్ ల నుండి వచ్చిన 5గురు రిపోర్టులు మరియు ఫోరెన్సిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పరిశీలించి ఇచ్చిన ఫైనల్ ఒపీనియన్ ఆధారంగా చనిపోయిన బాధితులు విషపూరితమైన ఈ జి ఇథైలిన్ గ్లై కాల్" కలిసిన కల్తీ పాలను సేవించడం వల్ల వచ్చిన కిడ్నీ ఫెయిల్యూర్ ద్వారా మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ సంభవించింది. కల్తీ పాలు సరఫరా చేసి నిరక్ష్యంగా వ్యవహరించి 9 మంది మృతికి కారణమైన అడ్డాల గణేశ్వరరావు పై 9 కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు.

## మరో 130 మంది మావోయిస్టులు లొంగుబాటు

**హైదరాబాద్ మార్చి 7, ప్రభాతవార్త:** మావోయిస్టు అగ్రనేత గణపతి సహా అజ్ఞాతంలో వున్న మావోయిస్టులంతా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు చట్ట పరిధిలో చేయాల్సిన సహాయం చేస్తామని, పునరావాసంతో పాటు రక్షణ కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అజ్ఞాతంలో వున్న 130 మంది మావోయిస్టులు తమ ఆయుధాలతో సహా లొంగిపోయిన సందర్భం గా బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా సిఎం మాట్లాడుతూ శాంతియుతంగానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, హింసతో దేనికి జవాబు లభించదని అన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా అజ్ఞాతంలో వున్న 130 మంది నక్సలైట్లు 124 ఆయుధాలతో లొంగిపోవడం మంచి పరిణామమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 721 మంది నక్సలైట్లు 260 ఆయుధాలతో లొంగిపోయారని ఇది ఒక రికార్డుగా సిఎం తెలిపారు. తాజాగా లొంగిపోయిన 130 మందిలో 125 మంది ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన వారు కాగా నలుగురు తెలంగాణ, ఒకరు ఎపికి చెందిన వారుగా సిఎం తెలిపారు . లొంగిపోయిన వారు వారి రాష్ట్రంలో వెళ్లాలనుకుంటే ఇబ్బంది లేదని తెలంగాణలోనే వుండాలనుకున్నా పునరావాసం కల్పిస్తామని ఆయన తెలిపా రు. లొంగిపోయిన వారికి మెరుగైన జీవనం గడిపేందుకు అవకాశం కల్పిస్తామని, వీరికి ప్రత్యేకంగా ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తామని, ఈ కార్డులతో నిమ్స్ సహా కొన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందేలా చూస్తామని సిఎం హామీ ఇచ్చారు. నక్సలైట్ల విషయంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ శాంతియుత కోణంలోనే చూసిందని ఆయన తెలిపారు. ఇదే విషయాన్ని తాను కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు వెల్లడించామని ఆయన తెలిపారు. లొంగిపోయిన నక్సలైట్లకు ఇస్తున్న పునరావాసం ఇప్పుడున్న పరిస్థితుల్లో సరిపోవడం లేదని, దీనిని పెంచే విషయమై కేంద్ర హోం మంత్రితో తాను చర్చించానని, రివార్డుల మొత్తం కూడా పెంచే విషయాన్ని చర్చించానని సిఎం తెలిపారు. అయితే ఆయుధాల విషయంలో రాష్ట్రంతో పాటు కేంద్రం వైఖరి ఒకటేనని ఆయన స్పష్టం చేశారు. ఆయుధాలు కేవలం భద్రతా బలగాల వద్ద మాత్రమే వుండాలని, ఎవరుపడితే వారు ఆయు ధాలను ధరించి ఇష్టం వచ్చినట్లు చేస్తానంటే కుదదని, ఈ విషయంలో కఠినంగా వుండాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారని, తన వైఖ రి కూడా ఇదేనని సిఎం వెల్లడించారు. మావోయిస్టులు ఆయుధాలను వీడాల్సిందేనని, లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని, ప్రజల సమ స్యల కోసం చట్టపరంగా పోరాడాలని, ఇందుకు తాము కూడా సహకరిస్తామని సిఎం హామీ ఇచ్చారు. ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు అగ్ర నే తలు దేవ్‌జీ, రాజిరెడ్డి బడె చొక్కారావు తదితరులతో తాను భేటీ అయ్యానని, ఈ సందర్భంగా వారు తమ డిమాండ్లను తన ముందు వుంచారని సిఎం తెలిపారు. లొంగిపోయిన అగ్ర మావోయిస్టు నేతల డిమాండ్ల విషయంలో తాను చట్ట పరిధిలో చేస్తానని హామీ ఇచ్చానని, ఇందులో రాష్ట్రపరిధిలో కొన్ని వుంటే, మిగతావి కేంద్రం పరిధిలో వుంటాయని ఆయన తెలిపారు. మావోయిస్టు అగ్ర నేతల డిమాండ్లను తాను కేంద్ర హోం మం త్రి అమిత్ షా వద్ద ప్రస్తావించానని, వారికిచ్చే రివార్డులను పెంచాలని కోరానని, నక్సలైట్ల డిమాండ్లు చట్ట పరిధిలోనే వుండాలని అమిత్ షా సూచి ంచారని సిఎం తెలిపారు. లొంగిపోయిన నక్సలైట్లకు పునరావాసం కల్పించాలని, ఆయుధాలు వీడిన వారిని స్వాగతించాలని, ఈ విషయంలో కచ్చి తంగా వుండాలని అమిత్ షా చెప్పారని సిఎం వెల్లడించారు. నక్సలైట్ల విషయంలో తమ ప్రభుత్వం సానుకూలంగానే వుందని, అయితే వారంతా లొంగిపోయి సాధారణ జీవనం గడపాలని, ఇందుకు కావలసిన మౌలిక వసతులను తాము కల్పిస్తామని సిఎం హామీ ఇచ్చారు. లొంగిపోయిన వా రు సాధారణ జీవనం సాగించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని సిఎం భరోసా ఇచ్చారు. లొంగిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, అవకా శాన్ని బట్టి ఇళ్ల స్థలాలు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని సిఎం హామీ ఇచ్చారు. నక్సలైట్లు బారీగా లొంగిపోవడం వెనుక కృషి చేసిన డిజిపి శి వధర్ రెడ్డి, ఎస్ఐబి ఐజి సుమతిని సిఎం కొనియాడారు. మావోయిస్టులు వరుసగా లొంగిపోతున్న తరుణంలో అజ్ఞాతంలో వున్న అగ్రనేత గణపతి సహా మిగతా వారు కూడా జనజీవన స్రవంతిలో కలవాలన్నది తన ధ్యేయమని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వయో భారంతో బాధపడుతున్న గణపతి లొంగిపోవాలని ఆయన పుట్టి పెరిగిన గ్రామవాసు లు కూడా కోరుకుంటున్నారని సిఎం తెలిపారు. తొలితరం నక్సలైట్ నాయకుడు కొండపల్లి సీతారామయ్య తరువాత గణపతికి అంతటి పేరు వుంద ని సిఎం ఈ సందర్భంగా తెలిపారు.

### వారం - వర్జ్యం

08-03-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, పూర్వాభాద్ర కార్తె
పంచమి రా. 9.13
స్వాతి మ. 1.33
వర్జ్యం : రా. 7.46-9.33
దు.ఉ. 4.38-5.26
శుభసమయం: ఉ. 5.30-6.30, సా. 6.30-7.00
రాహుకాలం సా. 4.30-6.00

### వారాఫలం

**మేషం:** సుదూర ప్రాంతాలలో ఉన్న మీ ఆప్తులకు మీ అనునయ వాక్యాల ద్వారా ధైర్యం చెప్తుతారు. ఆరోగ్య విషయంజాగ్రత్త.

**వృషభం:** బాధ్యతలను నక్రమంగా నిర్వహిస్తారు. కొన్ని ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు తొలగి పోతాయి. వాహనసౌఖ్యం.

**మిథునం:** ఋణబాధల నుండి కొంత ఉపశమనం పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్త్రలాభం కలదు.

**కర్కాటకం :** విహారయాత్రలు, సంతాన సంక్షేమ కార్యక్రమాలకు అధికంగా ధనవ్యయం చేయవలసి వస్తుంది.

**సింహం:** అపాత్రదానం చేయడం వలన వచ్చే అనర్థాలను ఎదుర్కొనవలసి రావచ్చు. బ్యాంక్ లావాదేవీలు అనుకూలం.

**కన్య :** ఆర్థిక లావాదేవీలు సంతృప్తికరంగా ఉంటాయి. సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వస్త్రలాభం.

**తుల :** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. జీవితభాగస్వామి సలహాలను సంప్రదింపులను తీసుకుంటారు.

**వృశ్చికం:** మీపైన పిటిషన్లు విచారణలు పెద్దగా ప్రభావం చూపించవు. స్థిరాస్తులు అమ్మేటప్పుడు జాగ్రత్తగా ఉండండి.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. అపూర్వమైన వస్తువులు కొనుగోలు.

**మకరం:** మీరంటే ఇష్టం లేని వ్యక్తులు మిమ్మల్ని నిందారోపణలకు గురిచేస్తారు. వ్యాపార విషయాలలో నిదానంగా వ్యవహరించండి.

**కుంభం:** మానసిక ప్రశాంతతకు భంగం కలిగించే ఎటువంటి అంశాలను ఏ మాత్రం లెక్కపెట్టరు. ప్రయాణాలు.

**మీనం :** కార్యాలయాలలో మీ పనితీరు మెరుగ్గాఉంటుంది. వ్యాపారంలో మీ ప్రతిభా పాటవాలను కనబరుస్తారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శనివారం గవర్నర్ నజీర్ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న శాస్త్రవేత్త శశికళ సిన్హా

# పరిశోధనలు జరగాలి

>> ప్రాధాన్యం ఇస్తుందన్నారు. తన ప్రసంగం ముగింపులో గవర్నర్ దేవి మహత్యం నుంచి కొన్ని శ్లోకాలు చదివి వినిపించారు. హైదరాబాద్ డిఆర్‌డిఒకు చెందిన క్షి పణి విశ్రాంత శాస్త్రవేత్త శశికళ సిన్హాకు స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్‌ను ఛాన్సలర్ హోదాలో జస్టిస్ నజీర్ ప్రదానం చేశారు. ఆమె రక్షణరంగంలో చేసిన సేవలకు ఈ గౌరవడాక్టరేట్ ప్రదానం చేశారు. అనంతరం స్నాతకో త్సవంలో భాగంగా విద్యార్థినులకు పెద్ద సంఖ్యలో పురస్కారాలు ప్రదానం చేశారు.

## అమెరికా రక్షణ రాడార్ ధ్వంసం

>> భూగర్భ క్షిపణి కేంద్రాలపై భారీ క్షిపణులతో దాడులుచేస్తోంది. 80కిపైగా యుద్ధవిమానాలు, 230 బాంబులతో ఇరాన్ భూగర్భ క్షిపణి ఫ్యాక్టరీపై దాడిచేసింది. అంతేకాకుండా డ్రోన్లు, క్షిపణులు బయటికి రాకుండా కాపలా వేసి మరీ దాడులుచేస్తుండటంతో ఇరాన్ రక్షణరంగపరంగా యుద్ధంలో నిర్వీర్యం అవుతున్నదని తెలుస్తోంది. ఖండాంతర క్షిపణులకు సంబంధించి నిల్వకేంద్రం, ఉత్పత్తికేంద్రమే తమలక్ష్యం అని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇదిలా ఉంటే గల్ఫ్‌దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పారు. పొరుగుదేశాలపై ఇరాన్‌దాడులుచేసినందుకు క్షంతవ్యులమని, ఇకపై ఆ దేశాలపై దాడులు చేయకూడదని ఇరాన్ తాత్కాలిక నాయకత్వం నిర్ణయించిందన్నారు. పొరుగుదేశాలపై దాడులు, క్షిపణి ప్రయోగాలు ఉండవని ఆదేశాలనుంచి మాదేశంపైకి దాడులు జరగనంతవరకే మేం దాడులకు దిగబోమని పెజెష్కియాన్ అన్నారు.

# కల్తీ నెయ్యి కేసు

>> సికింద్రాబాద్‌కు చెందిన విజయభాస్కర్‌రెడ్డిని టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితుడిగా(ఏ34) చేరుస్తూ గత నవంబరు 23న నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ మెమో దాఖలు చేసింది. అర్హత లేని డెయిరీలకు సహకరించడం ద్వారా ఆయా సంస్థల నుంచి ఆయన భారీగా లబ్ధి పొందారని సిట్ తెలిపింది. ఆల్ఫా డెయిరీ ప్రతినిధుల నుంచి 8 గ్రాముల గోల్డ్ కాయిన్.. వైష్ణవి, భోలేబాబా, మాల్‌గంగా, ప్రీమియర్ ఫుడ్స్ తదితర డెయిరీల నుంచి హైదరాబాద్‌లోని హవాలా ఏజంట్ ద్వారా మొత్తం రూ.83 లక్షలు లంచంగా తీసుకున్నారని ఆరోపించింది.

## కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై ముగిసిన విచారణ తీర్పును రిజర్వ్‌లో పెట్టిన తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**

**హైదరాబాద్,మార్చి7:** తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు క్లైమాక్స్‌కి చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీం కోర్టు విధించిన గడువు 12వ తేదీతో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. కాగా, రెండు రోజుల క్రితం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనర్హత పిటీషన్‌పై విచారణ పూర్తి కాగా, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్లపై దాఖలైన పిటిషన్లపై శనివారం స్పీకర్ ఛాంబర్ లో కీలక విచారణ జరిగింది.

# మమతా బెనర్జీ అన్ని హద్దులు దాటేసారు

## రాష్ట్రపతిని అవమానించడం రాజ్యాంగ విరుద్ధం

### ప్రధాని నరేంద్రమోడీ ధ్వజం

**న్యూఢిల్లీ,మార్చి 7:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రోటోకాల్ వివాదంపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. తృణమూల్ కాంగ్రెస్, సీఎం మమతా బెనర్జీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్ని హద్దులూ దాటేసారని ఆయన ధ్వజమెత్తారు. అంతర్జాతీయ సంతాల్ సమావేశం వేదికను మార్చాడాన్ని తప్పుపట్టారు. ఈ పరిణామాలు సిగ్గుచేటు, అనూహ్యమైనదని అభివర్ణించారు. శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి, వేదికను బిధాన్‌నగర్ నుంచి గోష్పైపూర్‌కు ఎందుకు మార్చారని ప్రశ్నించారు. మమతా బెనర్జీ లేదా ఇతర మంత్రులు ఎవరూ రిసీవ్ చేసుకోవడానికి రాకపోవడంపై రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ సంతాల్ సంస్కృతిని నిర్లక్ష్యంగా చూస్తోందని ఆరోపించారు. రాష్ట్రపతి కూడా గిరిజన సమాజానికి చెందినవారని ఎత్తి చూపారు. ఇది సిగ్గుచేటు మరియు అపూర్వమైనది. ప్రజాస్వామ్యం, గిరిజన వర్గాల సాధికారతపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ నిరుత్సాహపడ్డారు. గిరిజన సమాజానికి చెందిన రాష్ట్రపతి జీ వ్యక్తం చేసిన బాధ, వేదన భారతదేశ ప్రజల మనస్సులలో తీవ్ర విచారాన్ని కలిగించింది. పశ్చిమ బెంగాల్‌లోని టిఎంసి ప్రభుత్వం నిజంగా అన్ని పరిమితులను దాటింది. రాష్ట్రపతికి జరిగిన ఈ అవమానానికి వారి పరిపాలన బాధ్యత వహిస్తుంది. సంతాల్ సంస్కృతి వంటి ముఖ్యమైన అంశాన్ని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం కూడా అంతే దురదృష్టకరం అని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి పదవి అంటే రాజ్యాంగ బద్ధమైన ఎంతో పవిత్రమైన కొలువు అని ఆయన గుర్తుచేసారు. అయితే పశ్చిమబెంగాల్‌లోని మమతా టిఎంసి నేతలు మాత్రం రాష్ట్రపతిని అడ్డంపెట్టుకుని ఎన్నికలకు వస్తున్న తరుణంలో బిజెపి రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు.

# తెలంగాణలో నిప్పుల కొలిమి

## రెడ్ అలర్ట్ జారీ

## 41 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** తెలంగాణ నిప్పుల కొలిమిలా మారుతోంది. ఉత్తర భారతదేశం నుంచి వీస్తున్న పొడిగాలుల కారణంగానే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత ఎండలు పెరుగుతాయి. కానీ ఈసారి తొలి వారంలోనే వేడి తీవ్రత మొదలైంది. దీంతో ఈ సీజన్‌లోనే అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం, మంచిర్యాల, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలంటూ వాతావరణ కేంద్రం రెడ్‌అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రత 39 నుంచి 41 డిగ్రీలకు చేరిందని, రాబోయే నాలుగు రోజులు ఇవే గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని పేర్కొంది. తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పులు వీచే అవకాశమున్నదని హెచ్చరించింది. ఇక హైదరాబాద్‌లో కూడా గతంలో కంటే భిన్నంగా మార్చిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 37 నుండి 38 డిగ్రీలుగా నమోదయ్యాయి. ఆదిలాబాద్ అర్బన్, ధర్మపురి, ఖమ్మం అర్బన్ ప్రాంతాల్లో 38.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరో 14 జిల్లాల్లో 38.5 డిగ్రీలపైనే రికార్డు అయ్యింది. మరోవైపు ఎండలు పెరుగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిదని అధికారులు హెచ్చరించారు. భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

08-3Pg3exHMNWJQE 3 ONG_08-3Pg3exHMNWJQE.qxd 08/Mar/26 12:18 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-3-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 36 పేజీలు: 12 వెల: 8.00



మూడేళ్ల చిన్నారిపట్ల టీచర్ దాష్టీకం 9లో

వంటగ్యాస్ ధర రూ.60 హెచ్చింపు వాణిజ్యంలో


# భారత్ అవకాశాల గని

## సంస్కరణల వల్లే దేశం అభివృద్ధి..

### త్వరలో రివర్స్ మైగ్రేషన్ తథ్యం

### ప్రపంచంలో ఎక్కడచూసినా భారతీయులే

### ప్రమాద నివారణకే కొత్త జనాభా విధానం

### రైసినా డైలాగ్-2026 సదస్సులో సీఎం చంద్రబాబు



శనివారం న్యూఢిల్లీలో జరిగిన రైసినా డైలాగ్-2026లో సదస్సులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైసినా డైలాగ్ -2026 సదస్సులో ఆయన పాల్గొన్నారు. సాంకేతికత, సుపరిపాలన్త భవిష్యత్తు అంశాలపై చంద్రబాబు కీలక ఉపన్యాసం చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ అనేక విషయాల్లో కేంద్రంతో కలిసి ముందుకెళ్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉందని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలకు విస్తృత సేవలు అందిస్తున్న వారిలో భారతీయులే ఎక్కువగా ఉన్నారు.ప్రపంచంలో ఎక్కడైనా భారతీయులే అత్యుత్తమ డిప్లొమాట్స్. ఎక్కడికి వెళ్లినా స్థానికులతో కలిసిమెలిసి నివసించటంలో వారికి మించిన వారులేరు. ప్రత్యేకించి ఐటీ సహా వివిధ రంగాల్లో గ్లోబల్ కమ్యూనిటీకి, ప్రపంచ సంక్షేమానికి భారతీయులు సేవలు అందిస్తున్నారు. గతంలో భారతీయ నిపుణులు సిలికాన్ వ్యాలీ లాంటి చోటకు మేధో వలస జరిగింది. కానీ త్వరలో రివర్స్ మైగ్రేషన్ అంటే మొదలవుతుంది నిపుణులు, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. ప్రస్తుతం దూరాలు అనేవి ఒక అంశం కాదు. ఎక్కడి నుంచైనా పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయి. నాలెడ్జ్ ఎకానమీలో భాగంగా ఎక్కడైనా ఓ పెద్ద కంపెనీని ప్రారంభించి పనిచేసేందుకు అవకాశం ఉంది. త్వరలో డేటా సెంటర్‌ల కోసం గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నాం. భారత్ లో ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్ ఫర్మేషన్ జరుగుతోంది. గ్రీన్ ఎనర్జీ కారిడార్ తో పాటు ఇతర సంప్రదాయ విద్యుత్ కారిడార్ లు ఉంటాయి. త్వరలోనే భారత్ విద్యుత్ ను ఎగుమతి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. గ్రీన్ అమ్మోనియా కూడా ఏపీలో ఉత్పత్తి చేస్తున్నాం ఏఐ సహా క్వాంటం ఏఐ ఆల్గారిథమ్స్ కోసం పెద్ద ఎత్తున అవకాశాలు ఉంటాయి ఇటీవల ట్రైనింగ్ కోసం కోసం పిలుపు ఇస్తే 50 వేల మంది రిజిస్టర్ చేసుకుని శిక్షణ పొందుతున్నారు.

**మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయం:** ఏజింగ్ సమస్యను ఎదుర్కొంటున్న దేశాలు జనాభా నిర్వహణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది అందుకే ఫెర్టిలిటీ రేటును పెంచేలా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీని రూపొందించామన్నారు. 1.5 శాతం నుంచి 2.1 శాతంకు ఫెర్టిలిటీ రేటు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయం,నెలవారీగా రూ.1 వెయ్యి అందించాలని నిర్ణయించామన్నారు. చైల్డ్‌కేర్ >>2



ఇరాన్ దాడిలో ధ్వంసమైన అమెరికా రక్షణ రాడార్ వ్యవస్థ

# అమెరికా రక్షణ రాడార్ ధ్వంసం

## జోర్డాన్‌పై డ్రోన్‌లతో దాడి జరిపిన ఇరాన్

### గల్ఫ్‌దేశాలకు తర్వాత క్షమాపణ చెప్పిన ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

### హర్మొజ్ జలసంధి చేరిన అమెరికా యుద్ధనౌకలు

### దాడులు ఉధృతం చేస్తామన్న ట్రంప్

### ఇజ్రాయెల్ దాడుల్లో దక్షిణ లెబనాన్‌లో 40 మంది మృతి

**టెహ్రాన్/జెరూసలెం, మార్చి 7:** మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధంలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సేనలు భీకర దాడులుచేస్తుంటే మరోపక్క గల్ఫ్‌స్థావరాల్లోని అమెరికా స్థావరాలపై అదునుచూసి దెబ్బకొడుతోంది ఇరాన్. అమెరికాకు గల్ఫ్‌దేశం జోర్డాన్‌లో అత్యంత రక్షణ రంగ థాడ్ కీలకస్థావరం ఏర్పాటు చేసింది. వీటిని తన డ్రోన్లసాయంతో ధ్వంసంచేయడంతో అమెరికాకు సుమారు రూ.2500కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు అంచనా. బాలిస్టిక్ క్షిపణులను అత్యంత ఎత్తులోనే గుర్తించి వాటిని ధ్వంసంచేస్తుంది. యుద్ధం ప్రారంభ రోజుల్లోనే ఇరాన్ ఈ దాడి చేసిందని అధికారులు కూడా వెల్లడించారు. ఖరీదైన ఈ రాడార్ వ్యవస్థ ధ్వంసంకావడంతో గల్ఫ్‌ప్రాంతంలో అమెరికా మిత్రదేశాల రక్షణ వలయంపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. అంతటితో ఆగకుండా మరో గల్ఫ్‌దేశం దుబాయ్ ఎయిర్‌పోర్టుపై మరోసారి ఇరాన్‌డ్రోన్లతో దాడిచేసింది. ఇరాన్ వ్యూహాత్మక దాడులకు ధీటుగా అమెరికా మిత్రదేశం ఇజ్రాయెల్ కూడా అంతే స్థాయిలోభీకర దాడులకు సిద్ధంఅవుతోంది. ఇరాన్ ఏర్పాటుచేసుకున్న >>2

# ఇంత ప్రొటోకాల్ వైఫల్యమా?

## మమత ప్రభుత్వంపై రాష్ట్రపతి అసహనం



**కోల్‌కతా, మార్చి 7:** పశ్చిమబెంగాల్ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ వైఫల్యం కనిపించిందని ఆమె వ్యాఖ్యానించారు. ఉత్తరబెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతివ్వలేదని, అలాగే రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు ముఖ్యమంత్రి లేదా మంత్రుల నుంచి అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. ఆదివాసీ సదస్సుకు తాను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉందని తెలిపారు. దీనికి ప్రభుత్వం అనుమతించకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఇంత చేసినప్పటికీ తనకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఎలాంటి ద్వేషం లేదని, ఆమె తన సోదరితో సమానమని అన్నారు. కానీ ఆమె కోపంగా ఉండవచ్చని వ్యాఖ్యానించారు. బెంగాల్ గవర్నర్ ట్రాన్స్‌ఫర్ అయినందున స్వాగతం పలకలేక పోయారని తనకు తెలుసని అన్నారు. తాను కూడా >>2

# ముగ్గురికి బెయిల్

## మద్యం కుంభకోణం కేసు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితులు బూనేటి చాణక్య(ఏ8), బాలాజీ కుమార్ యాదవ్(ఏ35), నవీన్ కృష్ణ(ఏ36)లకు హైకోర్టు షరతులతో బెయిల్ మంజూరు చేసింది. నిందితులు ఇప్పటికే సుధీర్ఘ కాలం జైల్లో ఉన్నారని, తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటున్న ఇతర నిందితులు ఇప్పటికే బెయిల్‌పొందారని న్యాయస్థానం గుర్తుచేసింది. విచారణకు ముందే సుధీర్ఘ కాలం జైల్లో ఉంచడం శిక్ష విధించినట్లవుతుందని తెలిపింది. జైల్లో ఉంచడం నిందితుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని వ్యాఖ్యానించింది. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకొని షరతులతో బెయిలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు షరతులను ఉల్లంఘిస్తే బెయిలు రద్దు కోసం ప్రాసిక్యూషన్ కోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఈమేరకు తీర్పు ఇచ్చారు. మద్యం సరఫరా కంపెనీల, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూళ్ల కోసం రూపొందించిన నెట్‌వర్క్ నిర్వహణలో ప్రధాన నిందితుడు >>2

# సమాజ వికాసానికి తోడ్పడే పరిశోధనలు జరగాలి

### పురోగతి సాధిస్తున్న పద్మావతి మహిళా వర్సిటీ

### 22వ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

### క్షిపణి శాస్త్రవేత్త శశికళ సిన్హాకు గౌరవ డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా విద్య సమాజ అభివృద్ధికి కీలకమని, పరిశోధన రంగాల్లో పురోగతి సమాజానికి ప్రయోజనం కలిగించే పరిశోధనలు చేయాలని రాష్ట్ర గవర్నర్,ఛాన్సెలర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ పేర్కొన్నారు. మహిళా విద్య సమాజ అభివృద్ధికి కీలకమని గవర్నర్ తెలిపారు.తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం వేడుకలు శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ఛాన్సలర్ హోదాలో విచ్చేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ మాట్లాడుతూ తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధనలు అనేక జాతీయ సంస్థలకు ఉపయోగకరమని, ఈ పరిశోధనలు కేవలం ప్రయోగశాలలకు మాత్రమే పరిమితం కాకూడదని ఆయన సూచించారు. స్నాతకోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా జ్ఞానం, పట్టుదల ఆశయాల విజయోత్సవమని పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించే దశకు ఇది మార్పుగా గవర్నర్ సూచించారు. విద్య మనిషికి కేవలం ఉద్యోగ అవకాశాలకే కాకుండా బాధ్యత, మార్గదర్శనం, లక్ష్య నిర్దేశం కూడా ఇస్తుందని తెలిపారు. చదువుకున్న మహిళలు కేవలం తమ కుటుంబాల అభివృద్ధికే కాకుండా దేశ ఆర్థిక ప్రగతికి, సామాజిక స్థిరత్వానికి కూడా ప్రధాన కారణమవుతారని పేర్కొన్నారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధనలు ఇప్పటికే అనేక జాతీయ సంస్థలకు ఉపయోగపడుతున్నాయని అభినందించారు. విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన రంగాల్లో మంచి పురోగతి సాధిస్తోందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్‌పేర్కొన్నారు. ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు కృత్రిమ మేధస్సు (ఏఐ),క్వాంటమ్ టెక్నాలజీ, రోబోటిక్స్, నానో టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ,పునరుత్పాదక శక్తి వంటి ఆధునిక రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక రంగాల్లో కీలక చర్యలు చేపడుతున్నదని, ఇందులో భాగంగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయడం ద్వారా ఆధునిక పరిశోధనకు >>2

# ఫ్రీజర్ లోపంవల్లే పాల మృతులు!

### కల్తీపాల ఘటనపై ఫోరెన్సిక్ నివేదిక వెల్లడి

### నిర్లక్ష్యం వల్లే నిండుప్రాణాలు బలి!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో మార్చి 7 ప్రభాతవార్త:** ఈనెల 22న రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి పలువురు మృతి చెందిన ఘటనపై ఫోరెన్సిక్ ఇచ్చి నివేదిక వెల్లడయ్యింది. ఫ్రిజ్లో ఉన్న సాంకేతిక లోపలవలనే ఈ దుర్ఘటన జరిగిందని నివేదికలో పేర్కొన్నారు. కల్తీ పాలను తాగిన కొంతమందికి యూరిన్ అబ్రక్షన్, కిడ్నీ సంబంధిత సమస్యలు రావడంతో వివిధ ఆసుపత్రులలో చేరడం జరిగింది. ఈ దుర్ఘటనలో తాడి కృష్ణవేణి( 76) కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతూ మరణించిన తర్వాత కల్తీపాల సంఘటన వెలుగులోకి వచ్చింది.మృతురాలు తాడి కృష్ణవేణి బందువులు కాకినాడ నుండి ఆమె మృతదేహాన్ని రాజమహేంద్రవరం తీసుకొచ్చేక్రమంలో ఆమెతో పాటు మరికొందరు అదే సమస్యతో వివిధ ఆసుపత్రులలో చేరినట్లు తెలుసుకుని, ఒకే వ్యక్తి సరఫరా చేసిన పాలు త్రాగిన తరువాత అనారోగ్యంపాలై ఆసుపత్రులలో చేరినట్లు తెలుసుకుని, మృతురాలి కొడుకు తాడి సీతారామయ్య యిచ్చిన ఫిర్యాదు పై ఈ నెల 22 న రాజమహేంద్రవరం 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. కేసు తీవ్రత దృష్ట్యా విచారణ నిమిత్తం విచారణ అధికారిగా డి.ఎస్.పి( కొవ్వూరు సబ్ డివిజన్) దేవకుమార్ ను ప్రభుత్వంనియమించింది. విచారణలో భాగంగా బాధితుల రక్త నమూనాలు, బాధితులకు సరఫరా చేసిన కల్తీ పాలను, పెరుగును అదేవిధంగా నరసాపురంలోని అడ్డాల గణేశ్వరరావు నడుపుతున్న వరలక్ష్మి పాల కేంద్రంలోని పాలను, నిల్వ చేయడానికి ఉపయోగించిన ఫ్రీజర్‌ను, అక్కడి ఇతర పదార్థాలను ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీఎఫ్ ఎస్ ఎల్ , రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ ఆర్ ఎఫ్ సి ఎల్ మరియు ఇతర ల్యాబ్ లకు సేకరించిన వివిధ నమూనాలు పంపించడం జరిగింది. ల్యాబ్ పరీక్షల అనంతరం ఈరోజు 5 కేసుల సంబందించిన రిపోర్టులు రావడం జరిగింది.ఈ రిపోర్టులను ఫోరెన్సిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పరిశీలించి ఫైనల్ ఒపీనియన్ ఇవ్వడం జరిగింది.9 కేసులకు గాను త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు సంబంధించి 3 కేసులలో, బొమ్మూరు పోలీస్ స్టేషన్ కు సంబంధించి 2 కేసులలో మొత్తం 5 గురి రిపోర్టు అందాయి. పలువురు సాక్షులను విచారించగా తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నరసాపురం గ్రామానికి చెందిన అడ్డాల గణేశ్వరరావు గణేష్ అను వ్యక్తి గత కొంతకాలంగా నరసాపురం గ్రామ చుట్టుపక్కల 43 మంది రైతుల వద్దపాలను సేకరించి, వాటిని తన ఇంట్లో రెండు కంటైనర్లు గల ఫ్రీజర్ లో నిలువ చేసి, తర్వాత వాటిని క్యాన్లలోకి మార్చుకొని, రాజమహేంద్రవరం లాలాచెరువు >>2

# బెజవాడ బస్టాండ్ సమీపంలో కార్డన్ సెర్చ్



2లో

### తనిఖీలో గన్ చూపించి పరారవ్వడానికి యత్నించిన వ్యక్తి

### నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు

### హ్యాండ్ మేడ్ రివాల్వర్, 5 లైఫ్ రౌండ్ల బుల్లెట్లు, పెప్పర్‌స్ప్రే, టీజర్ గన్ స్వాధీనం

# కల్తీ నెయ్యి కేసు విజయభాస్కర్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** కల్తీ నెయ్యి కేసులో నిందితుడిగా ఉన్న టీటీడీలో డెయిరీ నిపుణుడు విజయభాస్కర్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట దక్కలేదు. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు పూర్తయి ప్రాథమిక చార్జ్‌షీట్ దాఖలు చేయడంతో బెయిల్ ఇవ్వాలని మోహన్ రెడ్డి వాదించారు. హవాలా మార్గంలో పిటిషనర్‌కు 75 లక్షల రూపాయలు అందాయని సీబీఐ తరఫు న్యాయవాది సురేష్‌కుమార్ కోర్టుకు వివరించారు. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డెయిరీ ఎండీ జగ్‌మోహన్ గుప్తా నుంచి రూ.2.50లక్షలు లంచంగా తీసుకున్నారని వెల్లడించింది. >>2

# రివర్స్ టెండరింగ్‌తో వేలకోట్లు వృధా

### పోలవరం ప్రాజెక్టులో కాంట్రాక్టర్ల మార్పు నిబంధనలకు విరుద్ధం: కాగ్ ఆక్షేపణ

### కేంద్రం అనుమతి లేకుండా కీలక నిర్ణయాలు మంచిదికాదని సూచన



**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం, చింతలపూడి పథకాలపై ప్రభుత్వాల నిర్ణయాలను కాగ్ నివేదికలో పలు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కేవలం నిబంధనలు విరుద్దంగా వ్యవహరించడం,పోలవరం జాతీయ ప్రాజెక్ట్ అని విస్మరించి కేంద్రం అనుమతి లేకుండానే కీలక నిర్ణయాలు తీసుకోవడాన్ని తప్పుబట్టింది. ఆయా నిర్వహణ సంస్థలకు ఇచ్చిన అటవీ భూమికి బదులుగా వాటి నుంచి వచ్చిన ప్రత్యామ్నాయ భూమి వినియోగానికి ఉపయుక్తంగా లేదని తేల్చిచెప్పింది. వాటిని ప్రభుత్వం అంగీకరించడం సరికాదని వ్యాఖ్యానించింది. పరిశ్రమలకు ,వివిధ పథకాలకు, కేటాయించిన అటవీ భూమికి బదులుగా జరగాల్సిన ప్రత్యామ్నాయ అడవుల పెంపకంపై కాగ్ పెదవి విరిచింది.అలాగే ఈ భూముల్లో అడవుల పెంపకం జరుగుతున్న తీరు సరిగాలేదని, నాటిన మొక్కలను పదేళ్లపాటు నిర్వహించాలన్న నిబంధనలు ఉన్నప్పటికీ అది జరగడం లేదని పేర్కొంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి విశాఖపట్నం, నర్సీపట్నం డివిజన్లలో 873 హెక్టార్ల భూమిని ప్రత్యామ్నాయ అటవీకరణకు గుర్తించగా, అందులో 212 హెక్టార్లలో మాత్రమే మొక్కలు నాటే కార్యక్రమం జరిగినట్లు కాగ్ పేర్కొంది. దీనికోసం సంబంధిత సంస్థల నుంచి రు.12.35 కోట్లను వసూలు చేయగా, కేవలం రు.1.87 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు పేర్కొంది. 2017 నుంచి 2022 వరకు రు. 38 లక్షలు మాత్రమే ఖర్చు జరిగినట్లు పేర్కొంది. ప్రత్యామ్నాయ భూములను గుర్తించేందుకు అటవియేతర భూములకు నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా, అందులో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు ఆక్షేపించింది. దీనికి సంవత్సరాల సమయం పడుతున్నట్లు గుర్తించింది. అటవీ భూములకు, >>2

# అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు నాన్ బెయిలబుల్ వారంట్

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో అనంతబాబు భార్య లక్ష్మీదుర్గ(రోజా)కు నాన్ బెయిలబుల్ వారెంట్ కోర్టు జారీ చేసింది. అనంతబాబు తన డ్రైవరు సుబ్రహ్మణ్యంను హత్యచేసి,శవాన్ని హతుని ఇంటి వద్ద నేరుగా వదిలివెళ్ళాడు.,ఈ ఘటనలో అతనిపై కేసు నమోదు కావడం జరిగింది. ప్రస్తుతంపై బెయిల్‌పై అతను ఉన్నాడు. గతంలో అనంతబాబు వైసిపి ఎంఎల్‌సిగా ఉన్నాడు.ఈ కేసు పరిధిలో నిందితురాలిగా అతని భార్య లక్ష్మీదుర్గను చేర్చాలని సిట్ విచారణ అంశాల ఆధారంగా >>2

సర్కారీ విభాగాల్లో పలువురు అధికారులు వరుసగా లంచాలు తీసుకుంటూ దొరికి పోతుండడం ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చుతోంది. అనేక మంది ఏకంగా తమ కార్యాలయాల్లోనే లంచాలు తీసుకోవడం సంచలనం రేపుతోంది. సాధారణంగా కిందిస్థాయిలోవుండే అధికారులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ క్రమం తప్పకుండా వుండాల్సి వుంది. వీరి పనితీరు, విచారించే కేసులు, వీటిపై సాగుతున్న విచారణ ఎలావుంది? నిందితుల నుంచి అధికారులు ఏమైనా ఆశిస్తున్నారా? ఇదే సమయంలో విచారణను తప్పుదోవ పట్టిస్తున్నారా? అనే దానిపై అంతర్గతంగా వేగుల నుంచి సమాచారం సేకరించాల్సి వుంది. గతంలో ఇలాంటి వ్యవస్థ వుండేది. కానీ ఇప్పుడంతా హైటెక్ వ్యవస్థ అవతరించడం, వేగుల్లో కూడా కొందరు అవినీతి అధికారులకు కొమ్ముకాస్తుండడంతో అంతాగోల్‌మాల్ వ్యవహారంగా మారింది. దీంతో ఎసిబిలోనే కొందరిపై వరుసగా ఫిర్యాదులు రావడంతో అనేక మందిని వున్న పళంగా వెనక్కుపంపడం లేదాసస్పెండ్ చేయడం జరుగుతోంది. మరోవైపు సర్కారీ విభాగాల్లో అడుగడుగునా సిసి కెమెరాలుఏర్పాటు చేసినా ఇవికూడా అవినీతి అధికారులలంచాల బాగోతాన్ని నిలువరించలేకపోతున్నాయని చెప్పాలి. ఈ తరహా ఘటనలపై నిపుణులు భిన్నంగా వ్యాఖ్యానిస్తున్నారు. రాజకీయ సిఫార్సులకు తలవొగ్గి అవినీతి అధికారులకు బిగ్ బాస్‌లు పోస్టింగులు ఇస్తుండడంవల్లే అవినీతి అక్రమార్కుల సంఖ్య పెరిగిపోతుందని వారంటున్నారు. గతంలో ఒకసారి ఎసిబికి దొరికిపోయిన వారికి సర్వీసంతా మంచి పోస్టింగులు లభించేవి కావు. ఒకటి కాదుకదా రెండు అంతకు ఎక్కువసార్లు ఎసిబికి దొరికిపోయిన వారు కూడా నేడు దర్జాగా కీలక చోట్ల పోస్టింగుల్లో అది కీలక విభాగాలలోనే కొనసాగుతుండడం గమనార్హం. ఇక ఎసిబికి దొరికిపోయిన వారిపై కేసులను ఎత్తివేస్తున్న సర్కారు తిరిగి వారికే ప్రాముఖ్యమున్న ప్రాంతాలలో నియమించడాన్ని నిపుణులు తప్పుపడుతున్నారు.

# సర్కారీ విభాగాల్లో పేట్రేగుతున్న అవినీతి!

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

ప్రభుత్వంలో కీలకమైన రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఎ, మున్సిపల్, విద్యుత్, నీటి పారుదల శాఖల్లో క్రమశిక్షణ కట్టుతప్పుతోంది. ప్రభుత్వంలో ఎంతో ముఖ్యమైన ఈ ఆరు విభాగాల్లో కీలకస్థానాల్లో వున్న అధికారులు వరుసగాలంచాలు తీసుకుంటూ ఎసిబికి పట్టుబడుతున్న వైనం, అక్రమాస్తుల కేసులో దొరికిపోతున్న ఉదంతాలు ప్రభుత్వాన్ని నవ్వులపాలు చేయసాగింది. ఈ విభాగాలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తూ కోరిన వరాలన్నీ తీరుస్తున్నా లంచావతారుల ఆగడాలు మాత్రం ఆగడం లేదు. ఎసిబికి పట్టుబడుతున్న వారిలో ఓ మోస్తరుస్థాయి అధికారులే వుండడం గమనార్హం. ఉన్నత స్థానాల్లో వున్న వారిపై తీవ్రమైన అభియోగాలు వస్తున్నా ఎసిబి వారి జోలికి వెళ్లక పోవడం విశేషం. ఎసిబి విడుదల చేస్తున్న వార్షిక నివేదికలో ఈ విభాగాలకు చెందిన అధికారులే ఎక్కువగా పట్టుబడడం మరో విశేషం. సర్కారీ విభాగాల్లో కీలక శాఖల్లో అవినీతిపరుల సంఖ్య పెరగడానికి రాజకీయ పోస్టింగులు ఒక కారణం అయితే అంతర్గత విజిలెన్స్ మొద్దు నిద్రలో వుండడం మరో కారణం. ఇక ఎసిబికి పట్టుబడుతున్న వారు ఐదారు నెలల్లోనే మళ్లీ ఉద్యోగాల్లో చేరుతూ మళ్లీలంచాలు మేస్తూ ప్రజలను జలగల్లా పీల్చుకు తింటున్నారు. నిజాయితీపరులైన అధికారులను కాదని రాజకీయ నాయకులు, బడా బాబుల సిఫార్సులకే ప్రభుత్వం మొగ్గు చూపుతుండడంవల్లే సర్కారు పరువు బజారు పాలవుతుందనే విమర్శలు వున్నాయి. ఇక ఎసిబిలోనూ ఇంటి దొంగలు ఎక్కువవడం అవినీతి అధికారులకు ఊతం ఇస్తోంది. అవినీతి నిరోధక విభాగానికి సర్కారీ ఉద్యోగులు పట్టుబడడం సాధారణమే అయినా ఇటీవల కాలంలో దొరికిపోతున్న వారి వద్ద వంద నుంచి 200 కోట్ల రూపాయల వరకు ఆస్తులు వెలుగు చూడడం దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. మూడేళ్ల క్రితం హెచ్ఎండిఎ అధికారి శివబాలకృష్ణను అక్రమాస్తుల కేసులో అరెస్టు చేసిన సమయంలో ఆయన వద్ద 200 కోట్ల రూపాయల ఆస్తులు వెలుగు చూశాయి. గడచిన ఏడాది వ్యవధిలో నీటి పారుదల శాఖలో ఎసిబికి లంచం కేసులో దొరికిపోయిన వారు, అక్రమాస్తుల కేసులో అరెస్టయిన వారి వద్ద వంద కోట్ల రూపాయల నుంచి 200 కోట్ల రూపాయల వరకు ఆస్తులు బట్టబయలయ్యాయి. వీరితో పాటు పలు జిల్లాలకు అదనపు కలెక్టర్లుగా పనిచేస్తూ ఎసిబికి పట్టుబడిన వారివద్ద కూడా వంద కోట్ల రూపాయలు అంతకు మించిన ఆస్తులు వెలుగుచూశాయి. ఎసిబికి పట్టుబడిన వారు గతంలో కూడా వున్నా ఇటీవల కాలంలో పట్టుబడిన వారంతా ప్రభుత్వం ఎంతో నమ్మకం వుంచిన వారు కావడం



గమనార్హం. వీరంతా లంచాలకు అలవాటుపడి దొరికిపోవడం, బలవంతంగా ఒక వర్గానికి అనుకూలంగా సెటిల్మెంట్లు చేయడం చర్చనీయాంశంగా మారుతోంది. ఈ తరహా ఘటనలు రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలతో పాటు హైదరాబాద్ మహానగరం సహా రాష్ట్రంలో ప్రముఖ నగరాలుగా పేరొందుతున్న పట్టణాలలోనూ తరచూ వెలుగు చూస్తున్నాయి. దీంతో పాటు అధికారంలో కీలక హోదాల్లో వున్న మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న చోట్ల కూడా ఈ గోల్‌మాల్ వ్యవహారం వెలుగు చూస్తున్నాయి. ఎసిబికి పట్టుబడుతున్న వారిలో మొదట రెవెన్యూ విభాగం వరకు వస్తే జిల్లాలకు అదనపు కలెక్టర్లుగా వున్నవారి నుంచి తహసీల్దార్లు, విఆర్‌ఓలు, విఆర్ఐలు లంచాలు తీసుకుంటూ దొరికిపోతుండడం ఇటీవల కాలంలో మరింత ఎక్కువవడం ఈ విభాగంపై ప్రభుత్వం పట్టు కోల్పోతుందా? అనిపించేలా వుంది. ఉదాహరణకు వరంగల్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఇటీవలే అక్రమాస్తుల కేసులో అరెస్టవగా ఆయన వద్ద వంద కోట్ల రూపాయలకు పైగా ఆస్తులను ఎసిబి గుర్తించింది. ఇంతకుముందు రంగా రెడ్డి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి సంగారెడ్డి అదనపు కలెక్టర్లు కూడా ఇలాంటి కేసుల్లో అరెస్టవగా వారి వద్ద కూడా వంద కోట్ల రూపాయలకు పైగా ఆస్తులు వెలుగుచూశాయి. అంతకు ముందు మూడేళ్ల క్రితం కీసర తహసీల్దార్ నాగరాజుతో పాటు మరో ఇద్దరు ఓ భూవివాదంలో కోటీ పది లక్షల రూపాయల లంచంతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడడం అన్నివర్గాలనుషాక్‌కు గురిచేసింది. ఈ కేసులో లంచం తీసుకున్న నాగరాజుతో పాటు లంచం ఇచ్చిన ఇద్దరిని కూడా ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. ఎసిబి చరిత్రలో కోటి పదిలక్షల రూపాయల లంచంతో తహసీల్దార్ పట్టుబడడం ఉమ్మడి ఎపిలో కూడా ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ కేసులో ఎలాంటి ఫిర్యాదు లేకున్నా తమకు అందిన సమాచారం మేరకు ఎసిబి అధికారులు రహస్యంగా విచారణ చేసి దాని ఆధారంగా ముందుకుపోయి తహసీల్దార్ నాగరాజుతో పాటు మరో ఇద్దరిని కటకటాల్లో నెట్టారు. అంతకు ముందు బంజారాహిల్స్‌లో సర్కారు భూమిని కాజేసేందుకు ఓ వ్యక్తి అక్రమాలకు తెరలేపగా ఈ వ్యవహారంలో 30లక్షల రూపాయల లంచంతో ఏకంగా తహసీల్దార్‌తో పాటు ఆర్ఐ, చివరగా ఎస్ఐ పట్టుబడ్డారు. ఒక ఘటనలో రెవెన్యూ విభాగం నుంచి ఇద్దరు, పోలీసు శాఖ నుంచి మరొకరు ఏకకాలంలో దొరికిపోవడం ఇదే తొలిసారి. అంతకు ముందుఘటన సైబరాబాద్‌లోని షాబాద్ పోలీసు స్టేషన్‌లో సిఐ, ఏఎస్ఐలు భూ వివాదంలో లక్షా 20వేల రూపాయల లంచంతో ఎసిబికి దొరికిపోయారు. ఈ కేసులో సిఐవద్ద నాలుగున్నర కోట్ల రూపాయల అక్రమాస్తులు వెలుగుచూశాయి. అంతకు ముందు సిద్ధిపేటలో అదనపు డిసిపిగా పనిచేసిన ఓ అధికారి ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఎసిబికి దొరికిపోగా ఆయన వద్ద 15 కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తులు గుర్తించారు. దీని తరువాత వికారాబాద్ జిల్లాలో ఓ మహిళా తాహసీల్దార్ 30 లక్షల రూపాయల లంచంతో దొరికిపోగా ఆమె భర్త సాంఘీక సంక్షేమ అధికారి సైతం దొరికిపోయాడు. వీరివద్ద నాలుగు కోట్ల రూపాయల అక్రమాస్తులు పట్టుబడ్డాయి. ఈ ఘటనలతో పాటు ఉమ్మడి నల్లగొండ, వరంగల్, రంగారెడ్డి జిల్లాలలో రెవెన్యూ అధికారులు అనేక మంది ఎసిబికి పట్టుబడిన ఉదంతాలున్నాయి. ఇక పోలీసు శాఖ విషయానికి వస్తే కీలకమైన జిల్లా ఎస్‌పిలు, కమిషనరేట్ల కొత్వాళ్లు విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించేవారుగా పేరున్నా వారి బృందంలోని కొందరు అవినీతి అధికారుల హంగామా మాత్రం యధేచ్ఛగా జరిగిపోతుండడం గమనార్హం. ఇటీవల అక్రమాస్తుల కేసులో అరెస్టయిన సైబరాబాద్‌కు చెందిన ఓ ఎసిపి ఇంతకు ముందు పలుమార్లు సస్పెండ్ కాగా ఆయనకు కీలకమైన పోస్టింగులు వరుసగా లభించాయి. ఆఖరుకు సిసిఎస్‌లో కూడా రెండు వేలకోట్ల రూపాయల సాహితీఇన్‌ఫ్రా స్కాంకేసు విచారణ బాధ్యతలను కూడా ఆయనకే అప్పగించడం గమనార్హం. సాహితీ ఇన్‌ఫ్రాకేసులో బాధితులు తమకు న్యాయం జరగడం లేదని పలుమార్లు ఆందోళన వ్యక్తం చేయడంతోపాటు ఈ కేసు విచారణ సవ్యంగా సాగడంలేదని పదేపదే చెబుతున్నారు. ఇప్పుడు ఈకేసును విచారిస్తున్న సమయంలోనే సదరు ఎసిపి అరెస్టవడం సంచలనం రేపింది. గతంలో సిద్ధిపేట్‌లో అదనపు డిసిపిస్థాయి అధికారి ఏకంగా రూ.15కోట్ల అక్రమాస్తుల కేసులో అరెస్టయ్యారు. ఇక హైదరాబాద్ పరిధిలో వివిఐపిలువుండే బంజారాహిల్స్ పరిధిలో ఏడాదిన్నర క్రితం ఓపబ్ యజమానిని ఇన్‌స్పెక్టర్, ఎస్ఐవీరికి ఏజెంట్‌గా వున్న ఓహోంగార్డు నెలసరి మామూలుకోసం బెదిరించారు. కాగా మామూలు ఇచ్చేందుకు పబ్‌యజమాని నిరాకరించంతో అతనిపై అక్రమంగా ఓ కేసు నమోదుచేసి అర్థరాత్రివేళ బలవంతంగా స్టేషన్‌లో నిర్బంధించారు. దీంతో బాధితుడు తనకు జరిగిన అన్యాయంపై అన్ని వివరాలతో ఎసిబికి ఫిర్యాదుచేశాడు. ఈఫిర్యాదుపై రంగంలో దిగిన ఎసిబి అధికారులు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఏకంగా20గంటల పాటు విచారణజరిపి కీలక పత్రాలు జప్తు చేశారు. లంచాలు తీసుకుంటూ దొరికిపోతున్న వారు కొందరైతే ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులతో పట్టుబడుతున్న వారు ఇంకొందరు. ఈవిభాగాలకు జమాల్ జట్టీలాంటి అధికారులే బాస్‌లుగా వున్నా, వీరంతా విధి నిర్వహణలో నిక్కచ్చిగా వుండేఅధికారులుగా పేరొందినా అవినీతి అధికారుల హల్‌చల్, యధేచ్ఛగా కొనసాగుతుండడం విశేషం. ●

---

బీహార్

ఒక అవతారం పూర్తయ్యాక మరో అవతారం ఎత్తడం విష్ణుమూర్తికైనా అలవాటు. కానీ నేటి రాజకీయ నాయకులు రెండాకులు ఎక్కువే చదివినట్లున్నారు. అవతారం మధ్యలోనే మరో అవతారం దాల్చుతూ అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతూంటారు. బీహార్‌లో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చేసింది అదే. ముఖ్యమంత్రిగా ఉంటూనే రాజ్యసభ సీటుకు గత గురువారం నామినేషన్ వేసి కొత్తరికార్డు సృష్టించారు. తన కుమారుడు నిశాంత్‌ను బీహార్ ఉప ముఖ్యమంత్రిని చేయడం కోసం ఆయన ఈ ట్విస్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే అదే కారణమా! లేక అంతకుమించిన వ్యూహం ఉన్నదా? అన్న సందేహమే రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. మరో వారం రోజుల్లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనట్లు ప్రకటన రాగానే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే అవకాశం ఉంది. రాజీనామా తర్వాత సిఎం పదవి బిజెపికి, డిప్యూటీ సీఎం పదవి ఆయన కుమారునికి ఇచ్చేలా 'ఒప్పందం' కుదిరినట్లు కూడా తెలుస్తోంది. ఈ ఒప్పందం కుదరడానికి తెరవెనుక కథ నడిపిందెవరన్నది మరో సందేహం. నితీశ్ వైపు నుంచి చూస్తే, వార్థక్యం ఆయన్ని వెంటాడుతున్న మాట వాస్తవం. ఈమధ్య ఆయన మాటల్లో తడబడడం, చేతల్లో పొరబడడం చాలాసార్లే వినిపించింది. అందువల్ల నిరంతరం ఒత్తిడితో నిండి ఉండే ముఖ్యమంత్రి పదవి కంటే ప్రశాంతంగా కాలం గడిపే రాజ్యసభ సీటును ఆయన ఎంచుకొని ఉండవచ్చు. జయప్రకాశ్ నారాయణ్ అనుచరునిగా మొదటి నుంచి పేరున్న నితీశ్ సామ్యవాదిగా, బడుగు బలహీన వర్గాల నేతగా గత 20యేళ్లలో రాష్ట్రప్రజలకు ఎంతో దగ్గరయ్యారు. జెడియును స్థాపించిన తర్వాత కూడా బిజెపికి అనుకూలంగా కొన్ని సార్లు, ప్రతికూలంగా కొన్ని సార్లు రాజకీయాలు నడుపుతూ ముఖ్యమంత్రిగా పది సార్లు ప్రమాణం చేశారు. ఒక రాష్ట్రంలో ఇంత ఘనమైన చరిత్రఉండేవారు చాలాఅరుదు. ఆయన నేతృత్వంలో 2005నుంచి ఇప్పటి దాకా వరుసగా ఐదుఅసెంబ్లీ ఎన్నికల్లో జెడియు కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2010 లో కూటమికి అత్యధికంగా 206సీట్లు వచ్చాయి కూడా. 2020 నాటికి బలహీనపడి 43 సీట్లు

# కొత్త 'అవతారం' !

**ఎ.వి.వి ప్రసాద్**

మాత్రమే సాధించగలిగింది. గత సంవత్సరంఎన్నికల్లో కొద్దిగా పుంజుకొని 85 సీట్లకు బలం పెంచుకొంది. ఎన్డీయేకు మొత్తం 202సీట్లువచ్చాయి. అసెంబ్లీలోని మొత్తం 243సీట్లలో బిజెపి, జెడియుకూటమి అత్యధిక స్థానాలు గెలుచుకొన్నా, బిజెపికి ఎక్కువ స్థానాలు వచ్చినా, నితీశ్‌కే ముఖ్యమంత్రి పదవి ఇచ్చి బిజెపి అవకాశంకోసం ఎదురు చూస్తోంది. రాష్ట్రంలో జెడియు ఓట్ల శాతం తగ్గి బిజెపికి పెరగడం కూడా గమనించవలసిన అంశం. గత సంవత్సరం ఎన్నికల్లో జెడియుకు 19.25 శాతంఓట్లు రాగా, ఆధిక్యం స్వల్పమే అయినా 20.08శాతం ఓట్లతో బిజెపి పరుగులు తీసింది. అయినా కూటమిశాతం అధికం కనుక నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి అయ్యారు. దాదాపు 47శాతం ఓట్లు కూటమి ఖాతాలో చేరాయి. తన రాజకీయ వారసుడిగా కుమారుడు నిశాంత్‌ను తెరపైకి తేవడానికి ఆయన కొంతకాలం నుంచి ప్రయత్నిస్తున్నారనేది అందరికీ తెలుసు. నిశాంత్ త్వరలో రాజకీయ తీర్థం పుచ్చు కొంటారని రాష్ట్రమంత్రి శ్రవణ్ కుమార్ గత మంగళవారంచేసిన ఓ ప్రకటన సంచలనం సృష్టించింది. కుమారుని రాజ్యసభకు పంపడానికే నితీశ్ ఆప్రకటన చేయించి ఉంటారనిఅంతా అనుకొన్నారు. కానీ ఆ మర్నాటికే పరిస్థితి మారి పోయి రాజ్యసభకు తానే వెళ్తానని నితీశ్ చెప్పి గురు వారం నామినేషన్ కూడా వేయడంతో బీహార్ రాజకీయాలు ఎంత ఆసక్తి కరంగా మారాయో అర్థమవుతుంది. ఇక అక్కడ బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కావడం, నిశాంత్‌కు డి.సిఎం పదవి లభించడం లాంఛనమే. బిజెపి జాతీయ అధ్యక్షుడైన నితిన్‌నబీన్ కూడా బీహార్ నుంచే రాజ్యసభ బరిలోఉన్నారు. ఎన్డీయే కూటమికి నాలుగు సీట్లువచ్చే అవకాశం ఉంది కనుక నితీశ్, నబీన్ సీట్లు ఖాయం. రామ్ విలాస్ పాశ్వాన్ పార్టీ అయిన లోక్ జనశక్తికి గత అసెంబ్లీ ఎన్నికల్లో 19సీట్లు వచ్చాయి. అంటే బిజెపి, జెడియు తర్వాతకూటమిలో ఎల్జేపీకికూడా ఎక్కువ సీట్లే ఉండడంతో కొత్తప్రభుత్వంలోదానికి తగినట్లుగా 'పంపకం'జరిగే అవకాశం ఉంటుంది. రాజ్యసభలోకి అడుగు పెట్టిన తర్వాత నితీశ్‌కు కేంద్రమంత్రి పదవి లభించే అవకాశం ఉన్నదనీ, గతంలో ఆయన నిర్వహించిన రైల్వేశాఖనే తిరిగి అప్పగించవచ్చునీ తెలుస్తోంది. దానికంటే రాష్ట్రంలో జెడి యు తర్వాతితరం నాయకత్వాన్ని పటిష్టం చేయడానికే ఆయన బిజెపితో కలిసి ఈ వ్యూహం రూపొందించారని కూడా అనుకుంటున్నారు. రాజకీయంగా తాను చరమాంకానికి చేరడంవల్ల పార్టీ బాధ్యతలు నిశాంత్‌కు అప్పగించాలనే ఆలోచనతో ఆయన ఈ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. నితీశ్ ఎవరితో జతకడితే ఆ కూటమి బలపడుతుందనేది రెండు దశాబ్దాలుగా అందరికీ తెలిసిన విషయమే. బిజెపితోకొన్నిసార్లు, ఆర్జేడీతో కొన్నిసార్లు జతకట్టినప్పుడు ఆరెండు పార్టీలు బీహార్‌లో బలం బాగానే పెంచుకొన్నాయి. ఒక దశలో నితీశ్ ప్రధానమంత్రి అభ్యర్థిగా కూడా జాతీయ రాజకీయాల్లో చర్చకు వచ్చారు. అటు లాలూయాదవ్‌తో చేతులు కలిపినా, ఇటు నరేంద్ర మోడీతో చేతులు కలిపినా దాని వెనుక నితీశ్ పటిష్టమైన వ్యూహంతో కదులుతారనే అభిప్రాయం ఉంది. క్రియాశీల రాజకీయాల్లో 'ఇది నితీశ్ తరహా వ్యూహం' అనిపించుకొని, ఇప్పుడు అస్త్రసన్యాసం చేయడానికి కారణం వారసుడి బలం పెంచడానికే అనుకొంటున్నారు. అందుకే నితీశ్ కొత్త అవతారం ఎత్తుతున్నారని తెలుస్తోంది. సిఎం పదవి నుంచి నితీశ్ వైదొలగడాన్ని జెడియులో ఒక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అయితే క్రమంగా అది సర్దుమణిగి కొత్త సమీకరణాలు రూపుదిద్దుకోవచ్చు. నితీశ్ తరహాలో నిశాంత్ పార్టీని ఎంతవరకు ముందుకు తీసుకువెళ్లగలరో కాలమే నిర్ణయించాలి. ●



నితీశ్ కుమార్

---

క్యూబా

ఉత్తర అమెరికా ఖండంలోని చిన్న ద్వీపసమూహ దేశం. ఆ దేశంపై ట్రంప్ కన్నుపడింది. అక్కడ స్థావరాలు ఏర్పాటు చేయడానికో లేక అక్కడ ఉన్నఅపారమైన ఖనిజ వనరులను లాక్కోడానికో ఏమో కాని అనువుగా ఉన్న అన్నింటిపైనా అగ్రరాజ్యం కన్నేయడం పరిపాటిగా మారిన సంగతి తెలిసిందే. నిన్నటికి నిన్న వెనిజులా అధ్యక్ష దంపతులను సైనిక చర్యతో అరెస్టు చేసి తన దేశానికి తరలించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్‌ల్యాండ్ కూడా తమదేనంటూ ప్రగల్భాలు పలికారు. అంతటితో ఆగకుండా కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరిపోతే ఎంతో అభివృద్ధి చేస్తామంటూ ఆఫర్లు ఇవ్వడం ప్రారంభించారు. మరోపక్క సుంకాలను ఎడాపెడా దంచేస్తూ కోర్టు మొట్టికాయలు వేసినా తనకున్న విచక్షణాధికారాలతో సర్వం తానే అన్నీనేనే అన్నట్లుగా ట్రంప్ వైఖరి సాగిపోతోంది. ఇప్పుడు ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై సైనిక దాడులు ముమ్మరం చేసిన ట్రంప్ ఇరాన్‌ను భూస్థాపితం చేసేస్తానన్న శపథం చేసి మరీ ఉన్నారు. ఇరాన్ చర్యలు పూర్తయ్యాక ఇక క్యూబాసంగతి చూస్తామంటూ బాహాటంగానే హెచ్చరికలు చేసేసారు. ఇంతకీ క్యూబాపై ఎందుకింత ద్వేషం, ఎడాపెడా ఆంక్షలు అమలు ఎందుకు చేస్తున్నట్లు, ఇంచుమించుగా ఉత్తరకొరియా, ఇరాన్, రష్యాలపై ఉన్న ఆంక్షలన్నీ అతిచిన్న దేశం క్యూబాపై అమలు చేస్తున్న ట్రంప్ త్వరలోనే స్వాధీనం చేసుకుంటామని, ఈలోపు నయాన్నో భయాన్నో తమతో ఒప్పందాలకు తెచ్చుకోగలమన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. వెనిజులా నుంచి చమురు సరఫరాను బ్లాక్‌చేసేసారు. ఇతర దేశాల నుంచి వచ్చే ఇంధన సరఫరాలు, ఎగుమతులన్నింటినీ బ్లాక్‌చేసారు. క్యూబా దేశ పరిస్థితి అత్యంత అధ్వాన్నంగా మారిపోతోంది. దేశంలో ఇంధన కొరతతో పారిశుధ్యం పూర్తిగా కొరవడిపోయింది. గాడాంధకారంలో క్యూబా ప్రజలు కునారిల్లిపోతున్నారు. రాజధాని హవానాలో కుప్పలు కుప్పలుగా చెత్తపేరుకునిపోతోంది. ఇంధనం లేక రోడ్లపై కార్లు కూడా తిరిగే పరిస్థితి లేదు. కొందరికి మాత్రమే సోలార్ ప్యానెళ్లుఉన్నాయి. సోవియట్ కాలం నాటి గ్రిడ్ ఒక్కటే ఇప్పుడు దేశానికి తోడుగా ఉంది. ఇక దేశంలోని థెర్మోఎనర్జీట

# క్యూబాపై ట్రంప్ విధ్వంసక నేత్రం!

**గన్ని మోహన్**

ప్లాంట్లు సరిపడా విద్యుత్‌ను అందించలేకపోతున్నాయి. మరింత ముడిచమురు లేకుంటే ఇంధన కొరత కూడా మరింత పెరుగుతుంది. గ్రీన్‌ల్యాండ్ తోపాటే బెదిరింపులు ప్రారంభించినా దేశ అగ్రనేత మిగ్యూల్ దియాజ్ కేనెల్ నన్ను అరెస్టు చేసుకోండి నేనిక్కడే ఉంటా అంటూ అమెరికాకు సవాల్ కూడా విసిరిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి మాత్రమే క్యూబాకు ఆయుధ సాయం, రక్షణరంగ సాయం, శిక్షణ ఇతర వనరులు అందేవి. ఇప్పుడు ఉక్రెయిన్‌పై యుద్ధంతో నెలకొన్న సమస్యలతో రష్యా కూడా సాయం అంతంతమాత్రంగానే అందిస్తోందని తెలుస్తోంది, మొత్తంగా చూస్తే అమెరికా లక్ష్యం మొత్తం క్యూబా ప్రజల్లో ఆ పాలనపై అసహనం పెంపొందించేలా చేయడం అనే తెలుస్తోంది. ఇందుకోసమే మౌలిక వనరులన్నింటినీ బ్లాక్‌చేస్తోంది. దీనితో ప్రజల్లో అసహనం తీవ్రస్థాయికి చేరి జెన్‌జడ్ ఉద్యమం లాంటిది లేస్తే తమపని సులువైపోతుందని అమెరికా వ్యూహం ఈ లోపు ఇప్పటికే అన్నింటిని స్తంబింపచేయడంతో క్యూబా చర్చల వైపే మొగ్గుచూపుతుండటంతో అమెరికావిదేశాంగ మంత్రి మార్కో రుబియోకు ట్రంప్ బాధ్యతలు అప్పగించారు. శాంతిని కోరుకునేటట్లయితే క్యూబా ఒప్పందానికి రావడంద్వారా తన దేశ శ్రేయస్సును పరిరక్షించుకోగలుగుతుంది. లేనిపక్షంలో ఇప్పుడు ఇరాన్ తరహాలోనే క్యూబా కూడా దావానలంగా దహించిపోతుందని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. అనేక దీవుల సమూహంగా ఏర్పడిన ఈక్యూబా కరేబియన్ సముద్రం, మెక్సికో తీరం, అట్లాంటిక్ సముద్రాలకు చేరువగా ఉంటుంది. అలాగే దక్షిణాన అమెరికా ఫ్లోరిడా రాష్ట్రం, బహామాస్ పశ్చిమాన హైతీ, డొమినికా రిపబ్లిక్ యోలా, ఉత్తరాన జమైకా, కేమెన్ దీవులున్నాయి. హైతీ, డొమినికా తర్వాత క్యూబా అత్యంత జనాభా ఉన్నదేశంగా నిలిచింది. పదిమిలియన్ల కుటుంబాలు ఇక్కడున్నాయి. 2024 లెక్కల ప్రకారం చూస్తే జనాభా 10.97 లక్షలమంది మాత్రమే. జిడిపి కూడా 252.063 బిలియన్ డాలర్లుగా, తలసరి ఆదాయం 22,237 డాలర్లుగా ఉంది. ఇప్పుడు అమెరికా చేపట్టే చర్యలపై స్పందించే ప్రధాన బాధ్యతలు ఆదేశ అధ్యక్షుడు మిగ్యూఎల్ దియాజ్ కేనల్, ప్రధాని మాన్యువల్ మార్రెరో క్రజ్‌లపైనే ఉంది. అమెరికా చర్యలవల్ల క్యూబాలో ప్రజారోగ్య సంక్షోభం తలెత్తుతోంది. దీనికితోడు క్యూబాకు పర్యాటకమే ప్రధాన రాబడి వనరుగా ఉంది. ఇప్పటికే ఇంధన కొరతతో విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. ఎయిర్‌ఫ్రాన్స్ ఇప్పటికే తన సర్వీసులన్నింటినీ నిలిపివేసింది. దేశంలోని ఏకైక పార్టీగా ఉన్న కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ క్యూబా (పిసిసి)ప్రభుత్వాన్ని ఎలాగైనా గద్దెదించి అమెరికా చెప్పుచేతల్లోకి తీసుకోవాలన్నది నిర్ణయంగాఉంది. మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ అయిన ఈపార్టీ ఒక్కటే క్యూబాలో 1965 నుంచి కొనసాగుతోంది. ఆనాటి నేత ఫిడేల్ క్యాస్ట్రో నుంచి మనుమడు రౌల్‌క్యాస్ట్రోవరకూ ఇప్పటికీ ఆపార్టీకి వారే అండదండలతో ఉన్నారు. అమెరికా ఆంక్షలతో దేశంలో ద్రవ్యోల్బణం 24శాతానికి పెరిగిపోయింది. నికెల్, కోబాల్ట్ ఖనిజ వనరుల అపార నిల్వలున్న దేశంగా క్యూబాకు పేరుంది. సిలికా ఇసుక, క్రోమైట్, బంగారం, లెడ్, జింక్ వనరులు కూడా అత్యధికమే. బహుశా వీటిపైఫోకస్‌పెట్టిందో ఏమోకానీ ద్వీపసమూహాల్లో తన సైనిక, వైమానిక స్థావరాలను ఏర్పాటు చేసుకుని చిన్నచిన్న దేశాలను హస్తగతం చేసుకునే లక్ష్యంతోనే ఇరాన్ తర్వాత క్యూబాపై ట్రంప్ కన్నేసినట్లు ఆయన ధోరణులు చెప్పకనే చెపుతున్నాయి. ఏదో ఒక ఒప్పందానికి వచ్చేటట్లు చేసుకునేందుకుఅమెరికా అధ్యక్షుడు క్యూబాను అష్టదిగ్బంధనంలో ఉంచారు. క్యూబన్ ప్రజల భవిష్యత్తు మొత్తంఇప్పుడు ఆ పాలకులతోపాటు అమెరికా చేతుల్లోనే ఉందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



మిగ్యూల్ దియాజ్

---

# ప్రత్యేక రిజర్వేషన్లతోనే మహిళా సాధికారత

ఒక దేశ ప్రగతి పురోగతి స్త్రీ పురుష సమానత్వంపై ఆధారపడి ఉంటుంది. మానవ వనరుల్లో సగభాగమైన మహిళలకు ప్రాధాన్యమిస్తున్న దేశాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది అగ్రస్థానంలో నిలిచాయి. స్త్రీ, పురుష అసమానతలు ఎక్కువగా వున్న దేశాలు ఆర్థికంగా ఆశించిన మేరకు అభివృద్ధి చెందలేదు. ప్రపంచ ఆర్థిక ఫోరం 2022 నివేదిక ప్రకారం ప్రపంచంలోని లింగ సమానత్వ భారత దేశం146 దేశాల్లో 135వ స్థానంలో నిలిచింది. స్త్రీ పురుషసమానత్వం కోసం తీసుకున్న నాలుగు ప్రధానఅంశాలు అంచనావేశారు. ఆర్థిక భాగస్వామ్యంలో 143వ స్థానం, రాజకీయ సాధికారత అధికారంలో 48వ స్థానం, విద్యాభ్యాసంలో 107వ స్థానం నిలిచిన భారతదేశం వైద్యరంగంలో అట్టడుగు146వ స్థానంలో వుంది. సమానత్వ సుచిలో 135వ స్థానంలో ఉన్న మనదేశంకంటే కేవలం 11దేశాలుమాత్రమే ఉన్నాయి. మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ నేపాల్ లాంటి చిన్న దేశాలు స్త్రీ, పురుష సమానత్వంలో మనకంటే ముందు ఉన్నాయి. మనదేశంలో లోక్‌సభలో 543పార్లమెంట్ సభ్యులుంటే మహిళా సభ్యులు 66 మంది మాత్రమే ఉన్నారు. మొదటి లోక్‌సభలో మహిళా ఎంపిల సంఖ్య22 కాగా ప్రస్తుత లోక్‌సభలో మహిళా ఎంపిల సంఖ్య66 మాత్రమే. అధికార రాజకీయపార్టీకానీ ప్రతిపక్ష పార్టీలు మహిళా సాధికారతను మాటలకే పరిమితం చేశాయి. మహిళాప్రాతినిధ్యం పెంచడానికి కృషి చేయలేదు. శాసన నిర్మాణ వ్యవస్థలో స్త్రీల భాగస్వామ్యం అతి తక్కువగావుంది. మన పార్లమెంట్ ఉభయ సభల్లో మహిళా ఎంపిల వాటా 15 శాతం లోపే వుంది. ప్రస్తుత లోక్‌సభలో 81 మంది రాజ్యసభలో 29 మంది మహిళా ఎంపిలున్నారు. దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల అసెంబ్లీలలో మహిళా ఎమ్మెల్యే సగటు సంఖ్య 8 శాతం లోపే వుంది. తెలంగాణ ఏర్పడిన తొలి కేబినెట్లో ఒక్క మహిళా మంత్రి లేరు. ప్రస్తుత ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నారు. ఇటీవల గుజరాత్ హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లో ఇదే కథ పునరావృతమైంది. మహిళా రిజర్వేషన్స్ బిల్లు మరోసారి పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. తాజా పరిణామాలు చట్ట సభల్లో స్త్రీల ప్రాతినిధ్యం మహిళా రిజర్వేషన్ మీద చర్చకు దారితీసాయి. న్యాయ శాఖ మంత్రి లోక్‌సభలో వెల్లడించిన గణాంకాలు రాజకీయపార్టీల చిత్తశుద్ధిని ప్రస్ఫుటం చేశాయి. ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అనే నినాదంనినాదంగానే మిగిలిపోయింది? స్త్రీలు, పురుషులతో సమానంగా అభివృద్ధి చెందడం లేదు. జనాభాలో సగం వున్న మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్స్ చట్టం చేయడానికి రాజకీయ పార్టీలనేతలు మీనమేషాలు లెక్కిస్తూ తీవ్రజాప్యం చేస్తున్నారు. మహిళలకు ఒకసారి సీట్లు రిజర్వ్ చేస్తే శాశ్వతంగా తమకు అధికారం దక్కదన్న భావన మహిళా బిల్లు ఆమోదం కాకుండా అడ్డుపడుతుంది. 1996లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. అనేక పరిణామాలు అపరిమిత ఆలస్యం తర్వాత2010లో బిల్లును రాజ్యసభ ఆమోదించింది. నాటి లోక్‌సభ కాలపరిమితి తీరి పోవడంతో ఆ బిల్లు అమలుకు నోచుకోలేదు. ఇటీవల కాలంలో మహిళా బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ పెరిగింది. లింగ సమానత్వం ద్వారా స్త్రీ, పురుషులకు సమన్యాయం కలిపించడానికి కట్టుబడిన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు తేవడానికి పార్టీల మధ్య ఏకాభిప్రాయం అనే సాకుతో ఆలస్యం చేస్తున్నారు. మహిళా సాధికారత సాధనకు కట్టుబడి వున్నామని మహిళా సంక్షేమమే మానవ సంక్షేమమని చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెడతామని ఎన్నికల మేనిఫెస్టోల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రకటించి మహిళలకు ఉచిత విద్య బాలికలకు ఉచితంగా

**నేదునూరి కనకయ్య**

సైకిళ్లు ఇవ్వడం కంప్యూటర్, లాప్టాప్‌లు ఇవ్వడం ఉచితాల ప్రకటనల్లో పోటీపడుతున్న రాజకీయ పార్టీలు మహిళలకు వెనుకబడిన వర్గాల వారికి వారి జనాభా దామాషా ప్రకారం సార్వత్రిక ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యాన్ని ఉదాసీనతను సాచివేత వైఖరిని అవలంబించడం శోచనీయం. రాజ్యాధికారంలో సమాన వాటా పొందక రాజ్యాంగ




పితామహుడిగా కీర్తి గడించిన బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయమైన ప్రజాస్వామిక న్యాయం మహిళలు వెనుకబడిన వర్గాల వారికి అందని ద్రాక్ష అయింది. అధికారపార్టీ ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సమయంలో మహిళలను, బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు. పార్టీలు టికెట్ల కేటాయింపులో మగవాళ్ళకే పెద్దపీట వేస్తున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనప్పటికి అమృతోత్సవాలు జరుపుతున్నప్పటికి దేశ జనాభాలో సగం వున్న మహిళలకు శాసన నిర్మాణంలో అతి తక్కువ స్థానం ఇవ్వడం సమంజసం కాదు. తక్కువ సంఖ్యలో వున్న వారు అధికారాన్ని చెలాయిస్తూ అధిక సంఖ్యాకులైన మహిళలు వెనుకబడిన వర్గాల వారు రాజ్యాధికారానికి దూరంగా ఉండడం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని రాజనీతి వేత్తలు, న్యాయనిపుణులు ఆందోళన వ్యక్తంచేశారు. 2022 లెక్కల ప్రకారం అమెరికా, ఐరోపా, సహారా ఎడారికి దక్షిణాన వుండే సబ్ సహారా ఆఫ్రికా ప్రాంతాలలో జాతీయ పార్లమెంట్లో ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా ఎక్కువే మహిళలు ఎంపిలుగా వున్నారు. నేపాల్‌లో 34 శాతం, బంగ్లాదేశ్ 21శాతం, పాకిస్థాన్ 20శాతం, భూటాన్ 17 శాతం, మన దేశం కన్న మెరుగుగా ఉన్నాయి. ఆసియా దేశాల్లో19.2 శాతం, అరబ్ దేశాల్లో 18.4 శాతం, పసిఫిక్ దేశాల్లో 13.5శాతం వుంది. మన దేశంలో 10 నుండి 15 శాతం లోపు మహిళా ఎంపిలు వున్నారు. ప్రపంచంమొత్తం మీదకేవలం రెండుదేశాల్లో మాత్రమే పార్లమెంట్లో 50శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం కలిగి వున్నారు. 2016 జూన్ గణాంకాల ప్రకారం రువాండా దేశంలో 63.8శాతం బొలివియాలో 53.1శాతం వుండగా 30శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యంగల దేశాల సంఖ్య పెరిగింది. రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యం ఇవ్వడంలో ఇతర దేశాల కంటే మన దేశం చాలా వెనుకబడి వుంది. పురుషులతో సరిసమాన సంఖ్యలో వున్న మహిళలు ఓటు హక్కును పురుషులతో పాటు సమానంగా వినియోగించుకున్నప్పటికి మహిళలకు చట్ట సభల్లో సముచిత స్థానం దొరకడం లేదు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ఉన్నపటికి 90 శాతం మగవారే పెత్తనం చెలాయిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తే పురుషుల కన్న మహిళలకే విజయావకాశాలు ఎక్కువ వుంటాయి. మహిళలు పోటీచేస్తున్నస్థానాలలో ఎన్నికలవ్యయం తక్కువ వుంటుంది. సమాజంలో సగా భాగమున్న మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా మహిళలకు ప్రజాస్వామిక న్యాయం జరుగుతుంది. ప్రాతినిధ్య ప్రజాస్వామ్య లక్ష్యం నెరవేరుతుంది. రాజ్యాంగంలో పొందుపరచిన స్త్రీ పురుష సమానత్వం అందరికీ సమాన అవకాశాలు కల్పించబడి సామాజిక ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం సిద్ధిస్తుంది. రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్ల కచ్చితమైన శాతాన్ని రిజర్వ్.చేస్తేనే ఆయా పార్టీల గుర్తింపు కొనసాగుతుందనే నిబంధన ఎన్నికల కమిషన్ విధించాలని గిల్ ఫార్ములా సిఫారసు చేసింది. ఈదిశగా ఎన్నికల కమిషన్ సమగ్ర సంస్కరణలు అమలు చేయాలి. అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో వారి జనాభా దామాషా ప్రకారం టికెట్టు ఇచ్చి వారికి చట్ట సభల్లో సముచిత స్థానం ఇవ్వాలి. కేంద్ర రాష్ట్రప్రభుత్వాల మంత్రివర్గంలో మహిళలకు స్థానం ఇవ్వాలి. నీతిఆయోగ్ లాంటి ఉన్నతస్థాయి రాజకీయ నిర్ణయాలలో స్త్రీ పురుషులకు సమాన భాగస్వామ్యాన్ని కలిపించాలి. ఉపాధిఉద్యోగ కల్పనలో వున్న అసమానతలు లింగ వివక్షత రూపుమాపాలి. మహిళా సాధికారత సాధనకు అనువైన వాతావరణాన్ని సృష్టించాలి. మహిళల మీద బాలికల మీద జరుగుతున్న హింస అత్యాచారాలను అరికట్టాలి. స్త్రీలకు సమాన హక్కులు కల్పించాలి. ప్రజాజీవితంలో రాజకీయ ఆర్థికసామాజిక నిర్ణయాలలో, నిర్మాణంలో మహిళలకు క్రియాశీల ప్రాతినిధ్యం నాయకత్వానికి సమాన అవకాశాలుకల్పించాలి. మహిళా సాధికారత ద్వారా ఆర్థిక అసమానతలు కాలుష్యరహిత పర్యావరణవ్యవస్థ ఏర్పడుతుంది. మహిళలు రాజకీయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి. మహిళలు ఆత్మవిశ్వాసాన్నిపెంచుకోవాలి. పాలనాసంస్థల్లో సహకార ఉద్యమంలో పౌర సంఘాలలో మహిళలు చురుకుగా పాల్గొనాలి. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆశించి భంగపడకుండా మహిళలు తమ హక్కుల రక్షణ భద్రత సంరక్షణ సంక్షేమ పథకాల మీద చట్టాల మీద అవగాహన చైతన్యం పెంచుకోవాలి. ●

ong-5_ong-5.qxd 3/7/2026 11:28 PM Page 1



## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

**చీమకుర్తి, మార్చి 7, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రతో రైతులకు భూములపై పూర్తి హక్కు కల్పించేలా పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని మంచికలపాడు గ్రామంలో మీ భూమి మీ హక్కు గ్రామ సభలో భాగంగా శనివారం మాట్లాడుతూ ప్రభుత్వం భూసమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో సర్వే, రెవిన్యూ అధికారులతో కలిసి రీసర్వే చేయించామన్నారు. పట్టా భూములు, ప్రభుత్వ భూములు, చుక్కల భూములు గుర్తించి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు ముద్రించి రాజముద్రతో రైతులకు భూములపై పూర్తి హక్కు కల్పించేలా ఇస్తున్నామన్నారు. మీ భూమి మీహక్కు ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా రైతులకు వారసత్వ భూములు సమస్యలు శాశ్వతంగా పరిష్కరించి పట్టా దారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. తొలివిడతలో మంచికలపాడు గ్రామానికి వచ్చిన 265 నూతన పట్టాదారు పాసుపుస్తకములు సంబంధిత రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యకమంలో చీమకుర్తి మండల తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య, మద్దిపాడు ఏఎంసి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, పట్టణ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మండల సెక్రటరీ ఇస్తర్ల ఏడుకొండలు, మాజీ సర్పంచ్ అత్యాల ఏసోబు, ఎంపీటీసీ అత్యాల అంకయ్య, గ్రామ రెవిన్యూ అధికారులు వెంకటరెడ్డి, నారపరెడ్డి, గ్రామ సర్వేయర్ రెహన స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రూ. 1.44 కోట్లు వ్యయంతో నూతన విద్యుత్ స్తంభాలతో లైన్లు పునర్నిర్మాణం

**జె.పంగులూరు మార్చి 7 ప్రభాతవార్త**



పంగులూరు లో విద్యుత్ స్తంభాలు మరమ్మతులు, విద్యుత్ లైన్లు పునర్నిర్మాణ పనులు, విద్యుత్ అంతరాయాలు ఎక్కువగా ఉన్నాయని మరమ్మతులు చేపట్టమని విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి 2025 సెప్టెంబర్ 12వ తేదీన తీసుకువచ్చారు. ఈ సమస్యపై మంత్రి తక్షణమే స్పందించి విద్యుత్ శాఖ అధికారులను అవసరమైన ఆధునీకరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆ ఆదేశాల మేరకు చేపట్టిన పంగులూరు గ్రామంలో పాత స్తంభాలు మరియు లైన్లు తొలగించి, వాటి స్థానంలో 570 నూతన స్తంభాలు 5 ట్రాన్స్‌ఫార్మర్లు మరియు నూతన విద్యుత్ లైన్లను త్వరితగతిన ఏర్పాటు చేయడం జరిగింది. పనులు పూర్తయ్యిన సందర్భంగా, శనివారం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నల్లూరి .మస్తాన్ రావు , మండల అధ్యక్షుడు రావూరి రమేష్ , సొసైటీ అధ్యక్షులు చిలుకూరు .కోటయ్య, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జాగర్లమూడి .బుచ్చయ్య, జై కే సి, గ్రామ సర్పంచ్ గుడిపాటి నాగేంద్రం,రోటరీ క్లబ్ మెడిసిన్ మెడి క్యాంప్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య , పొద.రామాంజనేయులు, చిలుకూరి రామారావు, కొల్లా వెంకటేశ్వర్లు, మరియు పంగులూరు గ్రామ సెక్రెటరీ శిరీష, గ్రామ ప్రజల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. దామోదరం, అసిస్టెంట్ ఇంజనీర్ పి.ఆంజనేయులు సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామస్తులందరూ విద్యుత్ శాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాల్యవివాహం ఆపుదాం.. బాలికల విద్యను కొనసాగిద్దాం

**జె పంగులూరు మార్చి 7 ప్రభాతవార్త**




యంఇఒ జి. వీరాంజనేయులు మహిళల హక్కులు, బాలికల భద్రత, వారి భవిష్యత్తు అభివృద్ధి గురించి సమాజం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ముఖ్యంగా బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేసే సామాజిక సమస్యగా నిలుస్తున్నాయని పంగులూరు మండల విద్యాశాఖ అధికారి గోగుల. వీరాంజనేయులు అన్నారు. కొండ మంజులూరు హైస్కూల్లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా న్యాయ పర్యవేక్షణ అధికారి జి. రత్న ప్రసాద్ బాల్య వివాహాల అంశంపై శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ పర్యవేక్షణ అధికారి జి. రత్న ప్రసాద్, . ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి. అనిత, ఇండియన్ లేబర్ లైన్ ప్రతినిధి ఏ.కిరణ్ కుమార్‌లు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టం విరుద్ధమైనవి మాత్రమే కాకుండా బాలికల హక్కులను వ్యతిరేకం. ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి ఉందన్నారు. 18సంవత్సరంలోపు బాలికలకు, 21 సంవత్సరాల్లోపు బాలురకు వివాహం జరిపించడం చట్టపరంగా నేరమని ప్రజలు గుర్తించుకోవాలి న్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయురాలను సన్మానించడం జరిగినది. చైల్డ్ మ్యారేజ్ పోస్టర్లను మండల విద్యాశాఖ అధికారి జి. వీరాంజనేయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వై పద్మజ,టీచర్లు మరియు విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశ్రాంత విలేఖరి ప్రసాద్‌కి పలువురు నివాళులు

**జె.పంగులూరు మార్చి 7 ప్రభాతవార్త**



పంగులూరు గ్రామానికి చెందిన విశ్రాంత విలేఖరి మేడూరు శివరాం ప్రసాద్(64) అనారోగ్యంతో శుక్రవారం మరణించగా మేడూరు శివరాం ప్రసాద్ పార్థివ దేహాన్నికి శనివారం మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య, మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యర్రం శ్రీనివాసరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), బాచిన చౌదరి బాబు, రాయిని వెంకట సుబ్బారావు, రావూరి రంగారావు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు, సింగరకొండ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం అధ్యక్షులు దంతనాల కనకరత్న చారి, పూసపాటి సాంబశివరావు, చేబ్రోలు రవిచంద్ర, మచ్చా వెంకటేశ్వర్లు, మురికిపూడి ఓంకార శర్మ, కోటపాటి శ్రీనివాసరావు, పలువురు నాయకులు, పంగులూరు ప్రెస్ క్లబ్ విలేకరులు, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు సూర్య పత్రిక బియం గొట్టిపాటి నాగేశ్వరరావు, ప్రజాశక్తి బ్యూరో ఇంచార్జ్ బ్రహ్మం పంగులూరు లోని ప్రసాద్ స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు సూర్య విలేకరి శ్రీ హర్ష, విలేఖరి నాగేశ్వరావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబ సభ్యులు శివరాం ప్రసాద్ పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**ఉలవపాడు, మార్చి 7, ప్రభాతవార్త**




జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ డి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కామేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మార్చి 8వ తేదీని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం గా పిలిచేవారన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు గౌరవం, గుర్తింపు, రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక సాధికారత ను పొందాలని తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ మహిళలు ఉన్నత స్థాయికి చేరాలంటే ఉన్నత విద్య మరియు ఉపాధి కలిగి కుటుంబాన్ని మరియు సమాజాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ ఆస్తులపై ఏసీబీ దాడులు

**ఒంగోలు, ప్రభాతవార్త**

గిద్దలూరు ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ ఎస్.కృష్ణమోహన్‌రావు ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ అధికారులు శనివారం దాడులు చేపట్టారు. బాపట్ల జిల్లా చీరాల మండలం పేరాల, చిన్నగంజాం మండలం కొదురు, గుంటూరు జిల్లా పొన్నూరు మండలం నండూరి గ్రామాల్లోని ఆయన, ఆయన బంధువుల నివాసాల్లో మూడు బృందాలుగా అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారని, పలు అక్రమాలకు పాల్పడ్డారని కృష్ణమోహన్‌రావుపై అభియోగాలు ఉన్నాయి. వీటిపై ఏసీబీ అధికారులు ఆయనపై కేసు నమోదు చేసి శనివారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. నెల్లూరు ఏసీబీ డీఎస్పీ రామకృష్ణుడు ఆధ్వర్యంలో ఒంగోలు ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు శేషుబాబు, రమేష్‌బాబు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అమనబ్రోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కృష్ణమోహన్‌రావు గత కొంత కాలంగా గిద్దలూరు ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నారు. శాఖాపరమైన ఆరోపణలు నేపథ్యంలో ఇప్పటికే సస్పెండ్‌లో ఉన్నారు.


# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


## హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలసిన ఎస్పీ

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**

ఒంగోలుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మరియు ప్రకాశం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు శనివారం ఒంగోలు కోర్టు భవన సముదాయంలో పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పోలీసు సిబ్బంది నుండి వందనం స్వీకరించారు.



# టెన్త్‌పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్

ఒంగోలు, ప్రభాతవార్త





పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుతో కలిసి జిల్లాలోని పరిస్థితిపై సమీక్షించారు. ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు రెగ్యులర్ విభాగ పరీక్షలు, 16వ తేదీ నుంచి 28వ తేదీ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు డీఈఓ సీవీ రేణుక ఈ సందర్భంగా వివరించారు. రెగ్యులర్ పబ్లిక్ పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఓపెన్ స్కూల్ పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటాయని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కేటాయించిన కేంద్రాలు, తదితర వివరాలను కూడా డీఈఓ వివరించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పరీక్ష కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు ఒక వారం ముందుగానే ఆయా కేంద్రాలను సందర్శించి వీటిపై దృష్టి సారించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం తగిన రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్‌లను మూసివేయిస్తామని, అవసరమైన బందోబస్తు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ బి.చిన ఓబులేసు, ఖజానా శాఖ డిప్యూటీ డైరక్టర్ జగన్నాథరావు, ఏపీ సీపీడీసీఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డీటీసీ సుశీల, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఏపీఎస్ఆర్టీసీ ట్రాఫిక్ సూపర్‌వైజర్ ఫణికుమార్, పంచాయతీ, మున్సిపల్ పోస్టల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**పరీక్షల నిర్వహణ ఇలా:**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రెగ్యులర్ పబ్లిక్ పరీక్షలకు మొత్తం 28,632మంది విద్యార్థులు హాజరవుతారు. వీరిలో రెగ్యులర్ విభాగంలో 14,289 మంది బాలురు, 14,312 మంది బాలికలు ఉన్నారు. ప్రైవేటు విభాగంలో 21 మంది బాలురు, పది మంది బాలికలు ఉన్నారు. ఓపెన్ స్కూల్ సొసైటీ నుంచి రెగ్యులర్, ఒక సారి ఫెయిల్ అయిన వారు 1144 మంది ఉన్నారు. వీరిలో 823 మంది బాలురు, 321 మంది బాలికలు పరీక్షలు రాస్తారు. ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల కోసం 165 సెంటర్లను, ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల కోసం 14 సెంటర్లను ప్రభుత్వం కేటాయించింది. పబ్లిక్ పరీక్షలు ముగిశాక ఒంగోలులోని డీఆర్ఆర్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు స్పాట్ వాల్యుయేషన్ ఉంటుంది.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: మహిళా దినోత్సవంలో బూచేపల్లి

**చీమకుర్తి, మార్చి 7, ప్రభాతవార్త**





అన్ని రంగాలలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకొని, పురుషులకు దీటుగా మహిళలు రాణించాలని జడ్పీ చైర్ పర్సన్, బి వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రెసిడెంట్ బూచేపల్లి వెంకాయమ్మ కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కాలేజీలోని విద్యార్థినులతో వారు శనివారం మమేకమయ్యారు. వారితో ఆడి పాడి సరదాగా గడిపారు. యుటిఎఫ్ భవనంలో చీమకుర్తి పట్టణంలోని దాచూరి రామిరెడ్డి యుటిఎఫ్ భవనంలో జరిగిన ముందస్తు మహిళా దినోత్సవ కార్యక్రమాలలోఎంఈఓ లు డిబిఎల్ నరసింహారావు, కే శివాజీ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె అబ్దుల్ హై, జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి పాల్గొన్నారు. సమావేశానికి యుటిఎఫ్ మండల మహిళ సహాధ్యక్షురాలు ఏరువ ఉమాదేవి అధ్యక్ష వహించారు. వక్తలు మాట్లాడుతూ మహిళలు వివిధ రంగాలలో పురుషుల కంటే ముందున్నారని, మహిళను ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయురాలు ఎం విజయలక్ష్మి, విక్టోరియా రాణి, లక్ష్మీరాజ్యం, టి నిర్మల, ఏరువ ఉమాదేవి, రమాదేవిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోశాధికారి నర్రా చిన్నస్వామి, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు రోజారావు, చలువాది శ్రీనివాసరావు, సహా అధ్యక్షులు మన్నం శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ నాయకులు వారి పద్మావతి, శిరీష రాణి, బెజవాడ లక్ష్మి, బి రమాదేవి, ఎన్ ఎల్ శివ పార్వతి, శారదా, జయప్రద, అనురాధ, హసీనా, తుమ్మ శ్రీదేవి, దొంతు శ్రీదేవి పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఒంగోలు, ప్రభాతవార్త**







స్థానిక ముంగమూరు రోడ్లోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగినట్లు కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక ,సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించి, గౌరవించే రోజు అని, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, మహిళా సాధికారత ను చాటడం, మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెంబర్ ఆఫ్ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషన్ ఐన డాక్టర్ ఎస్. ఏ.సమీర మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందంజ లో ఉన్నారని వారి ప్రతిభ తో దేశ అభివృద్ధి కీ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని మహిళలు విద్య ఉద్యోగాలు,రాజకీయాలు మరియు సామాజిక రంగాలలో సాధిస్తున్న విజయాలు సమాజానికి ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టీ. రాజేంద్ర బాబు, బి.శ్యామల, పీ. నీలిమ, వైస్ ప్రిన్సిపల్ టి. రాజశేఖరరెడ్డి అధ్యాపకులు శ్రీకాంత్, హనుమా రెడ్డి,నజ్మా, నాయోమి, మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్విస్ విద్యాసంస్థలలో ఉత్సాహంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**- మహిళలకి ప్రత్యేక ఆటల పోటీలు..పాల్గొన్న యాజమాన్యం**

**ఒంగోలు, ప్రభాతవార్త**





ఒంగోలులోని క్విస్ విద్యాసంస్థలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని రామానుజం సెమినార్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యాసంస్థలలో పనిచేస్తునా మహిళా ఉద్యోగులంతా ఉత్సాహంగా పాల్గొనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాధురి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాముఖ్యత, మహిళలు ఎలా ఉండాలో తెలియజేశారు. అనంతరం మాట్లాడిన గాయత్రి దేవి మహిళలు ధైర్యంగా ఉండాలని, అన్ని విషయాలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. మహిళలు అన్ని విషయాలో ముందు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు అందించారు. ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సుపెరి టెండెంట్ ఎస్ కే బేగం పాల్గొన్నారు. కార్యక్రమంలో స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ, క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిషోర్ బాబు పాల్గొనారు. ఈ సందర్భగా క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళాభ్యుదయ సమితి, లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహిళా శక్తి అవార్డ్స్ ప్రధానం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



స్థానిక ఒంగోలు లోని హౌసింగ్ బోర్డు కాలనీలోని మహిళాభ్యుదయ సమితి ఆవరణలో శనివారం ఉదయం లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు మరియు ఆంధ్రప్రదేశ్ మహిళా అభ్యుదయ సమితి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈసభకు సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ అధ్యక్ష వహించి మాట్లాడుతూ మహిళలు చైతన్య వంతులై తమ బ్రతుకుల్ని తామే తీర్చిదిద్దికుంటూ ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ప్రగతి వైపు ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సంస్థ నిర్వాహకులు, కె.కె.కంప్యూటర్స్ ప్రెసిడెంట్ వల్లేటి రవీంద్ర మాట్లాడుతూ మహిళల జీవితాల్లో వెలుగులు రావాలంటే తప్పకుండా ప్రతి ఒక్కరూ ప్రగతిని సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమెన్ వెల్ఫేర్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎమ్ నాగమణి ప్రసంగిస్తూ స్త్రీ సహనానికి ప్రతీక.ఆమె శక్తి సమ సమాజ నిర్మాణానికి తోడ్పడుతుంది .సామాజిక సేవకురాలు గా సంఘ సంస్కరణలో తమ వంతు పాత్రను పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అతిథిగా పాల్గొన్న రేడియాలజిస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ క్విజ్ క్విజ్ కళాశాల వైద్యుడు యన్ గాయత్రిదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పెంపకం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, లింగ భేదం లేకుండా చూడాలని,వారి అభివృద్ధి గురించి ఆలోచించాలని వివరించారు. మరొక అతిథిగా పాల్గొన్న గైనకాలజిస్ట్ డాక్టర్ చాపల శాంతకుమారి మాట్లాడుతూ స్త్రీల ఆరోగ్యం గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. అనంతరం సమాజానికి తమ వంతు కృషి చేస్తున్న క్విజ్ కాలేజీ అధ్యాపకురాలు డాక్టర్ దాయనేని ప్రవీణ,నాట్య కళాకారిణి అంబటి భవ్య శ్రీ,తదితరులకు మహిళా శక్తి అవార్డ్స్ ప్రదానం చేసి వారిని ఘనంగా సత్కరించారు. ముందుగా నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి సభాహ్వానం పలికారు. ఈకార్యక్రమాన్ని మహిళాభ్యుదయ సమితి కోశాధికారి బీరం అరుణ పర్యవేక్షించగా, ఈ కార్యక్రమంలో కళామిత్ర మండలి జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, నాళం నరసమ్మ,తమ్మిశెట్టి రమాదేవి, వడ్డెంపూడి సుజాత ,నూకతోటి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో కార్డెన్, సర్చ్ నిర్వహించిన జిల్లా పోలీసులు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



ఆపరేషన్"వజ్రప్రహార్" లో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, టు టౌన్ సీఐ శ్రీనివాసరావు,9 మంది సబ్ డివిజన్ ఎస్సైలతో 50 మంది సిబ్బంది కలిసి శనివారం ఉదయంఒంగోలు టౌన్ లోని వంటవారి కాలనీ, ఏకలవ్య కాలనీలో వజ్ర ప్రహర్ ఆపరేషన్ (కార్డన్ అండ్ సెర్చ్) నిర్వహించారు. తనిఖీలు ముఖ్యంగా గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇళ్లు, దుకాణాలు, ఇతర ప్రదేశాలను తనిఖీలు నిర్వహించారు.సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 25 మోటార్‌సైకిళ్లు లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. తదనంతరం"డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో స్థానిక ప్రజలతో కలిసి గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తు కోసం విద్య, క్రీడలు, ఉపాధి వంటి రంగాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.

## అడ్వాన్స్డ్ స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై కలెక్టర్ సమీక్ష

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా యువతకు అధునాతన నైపుణ్యాలను అందించేందుకు జిల్లా స్థాయిలో అడ్వాన్స్‌డ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ను ప్రఖ్యాతిగాంచిన సెంచూరియన్ యూనివర్సిటీతో కలిసి ఏర్పాటు చేయడం మరియు ఆ కేంద్రంలో అందించాల్సిన అడ్వాన్స్‌డ్ స్కిల్ కోర్సులపై శనివారం ప్రకాశం భవనంలో కలెక్టర్ పి.రాజాబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ, సెంచూరియన్ యూనివర్సిటీ ప్రతినిధులు ఆశిష్ మోడీ (స్కిల్ డెవలప్మెంట్ విభాగ అధిపతి), డాక్టర్ డి.ఎన్. సత్యనారాయణ, గ్రామ్ తరంగ్ టెక్నాలజీస్ ఎం.డి. బాబూశంకర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా యువతకు ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ఏర్పాటు చేయనున్న అడ్వాన్స్‌డ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా అందించగల కోర్సులు, అవసరమైన మోలిక వసతులు, శిక్షణా విధానాలు మరియు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించే అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ అడ్వాన్స్‌డ్ స్కిల్ సెంటర్ ద్వారా మైనింగ్ , గ్రీన్ ఎనర్జీ, సోలార్, డ్రోన్స్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి సెక్టార్స్‌లో యువతకు ఉన్నత స్థాయి శిక్షణ అందించి పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు.ఈ సమావేశం ద్వారా జిల్లా యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందించే దిశగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

6_6.qxd 3/8/2026 12:18 AM Page 1



# గంగా భవాని మృతదేహం లభ్యం

## - పోలీసుల దర్యాప్తు వేగవంతం



**బల్లికురవ, మార్చి 7, ప్రభాతవార్త**
మండలంలోని వల్లాపల్లి గ్రామానికి చెందిన గుంటుపల్లి, గంగా భవానీ మృతదేహం లభ్యమైంది. గత మంగళవారం సాయంత్రం అద్దంకి బ్రాంచ్ సాగర్ జలాలలో గల్లంతైన గంగా భవాని ఆచూకీ కోసం గత నాలుగు రోజులుగా కాలువలో నీటి ప్రవాహాన్ని తగ్గించి పోలీసు సిబ్బంది గంగా భవాని బంధువులు వెతుకుతూనే ఉన్నారు. శనివారం ఉదయం 37వ మైలు దిగువ కోలలపూడి మేజర్ కాలువలో భవాని మృతదేహం కనుగొన్నారు. భవాని సోదరుడు కొనిదెన శ్రీను ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై వై.నాగరాజు తెలియజేశారు. భవాని అనుమానస్పద మృతిపై లోతైన విచారణ అన్ని కోణాలలో కొనసాగుతుందన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఆమె బంధువులకు అప్పగించినట్లు ఎస్సై వివరించారు. పలు ప్రతిష్ఠాత్మక కేసులలో మిసర్టీలను ఛేధించిన ఘనత బల్లికురవ పోలీసులకు ఉంది. గంగా భవాని కేసులోని అనుమానాలను మరికొన్ని రోజుల పోలీసుల విచారణలో తేటతెల్లం చేయనున్నారు. ఈ క్రమంలో భాగంగానే ప్రత్యేక పరిశోధన కొనసాగుతుంది.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



**బల్లికురవ, మార్చి 7, ప్రభాతవార్త**
అద్దంకి నార్కట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వాహనం, ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో మండలంలోని వి.కొప్పెరపాడు గ్రామానికి చెందిన పందిరి ఇజ్రాయిల్(27) మృతి చెందాడు. ఎస్సై నాగరాజు కథనం మేరకు ఇజ్రాయిల్ రాత్రి 11గంటల ప్రాంతంలో కొప్పెరపాడు నుండి వైదన పంచాయతీ పరిధిలో తన అత్తగారి ఊరైన చవిటి మాదిగ పల్లె వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. విద్యుత్ ఉప కేంద్రం సమీపంలోకి రాగానే వేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఇజ్రాయిల్ మోటార్ బైక్ హ్యాండిల్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రహదారిపై పడిపోయిన ఇజ్రాయెల్ తీవ్రంగా గాయపడ్డాడు. చెవుల నుండి ముక్కుల నుండి రక్తం కారింది. అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో ఇజ్రాయిల్ మృతి చెందాడు. మృతుని తండ్రి ప్రభుదాసు ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

## - టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం

## - మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు సమక్షంలో అర్జీలు స్వీకరణ

**మార్టూరు, మార్చి 7, ప్రభాతవార్త**
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించింది. కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూమి సమస్యలు, సంక్షేమ పథకాలు అమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధి, పరిపాలన అంశాలకు సంబంధించిన పలు అర్జీలు అందజేశారు. ప్రతి అర్జీని నాయకులు శ్రద్ధగా విని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చె న్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంబంధిత శాఖల అధికారులతో పాటు ఆయా జిల్లాల అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన అర్జీల వివరాలను తెలియజేసి సమస్యలను తక్షణమే పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అర్జీని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఇటువంటి గ్రీవెన్స్ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# నేడు చిన్నగంజాంలో మహిళా దినోత్సవ వేడుకలు

## - ఏలూరి ట్రస్టు ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం

## - ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఎమ్మెల్యే ఏలూరి

## - భారీ ఏర్పాట్లు చేస్తున్న టీడీపీ శ్రేణులు

**మార్టూరు, మార్చి 7, ప్రభాతవార్త**
పల్లె మహిళల ఆశలు, ఆత్మ విశ్వాసాలకు కొత్త వెలుగులు నింపేలా చిన్నగంజాం సిద్ధమైంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు సంక్షేమ పథకాలతో మహిళల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నగంజాంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం ఉదయం 10.30గంటలకు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి చారిటబుల్ ట్రస్టు నోవా అగ్రి గ్రూపు, గ్రీన్స్ పార్కు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ప్రముఖ వైద్యుల బృందం ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడంతో పాటు అవసరమైతే ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. కేక్ కటింగ్, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. చిన్నగంజాంజిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాట్లను వైసీపీ శ్రేణులు పరిశీలించారు. మెగా కంటి వైద్య శిబిరం నిర్వహణ, వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు, మహిళలకు భోజన ఏర్పాట్లు తదితర అంశాలపై నాయకులతో చర్చించి పలు సూచనలు చేశారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**మార్టూరు, మార్చి7, ప్రభాతవార్త**
మండలంలోని బొబ్బేపల్లి గ్రామంనందున్న పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి ఎంసీహెచ్ వస్త్రామ్ నాయక్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిగా తూర్పు ఎస్సీ కాలనీలోని ఎల్ఈ ఫౌండేషన్ పాఠశాలను సందర్శించి ఒకటి రెండు తరగతుల విద్యార్థులు విద్యా ప్రమాణాలను, ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్ వినియోగాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి, రానున్న విద్యా సంవత్సరానికి తప్పనిసరిగా ప్రతి పాఠశాలలో కూడా ఎన్‌రోల్‌మెంట్ పెరగాలని, దానికి సంబంధించిన ప్రణాళికను, కార్యాచరణ ప్రారంభించి ప్రతి రోజు కొంత సమయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులతో కలవడానికి కేటాయించాలని టీచర్స్‌కు సూచించారు. అనంతరం హెచ్ఈ మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో దాతల సహకారంతో నిర్మిస్తున్న భోజనశాలను, ప్రభుత్వం మంజూరు చేసిన టాయిలెట్ నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణాలలో నాణ్యత లోపించకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులు రంగస్వామికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ జి.రమేష్ కూడా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో వార్త అక్షర గళం వినిపించాలి - అల్లూరిరెడ్డి



**బల్లికురవ, మార్చి 7, ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కార వేదికగా వార్త దినపత్రిక గత మూడు దశాబ్దాలుగా అవిశ్రాంత పోరాటం కొనసాగిస్తుందని వార్త దినపత్రిక సీనియర్ మేనేజర్ ఎం.అల్లూరురెడ్డి అన్నారు. అద్దంకి ప్రాంతీయ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన అద్దంకి,దర్శి,చీరాల, నియోజక వర్గాలకు చెందిన వార్త అక్షర సైనికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మారు మూల గ్రామాలలో సైతం ప్రజాసమస్యల పరిష్కారంలో అశ్రద్ధ వహిస్తున్న అధికారుల తీరు మారే వరకు వార్త పత్రిక తన పోరాటాన్ని కొనసాగించాలన్నారు. నిరంతరం నిత్య నూతనంగా పరిశోధనాత్మక కథనాలను ప్రచురిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వరం,పరిష్కార మార్గం చూపాలన్నారు. అధికారులపై వార్త ప్రభావం ప్రత్యేకత చాటాలన్నారు. ఈ సమావేశంలో అద్దంకి ఆర్సీ ఇన్‌చార్జి కేవీఎస్ హనుమారెడ్డి, చీరాల ఆర్సీ ఇన్‌చార్జి రాంబాబు,దర్శి ఆర్సీ ఇన్‌చార్జి పిచ్చయ్య, ఆయా మండలాల పరిధిలోని పాత్రికేయులు పాల్గొన్నారు.

# పోలీసుల కార్డెన్ సెర్చ్‌లో 33 ద్విచక్ర వాహనాలు సీజ్



**పొన్నలూరు ,మార్చి 7,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పొన్నలూరులోని రెండు ఎస్సీ కాలనీలలో శనివారం ఉదయం పోలీసు అధికారులు, సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో కాలనీలోని ప్రతి ఇంటిని మరియు అనుమానిత వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 33 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కొండేపి సిఐ జి.సోమశేఖర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు కందుకూరు ఎస్.డి.పి.ఓ. సిహెచ్. వి.బాలసుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో, మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలలో భారీ కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల భద్రతను కాపాడటం గంజాయి కోసం తనిఖీ,బెల్టు షాపులు నిర్వహణ అరికట్టడం,మరియు నేరాలను అదుపు చేయడమే లక్ష్యంగా ఈ తనిఖీలు జరిగాయన్నారు. ప్రజలు తమ వాహనాలకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను ఎల్లప్పుడూ కలిగి ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి విక్రయించడం మరియు సేవించే వ్యక్తుల గురించి సమాచారాన్ని కనుగొనడం, బెల్ట్ షాపుల నిర్వహణ అరికట్టడం, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సిఐ, కొండేపి మరియు పొన్నలూరు,కందుకూరు టౌన్ మరియు రూరల్,ఉలవపాడు, లింగసముద్రం ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలి



**పొన్నలూరు, మార్చి 7,ప్రభాతవార్త**
ప్రభుత్వం చేపట్టిన వివిధ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడివో పి.సుజాత పంచాయతీ,సచివాలయ సిబ్బందిని కోరారు. శనివారం మండలంలోని పెద వెంకన్న పాలెం,విప్పగుంట స్వర్ణ గ్రామాలను సందర్శించి సిబ్బందితో ఏకీకృత కుటుంబ సర్వే, పి4 బంగారు కుటుంబాలు, సిటిజెన్ ఈకెవైసి మొదలగు సర్వేలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ పరిధి లోని ప్రజలకు ఐవిఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన కల్పించి, పాంప్లెట్ లు పంచి, ఇంటి పన్నులు వసూలు చేయడంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఓ లు భారతి, చంద్రకళ,రవిబాబు, విఆర్వో నాయుడు, స్వర్ణ గ్రామం సిబ్బంది డిప స్వర్ణ లత,ఈ ఏ సురేష్, వి ఓ ఏ మోనిక, మనోజ పాల్గొన్నారు.

# నేడు ముత్యాలమ్మ ఆలయానికి భూమి పూజ

**బల్లికురవ, మార్చి 7, ప్రభాతవార్త**
మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో ఆదివారం వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ చేయనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలియజేసింది. 9.30గంటలకు భూమి పూజ కార్యక్రమాలు ప్రారంభమవుతున్నాయి. గ్రామస్తుల సహకారంతో రూ.20లక్షల అంచనా వ్యయంతో ఈ ఆలయ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు వివరించారు.

# శుభ కార్యక్రమానికి హాజరైన కరణం



**బల్లికురవ, మార్చి 7, ప్రభాతవార్త**
కొండమంజులూరు గ్రామంలోబొప్పూడి కిషోర్ బాబు,సుజాతల కుమార్తె సుప్రజ,సురేంద్రల వివాహం శనివారంరాత్రి జరగనుంది. ఈ సందర్భంగా కాబోయే నూతన వధువు సుప్రజని చీరాల వైకాపా ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు ఆశీర్వదించి, వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక నేతలు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**లింగసముద్రం, మార్చి 7, ప్రభాతవార్త**
మండలంలోని జంపాలవారిపాలెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధాదేవి అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృవందన యోజన పథకం గురించి గర్భవతులకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, టీచర్ నాగలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్లు పి.శ్రీదేవి, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సింహవాహనంపై విహరించిన శ్రీవారు



**కొనకనమిట్ల, మార్చి 7, ప్రభాతవార్త**
మండలంలోని గార్లదిన్నె పంచాయతీ వెలుగొండలో అలివేలు మంగా సమేత లక్ష్మీ శ్రీ వెంకటేశ్వరస్వామి( శ్రీవారు) బ్రహ్మోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం రాత్రి ప్రత్యేక అలంకరణలో ఉత్సవమూర్తులు సింహ వాహనంపై వెలుగొండ మాడ వీధుల్లో విహరించారు. అర్చకులు నంద్యాల ప్రసాదాచార్యులు, పవన్‌కుమార్‌వర్మ, భార్గవరమణాచార్యులు ఆధ్వర్యంలో తొలుత మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరెడ్డి,ఉత్సవ కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డిల పర్యవేక్షణలో మధ్యాహ్నం ఈ ఉత్సవంలో తొలుత ఉభయ దాతలు మర్రి నాగార్జున, స్వప్న దంపతులు హోమాలు నిర్వహించారు.

# గంగాభవానీ ఆలయ హుండీ ఆదాయం రూ.5,59,275



**తాళ్లూరు,మార్చి 7,ప్రభాతవార్త**
జిల్లాలోప్రఖ్యాతిగాంచిసోమవరప్పాడు పరిధి గుంటిగంగలో కొలువుదీరిన గంగాభవానీ అమ్మవారి ఆలయానికి హుండీ కానుకలను దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ జి.అనంతనారాయణ సమక్షంలో లెక్కించారు. గత ఏడాది సెప్టెంబర్ 12 నుంచి శనివారం వరకు 175 రోజులపాటు భక్తులు వేసిన కానుకలను లెక్కించగా రూ.5,59,275లు ఆదాయం సమకూరింది. ఈఓ. నర్రా నారాయణరెడ్డి, ఆర్ ఏకాటూరి ప్రసాద్,పూజారులు పి.విజయలక్ష్మి, మెట్టెల బాలరాజు,సేవా మహిళలు,పాల్గొన్నారు.

# నూరు శాతం ఇంటిపన్ను వసూలు చేయాలి



**తాళ్లూరు,మార్చి 7,ప్రభాతవార్త**
గృహాలు, పరిశ్రమల నుంచి నూరు శాతం పన్నులు వసూలు చేయాలని ఎంపీడీఓ పి. అజిత పేర్కొన్నారు. శనివారం తూర్పు గంగవరం స్వర్ణ గ్రామ కార్యాలయాని ఆమె తనిఖీచేశారు. హాజరు, రికార్డులాను పరిశీలించారు. నూరుశాతం పన్నులు వసూళ్ల చేయాలన్నారు. ప్రభుత్వం చేపడు తున్న సర్వేలను కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామ సిబ్బంది బ్రహ్మయ్య, గంగా భవాని, కళ్యాణి,కాటంరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పనే లక్ష్యం

## - రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి








**సింగరాయకొండ, మార్చి 7, ప్రభాతవార్త**
పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. శనివారం సింగరాయకొండలోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఐఐటీ–నీట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటుతో ఏర్పాటు చేసిన ఆధునాతన మెకనైజ్డ్ కిచెన్‌ను పరిశీలించారు. ఇందులో రూ.9 లక్షల విలువైన పరికరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటి నిర్వహణపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 14 బెంచ్‌మార్క్ అంబేద్కర్ గురుకులాల్లో రూ.1.39 కోట్లతో ఆధునిక వంట పరికరాలతో మెకనైజ్డ్ కిచెన్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులకు పరిశుభ్రమైన,నాణ్యమైన పోషకాహారం అందిస్తున్నామని చెప్పారు. పేద విద్యార్థుల సంక్షేమంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైనన్ని నిధులు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్‌వీబీ రాజేష్,ప్రిన్సి పాల్ రమాదేవి,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి స్వామి

**సింగరాయకొండ :** మండల కేంద్రంలోని బాలాజీ నగర్ సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ పనులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి శనివారం పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని క్యాంటీన్‌ను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం కందుకూరు రోడ్డులో కారు స్టాండ్ వద్ద చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను కూడా పరిశీలించారు. పనులు నాణ్యతగా, సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం. బ్రహ్మయ్య,సీఐ హాజ రత్తయ్య,నాయకులు శీలం సుబ్రహ్మణ్యం, షేక్ సందని బాషా, సుదర్శి చంటి పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ అంబటి శివకిరణ్ మృతి బాధాకరం

## - మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**సింగరాయకొండ, మార్చి 7, ప్రభాతవార్త**
యువ జర్నలిస్ట్ అంబటి శివకిరణ్ మృతి బాధాకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మండలంలోని పాకల గ్రామానికి చెందిన శివకిరణ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి స్వామి శనివారం ఆయన స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శివకిరణ్ కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శివకిరణ్ మృతదేహానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, మిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకుడు నాదెండ్ల సూర్యప్రకాశరావు మృతి చెందిన నేపథ్యంలో ఆయన పార్థివ దేహానికి కూడా మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందంజ

**సింగరాయకొండ, మార్చి 7, ప్రభాతవార్త**
మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఒంగోలు ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అయేషా బేగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాడిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఉద్యోగం, కుటుంబ వ్యవహారాల్లో సమన్వయం పాటిస్తూ విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. సాంఘిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మహిళల పాత్రగణనీయంగా పెరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్ జనార్ధన్‌రావు, ఎన్‌ఫోర్స్ మెంట్ సీఐనరహరి, సీఐరామారావు, సింగరాయకొండ సీఐ శివకుమారి, చీమకుర్తి సీఐ సుకన్య, ఎస్ఐ గీతతో పాటు డీసీ, ఏసీ, ఈఎస్ కార్యాలయాల మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ పెంపుదల ఉపసంహరించుకోవాలి

## - డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య డిమాండ్

**దర్శి, మార్చి 7, ప్రభాతవార్త**
వంట గ్యాస్ సిలిండర్‌కి రూ.60లు వాణిజ్య సిలిండర్‌కి రూ.115లు కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ తీవ్రంగాఖండిస్తుంది. ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ దాడి రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ధరల పెంపుదల ప్రజలపై శరఘాతంగా మారిందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య అన్నారు. ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. ఆ భారాన్ని నేడు ప్రజలపై నెట్టడం ఘోరం. ఇప్పటికే నిత్యవసర వస్తు ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంట గ్యాస్ ధర పెంపు పెద్ద దెబ్బ. అలాగే ఉపాధి కోసం తోపుడు బళ్ళు ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో పొట్ట గడుపుకుంటున్న చిన్న చిన్న వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుంది. అన్ని విధాల ప్రజా జీవనానికి నష్టం కలిగించే గ్యాస్ పెంపుదలని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.




# పేద విద్యార్థులకు అందని ద్రాక్ష ఆర్ టి ఈ ఉచిత అడ్మిషన్లు

## - పేద విద్యార్థులపై ప్రభుత్వ కపట ప్రేమ ... ఆర్‌టీఈ అడ్మిషన్లలో గందరగోళం....

## - ఉచిత అడ్మిషన్లపై హోమ్.వెబ్‌లో స్కూల్‌లు కనిపించవు...

## - బకాయిలు చెల్లించకపోవడంతో వెబ్ ఆప్షన్లు కనిపించడం లేదంటున్న స్కూల్ యాజమాన్యాలు...

**మార్కాపురం, మార్చి 7,ప్రభాతవార్త**
జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్ టి ఈ 12(1)ది చట్టం ప్రకారం అర్హులైన పేద విద్యార్థులకు ఉచిత అడ్మిషన్ల కోసం మార్చి 10లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకోవాలని జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ దాసరి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్ టి ఈ 12(1)ది చట్టం ప్రకారం ప్రభుత్వం పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు ఒకటో తరగతిలో ఉచితంగా అడ్మిషన్ అవకాశాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. 2026–27 విద్యా సంవత్సరానికి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఉచితంగా కేటాయించనున్నట్లు వివరించారు. ఆసక్తి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ నివాస ప్రాంతానికి సమీపంలోని ప్రైవేట్ పాఠశాలలను ఎంపిక చేసుకుని ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల మార్చి 10వ తేదీలోగా గ్రామ సచివాలయాలు లేదా మండల విద్యా వనరుల కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే వెబ్‌సైట్‌లో విద్యార్థుల ఆధార్ మరియు ప్రాథమిక వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఉచిత ప్రవేశాలకు సంబంధించిన వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18004258599 ను సంప్రదించాలని సూచించారు. మార్చి 25న మొదటి విడత లాటరీ విధానంలో ప్రభుత్వం సీట్ల కేటాయింపును చేపడుతుందని వెల్లడించారు. అయితే క్షేత్రస్థాయిలో వెబ్ ఆప్షన్లలో పాఠశాలల పేర్లుకనిపించకపోవడం గందరగోళానికి దారి తీస్తోంది. దీనిపై స్కూల్ యాజమాన్యాలను సంప్రదించగా గత నాల్గు సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యార్థుల ఫీజులు అందలేదని, అలాగే 'తల్లికి వందనం' ద్వారా వచ్చిన మొత్తాన్ని కూడా ఫీజులుగా చెల్లించడం జరగలేదని పేర్కొన్నారు. బకాయిలు చెల్లించకుండా బిల్లులు రాకపోవడంతో పాఠశాలలను నిర్వహించడం కష్టంగా మారిందని వారు వాపోయారు. మరోవైపు ప్రభుత్వం




మాత్రం నమోదు ప్రక్రియను మార్చి 10తో ముగియనున్నట్లు ప్రకటించడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ ఆప్షన్లు లేకుండా ఎలా నమోదు చేసుకోవాలనే సందిగ్ధంలో ఉన్నామని వారు చెబుతున్నారు.

7_7.qxd 3/8/2026 12:20 AM Page 1



## విద్యార్థుల సంక్షేమమే తనకు ముఖ్యం.. నిర్లక్ష్యం సహించను

### - ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంటు అపరిశుభ్రతపై గూడూరి ఎరిక్షన్‌బాబు ఆగ్రహం

**పెద్దదోర్నాల, మార్చి 7, ప్రభాతవార్త**





విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోనని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు స్పష్టం చేశారు. శనివారం దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ నాగేశ్వరరావుతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. ముఖ్యంగా ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించి అక్కడ అపరిశుభ్రత పరిస్థితులు కనిపించడంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను పిలిచి ఇలాంటి పరిస్థితులు మళ్లీ కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు తాగుతున్న నీరు శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆర్వో ప్లాంట్ ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాంట్‌ను సకాలంలో శుభ్రపరిచి నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు పి.ప్రసన్నతాంజలి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ నాగేశ్వరరావుతో పాటు అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా తాగునీటి నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని తెలిపారు. విద్యార్థుల సంక్షేమమే తనకు అత్యంత ముఖ్యమని, ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు విద్యార్థులకు సక్రమంగా అందకపోతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు సూచించారు. పాఠశాల ఆవరణలో ఇబ్బడిముబ్బడిగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని విద్యార్థులు టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎరిక్షన్‌బాబు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సై ఎస్.వెంకట రమణయ్యకు సూచించారు. గూడూరి ఎరిక్షన్‌బాబుతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ నాగేశ్వరరావు, ఎంపీడీవో టీఎల్ ప్రసూనాదేవి, ఎంఈఓ మస్తాన్ నాయక్, పాఠశాల హెడ్ మాస్టార్ పి.ప్రసన్నతాంజలి, పంచాయతీ అభివృద్ధి అధికారి నలగాటి శివ కోటేశ్వరరవు, జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మోహన్ మురళి, టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు, మాజీ కన్వీనర్ ఏరువా మల్లిఖార్జునరెడ్డి, బట్టు సుధాకర్‌రెడ్డి, ఇరికసాని దేవయ్య, జడి లక్ష్మయ్య, సుబ్బారెడ్డి, గుండారెడ్డి వెంగళరెడ్డి, షేక్ మౌలాలి, చెంచయ్య, పాఠశాల సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**యర్రగొండపాలెం, మార్చి 7, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన దేవకుమార్‌ని తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. అందరు కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అందరం కలిసి సమాజంలోని శాంతి భద్రతలకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు రాష్ట్ర మైనార్టీ విభాగపు నాయకులు షేక్ జిలాని, తెలుగుదేశం పార్టీ రైతు విభాగపు నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు తదితరులు కలిశారు.

## ఓపెన్ ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మార్కాపురం జిల్లా పరిశీలకురాలు



**యర్రగొండపాలెం, మార్చి 7, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఓపెన్ స్కూల్ సొసైటీ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలుమార్చి 2వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓపెన్ ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని శనివారం మార్కాపురం జిల్లా ఓపెన్ ఇంటర్ పరిశీలకురాలు గీత ఆకస్మిక తనిఖీ చేశారు. 7వ తేదీన ఎకనామిక్స్, కెమిస్ట్రీ, పరీక్ష కావడం స్క్వాడ్ తో కలిసి జిల్లా పరిశీలకురాలు రావడంతో విద్యార్థులు భయాందోళనకు లోనయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓపెన్ ఇంటర్ సెంటర్‌లో 100 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థులు చూసిరాతకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాస్ చేయిస్తామని కొన్ని స్కూళ్ళు విద్యార్థుల నుంచి నగదు వసూళ్ల చేసినట్లు వస్తున్న పుకార్లను కొట్టి పారేశారు.లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు గైకొంటామని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివిపరీక్షలు రాయాలని సూచించారు. జిల్లా పరిశీలకురాలితో పాటు ఎంఈఓ ఆంజనేయులు ఉన్నారు.

### యుఎఫ్‌ఎస్ సర్వే స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్

**సంతనూతలపాడు, మార్చి 7, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలంమైనంపాడు, మంగమూరు, సంతనూతలపాడు గ్రామాల్లో జరుగుతున్న యూఎఫ్‌ఎస్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం నాడు డిప్యూటీ ఎంపీడీవో(జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్) పి.రవికుమార్ పరిశీలించారు.ఇప్పటి వరకు ఆయా గ్రామాల్లో సచివాలయం సిబ్బంది 986 ఇళ్లను సర్వే చేసినట్లు గుర్తించారు. ప్రజలు సర్వే బృందానికి సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లారీ ఢీకొని సెక్యూరిటీ గార్డు పీరయ్య మృతి

**సంతనూతలపాడు, మార్చి 7, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట పరిధిలోని పాలకేంద్రం సమీపంలో గల మినో ఫామ్ ఫ్యాక్టరీ వద్ద లారీ ఢీకొని అందులో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డు వేల్పులూరి బాల పీరయ్య(52) మృతి చెందారు. మినో ఫామ్ ఫ్యాక్టరీ నందు కెమికల్స్ వగైరా సరుకును లారీలో నుండి దింపి సదరు లారీ రివర్స్ చేస్తూ ఉండగా ఫ్యాక్టరీ గోడ పక్కన నుంచొని లెఫ్ట్ రైట్ చెబుతున్న సెక్యూరిటీ గార్డ్ వి.బాల పీరయ్యను ఢీకొట్టింది. ముఖ్యంగా ఫ్యాక్టరీ గోడను లారీ గుద్దుకుని తదుపరి సెక్యూరిటీ గార్డ్ పీరయ్యను ఒత్తుకుని తీవ్ర గాయాలకు లోనయ్యాడు. తీవ్ర గాయాలైన పీరయ్యను హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గంలో మృతి చెందారు. ఒంగోలు తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ హరిబాబు దీనిపై కేసు నమోదు చేశారు. మృతి చెందిన పీరయ్య పేర్నమిట్ట పరిధిలోని పీర్లమాన్యంలో నివాసముంటున్నారు.

## శనివారం ఆదాయం రూ.6.7 లక్షలు

**కందుకూరు మార్చి 7, ప్రభాతవార్త**



కందుకూరు నియోజకవర్గంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా స్వామివారికి రూ.6,72,052 లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు.భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.11,050లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.22,400లు,వివాహాలు వలన రూ.5వేలు,,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.22,025లు,వాహనపూజల వలనరూ.3,340లు,ప్రత్యేకదర్శనం వలన రూ.2,01,900 లు,స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.600లు,రూముల అద్దెలు రూ.23,860లు,కవర్లు అమ్మకం వలన రూ.7,000లు,అన్నదానం నిమిత్తం రూ.1,66,232లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,08,645లు, చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ ఏసీ కె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది భక్తుల దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

## లక్ష్మీపురం గ్రామంలో 97 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**సంతనూతలపాడు, మార్చి 7, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో శనివారం నాడు మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో రీ సర్వే తదుపరి 97 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీపురం వీఆర్వో ఎం.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. రీ సర్వే తదుపరి తప్పులు లేకుండా రెవెన్యూ రికార్డులు ప్రకారం ఫీల్డ్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ నారాయణరెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులకు ఇది అన్ని విధాల ఎంతగానో ఉపయోగపడనున్నట్లు తహసీల్దార్ నారాయణరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. దీన్ని రైతులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాల చేయూతనందిస్తున్నట్లు మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో మెరుగైన అభివృద్ధి, సంక్షేమం ముందంజలో ఉన్నట్లు శ్రీనివాసరావు వెల్లడించారు. మీ భూమి మీ హక్కు కు సంబంధించి ప్రభుత్వం రైతులకు నూతనంగా అందిస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలను సద్వినియోగపరుచుకోవాలని శ్రీనివాసరావు ఈ సందర్భంగా రైతాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కార్యదర్శి పాతూరి రాంబాబు,టీడీపీ నాయకులు దావులూరి అనిల్ కుమార్, కల్లూరి శేషయ్య, గోగినేని సుబ్బయ్య, వలేటి తిరుపతిస్వామి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## వ్యాన్ - మోటార్ బైక్ ఢీ

### - మోటారు సైకిలిస్టు అక్కడికక్కడే మృతి



**పెద్దదోర్నాల, మార్చి 7, ప్రభాతవార్త**

దోర్నాల మండలం చిన్న గుడిపాడు వద్ద కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన వ్యాన్ ఎదురుగా వచ్చిన మోటారు బైక్‌ను ఢీకొట్టడంతో మోటారు సైకిలిస్టు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన జరిగింది.ఈ సంఘటనలో మండలంలోని బీఎంసీ కాలనీకి చెందిన చెంచు గిరిజనుడు దాసరి అంకన్న అక్కడిక్కడే మృతి చెందాడు. వివరాల ప్రకారం బీఎంసీ కాలనీకి చెందిన దాసరి అంకన్న మోటారు సైకిల్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన మినీ వ్యాన్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అంకన్న దోర్నాల్లో పనులు ముగించుకుని తన నివాసమైన భ్రమరాంబ చెంచు కాలనీకి వెళ్తుండగా మార్గమధ్యంలో చిన్నగుడిపాడు వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అతి వేగంగా వచ్చిన వ్యాను మోటారు బైక్‌ను ఢీ కొట్టడంతో పాటు చెట్టు కూడా ఢీ కొంది. దీంతో వ్యాన్‌లోని బెలూన్స్ ఓపెన్ కావడంతో వ్యాన్లోని వారు సుక్షితంగా బయట పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనతో భ్రమరాంబ చెంచు కాలనీలో విషాద చాయలు అలుముకున్నాయి. కుమారుడి మృతి వార్త తెలుసుకున్న ఘటనా స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది. తన కుమారుడు ఒక లేడనే వేదనతో దిక్కులు పిక్కటిల్లెల ఆమె అరణ్యరోధన చేయడం అక్కడ ఉన్న వారిని కదిలించింది. ఈ ఘటనపై ఎస్సై ఎస్.వెంకట రమణయ్య కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. యర్రగొండపాలెం సీఐ కే.అజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు.

### శ్రీరంగనాయక స్వామి ఆలయంలో ఘనంగా శనివారం ప్రత్యేక పూజలు

**రాచర్ల, మార్చి 7, ప్రభాతవార్త**



మండలంలోని జేపీ చెరువు అటవీ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు.ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు సందర్భంగా భక్తులకు అవసరమైన వసతులు ఆలయ కార్యనిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య, ఆలయ చైర్మన్ సిద్ధం నరసింహులు కల్పించారు. ఈ సందర్భంగా ఆలయంలోని పలు అన్నదాన సత్రాలలో భక్తులకు అన్నదాన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పాలకమండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్

### - 36 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

**మార్కాపురం, మార్చి 7,ప్రభాతవార్త**



మార్కాపురంలోని జార్జ్ ఫార్మసీ కళాశాలలో శనివారం ప్రముఖ ఔషధ సంస్థ విర్కో బయోటెక్, హైదరాబాద్ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 126మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 36మంది జార్జ్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు క్వాలిటీ కంట్రోల్ (క్యూ సి) మరియు క్వాలిటీ అష్యూరెన్స్ (క్యూ ఏ) విభాగాలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా డి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం వల్లే ఇలాంటి మంచి అవకాశాలుసాధ్యమవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రముఖ ఔషధ సంస్థలతో కలిసి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కళాశాల కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. కళాశాల డైరెక్టర్ డా అదిములపు సతీష్ మాట్లాడుతూ జార్జ్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభతో పరిశ్రమల్లో మంచి స్థానం సంపాదించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఫార్మసీ విద్యను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అందించడం ద్వారా విద్యార్థులను మంచి ఉద్యోగాలకు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఆఫ్ అకాడెమిక్స్ డా వై సునీత, సిఓఈ డా కె అశోక్ బాబు, ఐక్యూఏసి ఇన్‌చార్జ్ ఎస్‌డి ముజీబ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె ప్రశాంత్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.

### పిల్లలు ఎప్పుడూ ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలి : డైరెక్టర్ పి.సింధూజ

### - మార్కాపురం కమలా హై స్కూల్‌లో ఫాంటసీ ఫియెస్టా ఫన్ ఫేర్

**మార్కాపురం, మార్చి 7,ప్రభాతవార్త**



మార్కాపురంలోని కమలా హై స్కూల్‌లో చిన్నారుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఫాంటసీ ఫియెస్టా ఫన్ ఫేర్ కార్యక్రమం శనివారం ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరిగింది. నర్సరీ నుండి 4వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఈ వినోద కార్యక్రమం పిల్లలకు మరపురాని అనుభూతిని అందించింది. ఈ ఫన్ ఫేర్‌లో పిల్లల కోసం బౌన్సీ,ట్రైన్ రైడ్,బాల్‌పూల్ వంటి ఆకర్షణీయమైన రైడ్స్‌తో పాటు వివిధ రకాల సరదా ఆటలు, ఛాలెంజ్‌లు, సంగీతం, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు ఎంతో ఆనందంగా గడిపారు. పాఠశాల ప్రాంగణం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది.పిల్లల ఉల్లాసాన్ని చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పి భువన సింధుజ మాట్లాడుతూ పిల్లలు మెరుగైన విద్యాభ్యాసం కోసం ఎప్పుడూ ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండేందుకు ఇటువంటి వినోదాత్మక కార్యక్రమాలు అవసరమని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ డా స్వరూప్ రంజన్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని చెప్పారు. చదువుతో పాటు ఆటలు, వినోదం కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసినందుకు పాఠశాల కరస్పాండెంట్ పి పవన్ కుమార్ అభినందనలు తెలిపారు.

### జెడ్‌పిహెచ్‌ఎస్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం

### - పలువురి శుభాకాంక్షలు

**త్రిపురాంతకం, మార్చి 7,ప్రభాతావార్త**



త్రిపురాంతకం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవ సన్మాన సభను ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసరావు అధ్యక్షతన పలువరు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా నిర్వహించడం జరిగింది. వాస్తవానికి మార్చి 8న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం కాగా, 8మార్చి ఆదివారం సెలవు వచ్చిన కారణం చేత ఒకరోజు ముందుగానే ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభలో మహిళా ఉపాధ్యాయులందరినీ దుశ్శాలవతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్‌టియు త్రిపురాంతకం తరపున ప్రతి ఒక్క మహిళ ఉపాధ్యాయునికి అంతర్జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంకు గుర్తుగా కలమును అధ్యక్షులు ఎం జాన్ సామ్యూల్ మరియు మహిళ ఉపాధ్యక్షురాలైన ఎం నయోమి మేడం చేతుల మీదగా అందజేయడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఏడుకొండలు, మహిళ కార్యదర్శి ఎం రోజి మేడం మరియు హైస్కూల్లోని మిగతా ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### విజువలైజేషన్ టూల్స్‌పై పట్టు సాధిస్తే కార్పొరేట్ రంగంలో అద్భుతమైన అవకాశాలు

### - కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.కృష్ణారెడ్డి



**మార్కాపురం టౌన్, మార్చి 7, ప్రభాతవార్త**

సంక్లిష్టమైన డేటాను గ్రాఫ్‌లు, చార్ట్‌ల రూపంలో చూపగలిగే విజువలైజేషన్ టూల్స్‌పై పట్టు సాధిస్తే కార్పొరేట్ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉంటాయని కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్) లో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపిఎస్ఎస్‌డిసి) మరియు శిల్పా ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నిర్వహిస్తున్న 5 రోజుల విజువలైజేషన్ టూల్స్ వర్క్‌షాప్‌లో భాగంగా శనివారం జరిగిన వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాచార ప్రపంచంలో డేటాను విశ్లేషించడం ఎంత ముఖ్యమో, దానిని అర్థమయ్యేలా ప్రదర్శించడం (విజువలైజేషన్) అంతకంటే ముఖ్యమన్నారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థులను ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో ఇండస్ట్రీకి సిద్ధం చేస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్, ఈసిఈ విభాగాధిపతి డా. ఏ.రంగనాయకులు మాట్లాడుతూ డేటా అనలిటిక్స్ రంగంలో విజువలైజేషన్ అనేది ఒక శక్తివంతమైన ఆయుధమన్నారు. ఇండస్ట్రీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ శిక్షణ విద్యార్థుల కెరీర్‌కు బలమైన పునాది వేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. సిఎస్‌ఈ విభాగాధిపతి జె.వి. అనిల్ మాట్లాడుతూ కేవలం కోడింగ్ మాత్రమే కాదు, డేటాను అందంగా, స్పష్టంగా ప్రజెంట్ చేయడం కూడా ఒక కళ అన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు రియల్ టైమ్ డ్యాష్‌బోర్డ్స్ రూపొందించే విధానాన్ని నేర్చుకుంటారన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి కోఆర్డినేటర్ ఎం. రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించి, వారిని ఉపాధికి అర్హులుగా మార్చేందుకు ఏపిఎస్ఎస్‌డిసి నిరంతరం కృషి చేస్తోందన్నారు. విజువలైజేషన్ టూల్స్‌లో శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులకు గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతుందన్నారు. శిక్షకుడు జి. నితీష్ కుమార్ మాట్లాడుతూ డేటా సైన్స్ ప్రక్రియలో విజువలైజేషన్ చివరి మరియు అతి ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. ఈ 5 రోజులలో విద్యార్థులు స్వయంగా లైవ్ ప్రాజెక్ట్స్ చేస్తూ, డేటాను ఇన్ఫర్మేషన్‌గా ఎలా మార్చాలో ప్రాక్టికల్‌గా తెలుసుకుంటారన్నారు.

### మహిళల అభివృద్ధి సమాజ పురోగతికి కీలకం - ఎంఈఓ శార్వాణి

**మార్కాపురం టౌన్, మార్చి 7, ప్రభాతవార్త**



మార్కాపురం సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మార్కాపురం మండల విద్యాశాఖ అధికారిణి శార్వాణి పేర్కొన్నారు.మార్కాపురం పట్టణంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా ఏకల్ గ్రామోత్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల నైపుణ్యాలు, జీవనోపాధి అవకాశాలపై మహిళలతో చర్చించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం, నాయకత్వం వంటి అనేక రంగాలలో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధికి విశేషంగా దోహదపడుతున్నారని తెలిపారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. మహిళల సాధికారతకు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు గౌరవం, సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి, కోఆర్డినేటర్ సుబ్బు శ్రీధర్, ట్రైనర్లు హారతి, సుజాతతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంకుల సహకారం

**సింగరాయకొండ, మార్చి 8, ప్రభాతవార్త**



మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని ఏపీ గ్రామీణ బ్యాంక్ సింగరాయకొండ శాఖ మేనేజర్ ఎస్. విక్రమ్ తేజ తెలిపారు. స్థానిక ఏపీ గ్రామీణ బ్యాంక్ ప్రధానశాఖలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు, సన్నెబోయిన రమాదేవి, ఎం.భాగ్యలక్ష్మి,ఎస్.కె. రసూల్ బీ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికాభివృద్ధిలో ముందుకు రావాలని సూచించారు.ఈ సందర్భంగా విక్రమ్ తేజ మాట్లాడుతూ మహిళల సాధికారతకు బ్యాంకు ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇప్పటివరకు రూ.60 కోట్లకు పైగా మహిళలకు రుణాలు అందజేసినట్లు చెప్పారు. బ్యాంకు ఖాతాదారులు కోటపాటి నారాయణ, కుమ్మరి వెంకటేశ్వర్లు, శాఖ సిబ్బంది, వెలుగు సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**రాచర్ల, మార్చి 7, ప్రభాతవార్త**

విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని మేడంవారి పల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన పందనబోయిన చిన్న పుల్లయ్య (55) అను రైతు పొలంలో మొక్కజొన్న పంటకి నీళ్లు పెట్టేందుకు మోటర్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రాచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వెనుకబడిన ప్రాంతాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలి

### - జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు

**మార్కాపురం, మార్చి 7 ప్రభాతవార్త**



వెనుకబడిన ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు తెలిపారు. శనివారం మార్కాపురం కలెక్టరేట్‌లో కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎర్రగొండపాలెం మండలానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ అమలు చేస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కింద మార్కాపురం జిల్లాలోని ఎర్రగొండపాలెం మండలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, పోషణ, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు వంటి రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ అధికారి సుదాన్షు సింగ్ ఎర్రగొండపాలెం మండలంలో నిర్వహించిన పర్యటనకు సంబంధించిన నివేదికను జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు. ఈ పర్యటనలో మండలంలోని విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వెటర్నరీ ఆసుపత్రులను పరిశీలించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ ఇన్‌చార్జి పీడీ పద్మావతి, ఎర్రగొండపాలెం ఎంపీడీవో బి శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్ప్రింగ్‌బోర్డ్ స్కూల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**గిద్దలూరు, మార్చి 7, ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని స్ప్రింగ్‌బోర్డ్ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల కోసం పలు వినోదాత్మక ఆటలు మరియు పోటీలు నిర్వహించగా,అందులో పాల్గొన్న మహిళలు ఎంతో ఆనందంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల్లో విజేతలైన మహిళలకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేసింది. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు పాఠశాల నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ డా జెవి నారాయణ మాట్లాడుతూ మహిళలు కుటుంబం మరియు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.వారి కృషిని గౌరవించేందుకు మహిళా దినోత్సవాన్ని ప్రత్యేకంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ మణి చైతన్య మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాదు సమాజ అభివృద్ధికి కూడా మూల స్తంభాలు. ప్రతి విజయవంతమైన కుటుంబం వెనుక ఒక మహిళ యొక్క త్యాగం, ప్రేమ, సహనం ఉంటాయి. మహిళలు విద్య, సేవా భావం మరియు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది. మా పాఠశాలలో మహిళా తల్లిదండ్రుల భాగస్వామ్యం మాకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాడి శ్వేత, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కంభంలో కార్డెన్ సెర్చ్

**కంభం, మార్చి 7 ప్రభాతవార్త**



కంభం మండలం కందులాపురం పంచాయతీ పరిధిలోని పూసల బజారులో శనివారం తెల్లవారుజామున కంభం సిఐ మల్లికార్జున ఆధ్వర్యంలో కంభం, బేస్తవారి పేట పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించారు. సరైన డాక్యుమెంట్లు, నెంబర్ ప్లేట్లు లేనటువంటి ద్విచక్ర వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వజ్ర ప్రహార్ ఆపరేషన్ క్రింద పలు గృహాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

8_8.qxd 3/8/2026 12:22 AM Page 1



# దివ్యాంగుడిపై వివక్షత

## - తహసీల్దార్ జయలక్ష్మీపై చర్యలు తీసుకోవాలి

## - వికలాంగుల హక్కుల వేదిక డిమాండ్



**కనిగిరి, మార్చి 7, ప్రభాతవార్త**

కనిగిరి తహసీల్దార్ నర్రా జయలక్ష్మీ దివ్యాంగుడిపై విక్షత చూపటంతో కుల సంఘం నాయకులు ఆగ్రహం చేస్తున్నారు. కనిగిరికి చెందిన దివ్యాంగుడు తిరుపతి వద్ద సెల్‌ఫోన్‌ను లాక్కొని కనిగిరి పోలీసు స్టేషన్‌లో గంటపాటు నిర్బంధంలో ఉంచిన ఘటనపై వికలాంగుల హక్కుల వేదిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు దూళిపాళ్ల మల్లిఖార్జునరావు, వివిధ ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి, అలాగే తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ వివిధ ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వరరావుల, మార్కాపురం జేసీ పులి శ్రీనివాసులు తెలపటంతో పాటు కనిగిరి ఆర్డీవో కార్యాలయం పరిపాలన అధికారి బాలాజీకి వినతిపత్రం అందజేశారు. దివ్యాంగుడు తిరుపతి పట్ల తహసీల్దార్ నర్రా జయలక్ష్మీ అనుచితంగా వ్యవహారించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని వికలాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం తహసీల్దార్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దివ్యాంగుల పట్ల ఇలాంటి వివక్షతాత్మక ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల వేదిక ప్రతినిధులు, వికలాంగుల హక్కుల వేదిక కనిగిరి నియోజకవర్గం కార్యదర్శి వేముల మైనర్ బాబు, వికలాంగుల హక్కుల వేదిక మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీరామలక్ష్మీ, బాధిత దివ్యాంగుడు తిరుపతి డిమాండ్ చేశారు.

## బాలికలకు రుచికరంగా నాణ్యంగా మధ్యాహ్న భోజనం అందాలి

### - ఉన్నత పాఠశాలలో భోజనాన్ని పరిశీలించిన చైర్మన్ అబ్దుల్ గఫార్





**కనిగిరి, మార్చి 7, ప్రభాతవార్త**

కనిగిరి బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీలించిన ఆయన విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న భోజనం కొంత మేర సంతృప్తికరంగా ఉన్నప్పటికి, మరింత రుచికరంగా, నాణ్యంగా తయారు చేసి అందిస్తే విద్యార్థులు కడుపునిండా తిని ఆరోగ్యంగా ఉండి చదువులో రాణిస్తారని అన్నారు. మధ్యాహ్న భోజనం మంచి గుర్తింపు పొందేలా శ్రద్ధతో తయారు చేయాలని సూచించారు. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన శుభ్రతతో తయారైన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలువ విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

### - కంచర్లవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సత్కారం



**కనిగిరి, మార్చి 7, ప్రభాతవార్త**

కనిగిరి మండలం కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చి8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళాఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు. బాలికలు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.మహిళా ఉపాధ్యాయులు పి.అనిత,బబ్బు శైలజారాణి,కె.అనురాధ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వాటిని ధైర్యంగా అధిగమించినప్పుడే నిజమైన మహిళా సాధికారిత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఫైల్స్ పంపిణీ

### - దిరిశవంచ జడ్పీ ఉన్నత పాఠశాలలో దాతలను సన్మానించిన ఉపాధ్యాయులు





**కనిగిరి, మార్చి 7, ప్రభాతవార్త**

కనిగిరి మండలం దిరిశవంచ గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 41 మంది పదోతరగతి విద్యార్థులకు కనిగిరికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్యులు కొప్పరపు పరమేశ్వర, కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు చెన్న కోమలి దేవి, గొనుగుంట లావణ్య, విద్యార్థులకు శనివారం ఫైల్స్ పంపిణీ చేశారు. విద్యార్థులకు తమకు ఎంతో విలువైన ఒరిజినల్ సర్టిఫికెట్లను భద్రంగా దాచిపెట్టుకునేందుకు ఈ ఫైల్స్ ఉపయోగపడతాయని దాతలుతెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయినులు దాతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కష్టపడి చదివితే జీవితంలో మంచి అవకాశాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాచవరం వార్డు కమిటీ నియామక పత్రాలు దద్దాల నారాయణ యాదవ్‌కు అందజేత



**కనిగిరి, మార్చి 7, ప్రభాతవార్త**

కనిగిరి స్థానిక వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాచవరం పార్టీ నాయకులు శనివారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి వార్డు కమిటీ నియామక పత్రాలను అందజేశారు. మాచవరం ప్రాంతానికి సంబంధించిన 6వ వార్డు కమిటీ నిర్మాణాన్ని పూర్తి చేసిన అనంతరం ఆ పత్రాలను వార్డు అధ్యక్షులు సూరసాని చిన్న కాశిరెడ్డి, బావట్ల కొండలరావు, భీమలదిన్నె రమేష్, కసుల బాల గురవయ్యలు ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాచవరం వార్డు నాయకులను అభినందించి పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కొనకనమిట్ల, మార్చి 7, ప్రభాతవార్త**

వద్దిమడుగు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ప్రధానోపాధ్యాయులు తాళ్లూరి నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు ప్రసూనాదేవి, పద్మజ, నందిని, భార్గవిలను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంఈఓ-1 వాంగే పదీప్ పాల్గొని మహిళా ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుప్రసాదరావు, మల్లయ్యలు పాల్గొని మహిళా శక్తి గురించి వివరించారు.

# యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః

### - వ్యవసాయపరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి



**దర్శి, మార్చి 7, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8వ తేదీన జరుపుకుంటాము. మహిళల విజయాలను, వారి గొప్పతనాన్ని వేడుక చేసుకుంటాము. మహిళల సమాజ నిర్మాణంలో సగభాగం మహిళలకు ప్రాముఖ్యత, మహిళా సాధికారిత అంటే మహిళలకు స్వేచ్ఛ సమానత్వం, నిర్ణయం తీసుకునే హక్కు ఇవ్వడం విద్య, ఆర్థిక స్వాతంత్రం మహిళలకు అత్యంత అవసరం. మహిళలు చదువుకుంటే ఒక వరమే కాదు దేశమే అభివృద్ధి చెందుతుంది. సమానత్వం, గౌరవం అనేవి మహిళలకు ఇవ్వవలసిన ప్రాముఖ్యమైన అంశాలు నేడు మహిళలు అంతరిక్షం నుండి రక్షణ రంగం వరకు ప్రతి రంగంలోనూ అద్భుతాలు సృష్టిస్తున్నారు. కానీ ఇంకా చాలా మంది మహిళలు హింస వివక్ష, అసమానతలను ఎదుర్కొంటున్నారు. మనమందరం కలిసి మహిళలపై జరిగే దాడులను అరికట్టాలి అంటే కాకుండా మహిళలకు బాల బాలికలకు స్వచ్ఛమైన సమాజాన్ని అందించాలి. ప్రపంచంలో ప్రతి దానికి ప్రత్యామ్నాయం ఉంటుంది. అమ్మ, భార్యకు తప్ప ఒకరు బిల్డ్స్ యువర్ లైఫ్ అయితే ఇంకొకరు షీ లీడ్స్ యువర్ లైఫ్ అందుకే అమ్మ భారం కాకూడదు, భార్య అంటే బానిస కాకూడదు. మహిళా అంటే కార్యేష/ దాసి కరనేశు మంత్రి భోజియేషు మాత ఓర్పు నేర్పు ఓదార్పు ఔదార్యం సమానం చూపించే మాతృమూర్తి అమృతమూర్తి మహిళ. ఒకటి బాలికలకు యవ్వన యువతులకు, మహిళలకు తగిన సమయంలో వివిధ అంశాలపై అవగాహన కల్పించుట మనలో బలంగా నాటుకు పోయి లింగ వివక్ష పురుష పక్షపాత వైఖరిని ప్రశ్నించుట మహిళల విజయాలను జరుపుకొనుట. రెండవదిగా మహిళలకు, మూడవదిగా మహిళలు బాలికల మనో వికాసం కొరకు విరాళాలు వనరులు మౌలిక సదుపాయలు దృశ్య మాన్యత న్యాయవాదం విద్య శిక్షణ మొదలగు వాటికి మార్గదర్శకం చూపించాలి. నాల్గవదిగా గివ్ టు గేమ్ మహిళలకు గౌరవం ఇవ్వండి విరాళాలు ఇవ్వండి జ్ఞానం ఇవ్వండి న్యాయం చేయండి, వనరులు ఇవ్వండి రక్షణ ఇవ్వండి సమాన వేతనం ఇవ్వండి శిక్షణ ఇవ్వండి భద్రత ఇవ్వండి, అవకాశాలను ఇవ్వండి, ఆదర్శాలను ఇవ్వండి, వర్క్ షాపులు నిర్వహించండి సమయం ఇవ్వండి బడ్జెట్ ఇవ్వండి ఈ ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే మార్చి ఎనిమిదవ తేదీన జరుపుకుంటాం అనేది ప్రపంచ వ్యాప్తంగా నిజంగా సమ్మిళితమైన వైవిద్యమైన, విభిన్నమైన ప్రభావాన్ని చూపించేవిగా మారాలి.

## శ్రీమహంకాళి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, మార్చి 7, ప్రభాతవార్త**

నరసరావుపేట మండలం ఇస్సప్పాలెం గ్రామంలో శనివారం ఆర్యవైశ్య యువజన సంఘం ఆహ్వానం మేరకు శ్రీ మహంకాళి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలతో కలిసి పొంగళ్లు వండించి నైవేద్యం పెట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. ఈ కార్యక్రమంలో మహిళలు ఉన్నారు.

## రామచంద్రపురం గ్రామంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుక



**దర్శి,మార్చి 7, ప్రభాతవార్త**

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా దర్శి మండలం రామచంద్రాపురం గ్రామ ఎంపీఈపీ స్కూల్లో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి కడియాల లలిత్‌సాగర్ ఆదేశాలతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి దర్శి మండల ఎపీడీవో కల్పన దర్శి మండల ఐసీడీఎస్ సీడీపీవో పరిమళా డాక్టర్ సురేఖ ఉపాధ్యాయురాలు నఫీ ఉన్నిసియా, పంచాయతీ కార్యదర్శి హరిత, స్కూల్ హెడ్‌మాస్టర్ కోటేశ్వరరావు, గ్రూపు లీడర్లు కోటేశ్వరమ్మ,సైదాసాని, నారాయణ, కృష్ణ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో, ఎండీఓ, డాక్టర్, సచివాలయ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

## ఉమెన్ ఇన్ మెంటల్ హెల్త్ ఎక్సలెన్స్ అవార్డును సాధించిన డాక్టర్ హరిచందన సందిరెడ్డి



**అద్దంకి, మార్చి 7,ప్రభాతవార్త**

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా గ్లోబల్ ఐకాన్ ఆఫ్ ఇండియా వారి గ్లోబల్ వుమెన్ ఇన్ మెంటల్ హెల్త్ ఎక్సలెన్స్ 2026 అవార్డు అద్దంకి పట్టణం కాకానిపాలెం నకు చెందిన సందిరెడ్డి హరిచందన కు దక్కింది. "ఉమెన్ ఇన్ మెంటల్ హెల్త్ ఎక్సలెన్స్" (మానసిక ఆరోగ్యరంగంలో అత్యుత్తమ సేవలు) విభాగంలో గుర్తించి హరిచందనకు ఈ గౌరవాన్ని అందించారు.డాక్టర్ హరిచందన సందిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ లోని అద్దంకి పట్టణం కాకానిపాలెం నకు చెందిన నిబద్ధత కలిగిన సైకాలజిస్ట్, మానసిక ఆరోగ్య కౌన్సిలర్.గత ఐదేళ్లకు పైగా హైదరాబాదులో మానసిక ఆరోగ్య రంగంలో ఆమె విశేషమైన సేవలందిస్తున్నారు. డాక్టర్ హరిచందన అద్దంకి పట్టణంలోని కాకానిపాలెంనకు చెందిన సందిరెడ్డి సుధీర్ నాయుడు భార్య,పిడిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ సందిరెడ్డి రమేష్ కోడలు కావడం విశేషం.

## వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ లలిత్‌సాగర్



**దర్శి, మార్చి 7, ప్రభాతవార్త**

దర్శి పట్టణంలోని పోకా వెంకటేశ్వర్లు- శారదల కుమార్తె వెంకట అనూష వివాహ వేడుకలో టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షులు చిన్న, టీడీపీ నాయకులు రెడ్డిమాసు రాఘవులు, పఠాన్ సుభాని, శోభారాణి, కల్లూరి సుబ్బు తదితరులు ఉన్నారు.

### పుట్టంరాజు బుల్లెయ్య - రామలక్ష్మమ్మల

## విశిష్ట కళాపురస్కారానికి ఎంపికైన ఆలకుంట



**అద్దంకి ,మార్చి 7,ప్రభాతవార్త**

అద్దంకికి చెందిన ప్రముఖ రంగస్థల నటుడు, సుబ్బిశెట్టి పాత్రధారణతో అఖిలాంధ్రదేశానికి ప్రసిద్ధి చెందిన ఆలకుంట శ్రీనివాసరావుకి ఈ నెల 15వ తేదీన అద్దంకిలోని పుట్టంరాజు కళాక్షేత్రంలో పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మల విశిష్ట కళా పురస్కారం" ప్రదానం చేయనున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు సాహిత్య, సాంస్కృతిక, కళారంగాలకు విశిష్ట సేవలందించిన ప్రతిభావంతులను గుర్తించి ఈ పురస్కారం అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాహితీకౌముది గౌరవాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ, కార్యదర్శి కె.వి. పోలిరెడ్డి, కోశాధికారి చుండూరి మురళీసుధాకర్,డి.వి.యం సత్యనారాయణ, డా.యు.దేవపాలన, చప్పిడివీరయ్య, కడియం పాపారావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, మలాది శ్రీనివాసరావు, కొండకావూరికుమార్, యు.రాజశేఖర్, కూరపాటి రామకోటేశ్వరరావు తదితరులు పురస్కారం అందుకోబోతున్న ఆలకుంట శ్రీనివాసరావుని అభినందించారు.

## టిఆర్ఆర్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు




**కందుకూరు మార్చి 7, ప్రభాతవార్త**

కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ కళాశాలలో చదివిన అనేక మంది మహిళలు అత్యున్నత స్థానాల్లో రాణిస్తున్నారన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు నందు పనిచేస్తున్న ప్రొఫెసర్ గాలి మాధవి లత, చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన నిర్మించడంలో 17 సంవత్సరాల పాటు శ్రమించారన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుకూరు మునిసిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలన్నారు. మహిళాసాధికారత వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్ పి.రాజగోపాల్ బాబుడాక్టర్ కె.వి. పద్మావతికొమ్మనబోయిన సుజాత వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు, డాక్టర్ ఎన్.వి.శ్రీహరి తదితరులు ఆయా రంగాలలో నిష్ణాతులైన మహిళల జీవితాలు స్ఫూర్తిదాయకమని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే తయారు చేయబడిన బొమ్మలను, హస్తకళాకృతులను ఎగ్జిబిషన్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ శ్రీ కొర్రపాటి అనూష,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు తిలకించారు. ఈ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సాధికారత విభాగానికి షేక్ షానాజ్ బేగం మహిళా సాధికారత విభాగమని పేరు పెట్టడం జరిగింది. కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా సేవలందించినషేక్ షానాజ్ బేగం 2025 ఆగస్టులో స్వర్గస్తులైనారు. స్వర్గీయ షేక్ షానాజ్ బేగంచేసిన సేవలను పురస్కరించుకుని వారి గౌరవార్థం మహిళా సాధికారత విభాగానికి వారి పేరు పెట్టడం జరిగింది.

# నేడు రామలింగేశ్వర స్వామి తిరుణాళ్ళ



**బల్లికురవ ,మార్చి 7 ,ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో వేంచేసి ఉన్న రామలింగేశ్వర స్వామి 31వ వార్షికోత్సవ తిరునాళ మహోత్సవం ఆదివారం నిర్వహించనున్నారు. ఉదయం 6 గంటలకు గణపతి పూజతో ప్రారంభమయ్యే మహోత్సవం, 8.30 గంటలకు ప్రత్యేక అభిషేకాలు, ఉదయం 9 గంటలకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ప్రారంభమవుతుందన్నారు.రాత్రి 9 గంటలకు ప్రత్యేక విద్యుత్‌ప్రభ ఏర్పాటు, కోలాట ప్రదర్శన కార్యక్రమాలు కొనసాగుతాయని అభివృద్ధి కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## నేడు శ్రీలక్ష్మీనరసింహస్వామికి కళ్యాణం మహోత్సవం

**అద్దంకి , మార్చి 7, ప్రభాతవార్త**

సింగరకొండపై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఆదివారం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారి కల్యాణం జరుగునని ఆలయా అధికారి తెలిపారు.ఈ కళ్యాణంలో పాల్గొనదలచిన దంపతులు దేవస్థాన వద్దకు 9.30గంటలకు చేరుకొని,కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు తీర్థప్రసాదాలు అందజేయబడునని పేర్కొన్నారు.

## గంజాయిని పారద్రోలుదాం, డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడుదాం

### - ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### - యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలి

### - ఆపరేషన్ వజ్రప్రహార్ నిరంతర ప్రక్రియ - దర్శి డి.ఎస్.పి. బి.లక్ష్మీనారాయణ










**అద్దంకి, మార్చి 7, ప్రభాతవార్త**

ఆపరేషన్ వజ్ర ప్రహార్‌లో భాగంగా శనివారం ఉదయం ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు దర్శి డి.ఎస్.పి,బి. లక్ష్మీనారాయణ తన సిబ్బందితో కలిసి మండలంలోని మేదరమెట్ల గ్రామంలో తనిఖీలు చేపట్టారు. అద్దంకి టౌన్ సిఐ సుబ్బరాజు, రూరల్ సీఐ మల్లికార్జున రావు, సబ్ డివిజన్ పరిధిలోని ఆరుగురు ఎస్సైలు, 44 మంది పోలీస్ సిబ్బంది పోలీస్ జాగిలాలతోపాటు తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా గంజాయి ఇతర మాదకద్రవ్యాల నిల్వ క్రయవిక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి దుకాణాలు,గృహాలు,ఇతర ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.ఈ తనిఖీలలో సరియగు ధృవపత్రాలు,నెంబరు ప్లేట్లు లేని లేని నలభై మోటార్ సైకిల్‌ను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం గంజాయి,డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో స్థానిక ప్రజలతో కలిసి గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో గ్రామంలోని యువత వ్యాపారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గంజాయిని పారద్రోలుదాం,డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడుదాం అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ఆపరేషన్ వజ్రప్రహార్ నిర్వహించి తనిఖీలు చేపట్టమన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి దారిలో పయనిస్తూ విద్య పై దృష్టి సారించాలన్నారు.అలా కాక చెడు సహవాసాలు చేసి దురలవాట్లకు పాల్పడి మాదకద్రవ్యాలకు బానిసలై తప్పుదారికి మళ్ళితే వారి వ్యక్తిగత జీవితం ఒడిదుడుకుల పాలవటమే కాకుండా కుటుంబాలు కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంతేకాక వారి కుటుంబం దెబ్బ తినడమే కాకుండా అనారోగ్యాల పాలవుతారు అన్నారు.కనుక మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి ప్రవర్తనను అలవర్చు కొని ప్రగతి మార్గంలో ప్రయాణిస్తేవారు అభివృద్ధి చెందడమే కాకుండా, కుటుంబాన్ని,నమ్ముకున్న వారిని కూడా అభివృద్ధి పదంలో పయనించేలా చేస్తారన్నారు. మాదక ద్రవ్యాలను పూర్తిగా అరికట్టే టందుకు ఆపరేషన్ వజ్రప్రహార్ క్రింద ఇలాంటి ప్రత్యేక చర్యలు తనిఖీలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ వజ్రప్రహార్ ప్రధాన లక్ష్మని తెలియజేశారు.గ్రామస్తులు తమ పరిసర ప్రాంతాలలో గంజాయి గాని ఇతర మాదకద్రవ్యాల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వారు ఏపి ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం తెలియజేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని కూడా హామీ ఇచ్చారు. ఈ వజ్రప్రహార్ తనిఖీలలోమేదరమెట్ల ఎస్సై షేక్ మొహమ్మద్ రఫీ,కొరిసపాడు ఎస్సై సురేష్ బాబు లతోపాటు పలువురు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరకొండ దేవస్థానానికి సందర్శించిన ఎంపి వైవి ప్రత్యేక పూజలు









**అద్దంకి , మార్చి 7, ప్రభాతవార్త**

రాజ్యసభ సభ్యులు వైసిపి సీనియర్ నాయకులు వైవి సుబ్బారెడ్డి కుటుంబసమేతంగా శనివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయం వద్ద ఆలయ ఎసి తిమ్మానాయుడు, వేదపండితులు, స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద పూజలు అనంతరం గర్భాలయంలో స్వామివారిని దర్శించు కుని పూజలు నిర్వహించారు. వైవి సుబ్బారెడ్డి వెంట సతీమణి, ఆయన సోదరులు వైవి భద్రారెడ్డి, హనుమారెడ్డితోపాటు స్థానిక నేతలు వున్నారు. వీరికి పూజలు అనంతరం ఆలయంలో స్వామివారి శ్వేతవస్త్రంతో సత్కరించి,స్వామి వారి మెమొంటోను ఆలయ ఈఓ తిమ్మానాయుడు అందజేశారు. వేదపండితులు, పూజారులు, ఆశీర్వచనాలతో కూడిన తీర్థ ప్రసాదాలను వైవి సుబ్బారెడ్డికి ఆయన కుటుంబసభ్యులకు అందజేశారు.

## పాలేగార్ వారసత్వ పింఛన్ ఇప్పించండి



**పుల్లలచెరువు, మార్చి 7, ప్రభాతవార్త**

పాలేగార్ వ్యవస్థ రద్దు సమయంలో ప్రభుత్వం కల్పించిన వారసత్వ పెన్షన్ తనకు మంజూరు చేయాలని కొర్లకుంట జానకిరఘు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఆయన సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1801 సంవత్సరంలో బ్రిటీష్ ప్రభుత్వం పాలేగార్ వ్యవస్థను రద్దు చేసి, పాలేగార్ కుటుంబాల వద్ద ఉన్న భూములను స్వాధీనం చేసుకుని వారికి వారసత్వంగా పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు. ఆ నిర్ణయం ప్రకారం కొర్లకుంట కుటుంబానికి కూడా పెన్షన్ మంజూరు చేయబడిందన్నారు. ఈ క్రమంలో కొర్లకుంట సత్యనారాయణరావు పీపీఓ నెం.1246 ద్వారా నెలకు రూ.881 పెన్షన్ అందుకుంటూ 1995 ఆగష్టు 4 వరకు పొందారని వివరించారు. ఆయన మరణించిన అనంతరం ఆయన కుమారుడు వీర రాఘవరావు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికి, అనంతరం ఆయన కూడా మరణించారని తెలిపారు. తదనంతరం వారి పెద్ద కుమారుడు ఆయన కొర్లకుంట జానకిరఘు వారసత్వ హక్కు ప్రకారం తనకు పాలేగార్ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై 2005 సంవత్సరం నుంచి సంబంధిత అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికి ఇప్పటి వరకు సమస్యకు పరిష్కారం లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన దరఖాస్తు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉండగా అక్కడి నుంచి సీసీఎల్ఏకు పంపగా కొన్ని సూచనలు వచ్చాయని పేర్కొన్నారు. ఆ సూచనల మేరకు పుల్లలచెరువు తహసీల్దార్‌గా, మార్కాపురం ఆర్డీవో కార్యాలయాల నుంచి అవసరమైన వివరాలు సేకరించి మళ్లీ కలెక్టర్ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. అయితే తన ఫైల్‌ను మార్కాపురం జిల్లా కార్యాలయానికి పంపినట్లు అధికారులు తెలిపారని, దీనిపై త్వరితగతిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. బీఎస్ఓ 73(6)(1) ప్రకారం జిల్లా కలెక్టర్ తగిన నిర్ణయం తీసుకుని తనకు వారసత్వ పాలేగర్ పెన్షన్ మంజూరు చేయాలని జానకిరఘు విజ్ఞప్తి చేశారు.

## విజయవాడ బస్టాండ్ నుంచి భవాని ఐలాండ్‌కు రోప్ వే ప్రాజెక్ట్

### పిపిపి పద్ధతిలో నిర్మించేందుకు ఎజిఐసిఎల్ టెండర్లు

**రాజంపేట, మార్చి 7 ప్రభాతవార్త:** విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో మూడు రోజులపాటు జరుగుతున్న కుంభాభిషేకం నేపథ్యంలో భక్తులకు, పర్యాటకులకు శుభవార్త.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కాలంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని భావిస్తున్న విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, భవాని ఐలాండ్ రోప్ వే ప్రాజెక్టుకును పిపిపి పద్ధతిలో నిర్మించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం ఏపీ గ్రోత్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఎజిఐసిఎల్) సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) రూపొందించేందుకు టెండర్లను పిలిచింది. విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ నుంచి భవాని ఐలాండ్ కు కనకదుర్గమ్మ ఆలయాన్ని కలుపుతూ నిర్మిస్తారు. అలాగే పున్నమి ఘాట్ వరకు ఈ రోప్ వే ప్రాజెక్టు చేపడతారు. సుమారు అయిదు కిలోమీటర్ల దూరం రోప్ వే నిర్మించేందుకు ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ ప్రారంభించింది. డిపిఆర్ రూపొందించేందుకు ఆర్ఎఫ్పి టెండర్లు జారీ అయ్యాయి. ఈ టెండర్లో పాల్గొనేందుకు ఈనెల 14 చివరి గడువుగా నిర్ణయించారు. ఈనెల 18న ఈ టెండర్లకు సంబంధించి టెక్నికల్ బిడ్ ను ఓపెన్ చేసి ఖరారు చేస్తారు.

## తిరుమలలో కేక్ కట్ చేయరాదని తెలియదు

### - తనూజ తప్పిదం ఏమీ లేదంటూ దువ్వాడ వివరణ

**తిరుమల,మార్చి 7 ప్రభాతవార్తప్రతినిధి :** తిరుమల పుణ్యక్షేత్రంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోరాదని, కేకకట్ చేయడం నిషేధమని మాకు తెలియదని, ఎగ్‌లెస్ కేక్ కట్‌చేశామని వైసిపి ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ వివరణ ఇచ్చారు. ఇందులో తనూజ ప్రమేయం ఏమీ లేదని,, మాధునే ఎగ్‌లెస్ కేక్ కట్‌చేసిందని తెలిపారు. తిరుమలలో పుట్టినరోజు జరుపుకుని కేక్‌కట్ చేయడం వివాదాస్పదంగా మారడం, సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్ కావడంతో టిటిడి అధికారులు పోలీసు కేసు నమోదు చేయించిన విషయం విదితమే. దీనిపై సామాజిక మాధ్యమంలో దువ్వాడ శ్రీనివాస్ కూడా వివరణ ఇచ్చారు. తిరుమలక్షేత్రంలో దివ్వెల మాధురి, తనూజ కేక్ కట్ చేయడం తప్పిదమైతే మాపై చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. అంతేగాక ఈ ఘటనలో తనూజ ప్రమేయం లేదని కూడా వివరణ ఇచ్చారు. ఆలయ నియమాలకు వ్యతిరేకంగా ఇలాంటి చర్యలు చేయడం సరికాదని విమర్శలు వెల్లువెత్తాయి.

## విజయవాడ ప్రభుత్వాస్పత్రి ఎదుట సిపిఎం ధర్నా

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వాసుపత్రులను మెరుగుపరచాలని కోరుతూ శనివారం సిపిఎం విజయవాడ పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ ప్రభుత్వాసుపత్రి వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ విజయవాడ ప్రభుత్వ అస్పత్రిలో వెంటిలేటర్స్ 135 ఉండగా 42 మాత్రమే పని చేస్తున్నాయని తెలిపారు. సెంట్రల్ ఆక్సిజన్ లీకేజీ, ఆపరేషన్ థియేటర్, ఐసియులలో ఎసి లు లేవు అని, ఉన్న చోట్ల ఎసి లు పనిచేయడం లేదు అని వెల్లడించారు. అత్యవసర టెక్నీషియన్ల కొరత ఉందని చెప్పారు. ఎఫ్ఎన్ఒ, ఎంఎన్ఒ లు 80 మంది అవసరం ఉండగా చాలా కొద్దిమంది మాత్రమే ఉన్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మూడేళ్ల చిన్నారి పట్ల టీచర్ దాష్టీకం

**విజయవాడ, మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** మూడేళ్ళ చిన్నారి పట్ల ఓ టీచర్ దాష్టీకంగా వ్యవహరించింది.పసితనం కుడా చూడకుండా యాసిడ్ పోసింది. ఆ పై అదో ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. విజయవాడ విద్యాధరపురంలో దారుణం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్ళితే విద్యాధరపురంలో మూడేళ్ళ బాలికను ఆమె తల్లిదండ్రులు ప్లే స్కూల్ తరహా పాఠశాలకు పంపిస్తున్నారు.ఈ క్రమంలో ఉదయం స్కూల్ టీచర్ ఫోన్ చేసి మీబాత్‌రూంలో పడిపోయిందని బాలిక తల్లికి చెప్పింది.ఆమె హుటాహుటిన అక్కడికి చేరుకునే లోపలే బాలికను .ఆస్పత్రిలో చేర్పించారు.అక్కడి వెళ్ళిన తరువాత వాస్తవం వెలుగులోకి వచ్చింది. దాంతో బాలిక తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంపై తిరగబడగా వైద్య ఖర్చు చెల్లించి తప్పుకున్నారు.అయితే బాలిక కోలుకోవాలంటే అవి సరిపోవు.దాంతో తల్లిదండ్రులు యాజమాన్యాన్ని నిలదీయడంతో టీచరదే బాధ్యతని వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు.



## ఇసిజి పరీక్షలకు ప్రత్యేక గది

### - మెరుగైన వైద్యసేవలందించాలి

### - తిరుమల అశ్వినీలో జెఇఒ డాక్టర్ శరత్

**తిరుమల,మార్చి 7 ప్రభాతవార్తప్రతినిధి :** శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న యాత్రికులకు, స్థానికులకు, టిటిడి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలందించే దిశగా అశ్వినీ ఆస్పత్రి వైద్యులు కృషి చేయాలని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ సూచించారు. ఆసుపత్రిలో ఇసిజి పరీక్షలు చేయించుకునే రోగుల కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిఎన్‌సి టేల్‌గేట్ వద్ద భక్తుల కోసం ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. రోగుల నమోదు వివరాలను కేస్ షీట్‌లో వ్యాధి నిర్ధారణను స్పష్టంగా నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.శనివారం ఉదయం తిరుమలలోని టిటిడి అశ్వినీ ఆస్పత్రిని జెఇఒ డాక్టర్ ఎ.శరత్ తనిఖీ చేశారు.అశ్విని ఆసుపత్రిలో వైద్యసేవలు, డిస్పెన్సరీల్లో సేవలను ఆయన తనిఖీ చేశారు. వైద్య సేవల నిర్వహణ, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను భక్తులకు స్పష్టంగా తెలియజేసేలా తగిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రక్తదానానికి సంబంధించిన వివరాలను ఒపి నమోదు రిజిస్టర్‌లో కాకుండా ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని వైద్యులకు సూచించారు. భక్తులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు పిఎసి 5 ఉచిత డిస్పెన్సరీలో ఒక వైద్యుడిని నియమించాలని డాక్టర్ శరత్ ఆదేశించారు. సిఎంఒ డాక్టర్ కుసుమ కుమారి, అశ్విని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి, అధి కారులు, వైద్యులు పాల్గొన్నారు.

## విద్యతోనే కీలక సమయాల్లో సాహసోపేత నిర్ణయాలు

### - గౌరవ డాక్టరేట్ అందుకున్న శాస్త్రవేత్త శశికళ సిన్హా



**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** మహిళ జీవితంలో విద్య ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని, విద్య వల్లే తాను ప్రపంచాన్ని విస్తృతంగా చూడగలిగానని డిఆర్‌డిఒ విశ్రాంత శాస్త్రవేత్త శశికళ సిన్హా తెలిపారు. జీవితంలో కీలక సమయాల్లో ధైర్యంగా నిర్ణయాలు తీసుకునే శక్తి లభించిందని అభిప్రాయం వెల్లడించారు. తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవంలో గౌరవడాక్టరేట్ అందుకున్న ఆమె మాట్లాడారు. ఇంటి వద్ద పిల్లలకు విలువలు నేర్పే తల్లిగా, తరగతి గదుల్లో భవిష్యత్తును నిర్మించే ఉపాధ్యాయురాలిగా, సమాజపు అంచనాలను దాటుకుని పెద్ద కలలు కనడానికి ధైర్యం ఉండాలని అన్నారు. ఈ అంశంలో మహిళలు ఇంకా సవాళ్లను ఎదుర్కొంటున్నారని, మహిళలు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరచాలని ఆమె తెలిపారు. ప్రపంచంలో ఇంకా మహిళలపై వివక్ష కొనసాగుతోందని, అనేక సందర్భాల్లో మహిళలు పురుషుల కంటే రెండింతలు కష్టపడాల్సి వస్తుందని ఆమె అన్నారు. అయినప్పటికీ ప్రతి మహిళ పుట్టుకతోనే ఆలోచించే, కలలు కనే, సృష్టించే నాయకత్వం వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. పట్టుదలతో ముందుకు సాగి తన లక్ష్యాలను సాధించగలిగానని ఆమె విశ్వాసం వెలిబుచ్చారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు తమకు తాము లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి తనకు అన్ని తెలుసు అని అనుకునే క్షణం నుంచే తన అభివృద్ధి ఆగిపోతుందని, నేర్చుకోవడం అలవాటుగా మారాలన్నారు. పుస్తకాలలో నేర్చుకోలేని అనేక విషయాలను జీవితం నేర్పుతుందని సిన్హా తెలిపారు. క్యాంపస్‌ను విడిచిపోతున్న విద్యార్థులు కేవలం ఒక సర్టిఫికెట్ మాత్రమే కాకుండా విలువలు, అనుభవాలు, సంబంధాలు , బాధ్యతలను కూడా తీసుకెళ్తున్నారని ఆమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మూడోరోజు సునీల్ నాయక్ విచారణ

### విచారించిన ఎస్పీ దామోదర్ బృందం

### ముందే సిద్ధం చేసిన ప్రశ్నావళితో 7 గంటలపాటు విచారణ

### కేసుకు సంబంధించి ముఖ్య సమాచారం రాబట్టే ప్రయత్నం

**గుంటూరు మార్చి 7 ప్రభాత వార్త ప్రతినిధి :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రఘురామ కృష్ణం రాజు దాఖలు చేసిన కస్టోడియల్ టార్చర్ కేసులో మూడోరోజు విచారణకు ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ హాజరయ్యారు. గుంటూరు సీసీఎస్ పోలీసు స్టేషన్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దర్యాప్తు అధికారి దామోదర్ నేతృత్వంలోని పోలీసు బృందం విచారణ చేపట్టారు. ముందే సిద్ధం చేసిన ప్రశ్నావళితో సునీల్ నుండి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు. గత రెండు రోజులగా రఘురామ పై కేసు నమోదు, బిహార్ క్యాడర్ నుంచి ఏపీకి డిప్యుటేషన్ కు రావడం పై ఎవరు సహకరించారు , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి బీహార్ కు ఎందుకు వెళ్లారు వంటి ప్రశ్నలు సంధించిన పోలీసులు మూడో రోజు రఘురామ ను గుంటూరు సిఐడి కార్యాలయానికి తీసుకువచ్చిన రాత్రి ఏమైంది, అనధికార వ్యక్తులను లోపలికి ఎలా అనుమతించారు వంటి ప్రశ్నలు వేసినట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. అయితే సిట్ బృందం అడిగే ప్రశ్నలకు ఆయన పొడి పొడిగా సమాధానాలు ఇస్తున్నట్లు సమాచారం. సునీల్ ను ఈ నెల 9 వ తేదీ వరకు హై కోర్టు ఆదేశాల మేరకు విచారించనున్నారు. సునీల్ విచారణ తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

## చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారంపై డిసిఎం పవన్ హర్షం

**విజయవాడ.మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఫిల్మ్ అవార్డులను(2025) ప్రకటించింది. ఈ అవార్డుల్లో అత్యున్నతమైన ఎన్టీఆర్ జాతీయ పురస్కారం మెగాస్టార్ చిరంజీవి ప్రకటించారు. చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం రావడంపై జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు. చిరంజీవికి అభినందనలు తెలియజేశారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు. అన్నయ్య, అగ్రశ్రేణి కథానాయకులు చిరంజీవికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ప్రకటించడం సంతోషాన్ని కలిగించింది. ఈ సందర్భంగా చిరంజీవికి హృదయపూర్వక అభినందనలు. తెలుగు సినీ పరిశ్రమలో అన్నయ్య చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. పైడి జైరాజ్ అవార్డుకు కమల్ హాసన్, బి.ఎన్. రెడ్డి అవార్డుకు సింగీతం శ్రీనివాస రావు, నాగిరెడ్డిచక్రపాణి అవార్డుకు అశ్వినీ దత్, రఘుపతి వెంకయ్య అవార్డుకు రమేష్ ప్రసాద్, కాంతారావు అవార్డుకు ఆర్. నారాయణమూర్తి, సి. నారాయణరెడ్డి (సినారే) అవార్డుకు సుద్దాల అశోక్ తేజ, అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్ఆర్) అవార్డుకు జయసుధ ఎంపికయ్యారు. వీరందరికీ పవన్ అభినందనలు తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమకు వారు అందించిన సేవలు విలువైనవన్నారు. గద్దర్ పురస్కారాలకు ఎంపికైనవారికీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వం అసెంబ్లీలో కాకి లెక్కలు చెబుతోంది: వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం వాస్తవ విరుద్ధమైన కాకి లెక్కలు చెబుతూ కాలయాపన చేస్తోందని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన ఖిసూపర్ సిక్స్‌ఖి హామీలను అమలు చేయమంటే, కూటమి నేతలు సూపర్ స్కామ్‌లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదిక ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిందని పేర్కొన్నారు.అసెంబ్లీలో అధికార పార్టీ సభ్యులు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం దురదృష్టకరమని, అటు మండలి చైర్మన్‌ను మతం పేరుతో అవమానించడం అత్యంత హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. లడ్డూ ప్రసాదంపై చర్చ జరిగితే తమ తప్పులు బయటపడతాయనే భయంతోనే ప్రభుత్వం విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. తిరుమల పవిత్రతను రాజకీయాల కోసం వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ గురించి అడిగితే మంత్రి లోకేశ్ కేవలం తేదీలు మారుస్తూ యువతను వంచిస్తున్నారని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు.

## వైభవోపేతంగా ప్రసన్న వెంకటేశ్వర స్వామి చక్రస్నానం

### - ముఖ్య అతిథులుగా పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు - ఆధ్యాత్మిక శోభతో పులకించిన కొండ బిట్రగుంట

**బిట్రగుంట (నెల్లూరు), మార్చి 7, ప్రభాతవార్త :** కలియుగ దైవం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి చక్రస్నాన ఉభయం స్వామివారి అనుగ్రహంతోనే సాధ్యమైందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు అన్నారు. కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు శనివారం ఉదయం స్వామివారికి అంగరంగ వైభవంగా స్నపన తిరుమంజనం, చక్రస్నానం జరిగాయి. ముందుగా స్వామి వారి కోనేరు వద్దకు చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు అర్చకులతో కలిసి చక్రతాళ్వారుకు కోనేరులో చక్ర స్నానం చేశారు. గోవింద నామ స్మరణల మధ్య కోనేరు ప్రాంగనం మార్మోగిపోయింది. అనంతరం కొండపై స్వామివార్లను వేమిరెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేదాశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకటేశ్వర స్వామి వార్లకు చక్ర స్నానం మా చేతులమీదుగా నిర్వహించడం అదృష్టమన్నారు. ఇక ప్రతి బ్రహ్మోత్సవాల్లో చక్ర స్నానం ఉభయం తాము నిర్వహిస్తామన్నారు. చోళుల కాలం నాటి కోనేరును బాగు చేసి నిర్మించడం గొప్ప వరమని చెప్పారు. ఇది మాకు స్వామి వారి అనుగ్రహమని చెప్పారు. ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలిమండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, ఈఓ ఆరవ. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లస్కర్లకు రోజువారి వేతనాల పెంపు

**విజయవాడ, మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జలవనరుల శాఖలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న లస్కర్లకు శుభవార్త చెప్పింది. వారి రోజువారీ వేతనాలను గణనీయంగా పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో వారి వేతనం రూ. 350 నుంచి రూ. 550కి పెరగనుంది.లస్కర్లు చాలాకాలంగా తమ వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారి వినతిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, వేతనాల పెంపు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు జలవనరుల శాఖ పరిధిలోని సీఏడీఏ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. పెంచిన వేతనాలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ స్పష్టం చేశారు. ఈ వేతనాల పెంపుతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రోత్సాహం అందించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదేశాలను వెంటనే అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## తప్పుడు లెక్కలు తప్పించి, చంద్రబాబు చేసిందేమీ లేదు : మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు గత 20 నెలల పాలనలో, తప్పుడు లెక్కలు చెప్పడం తప్పించి, చేసిందేమీ లేదని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గణాంకాలు, బడ్జెట్ వివరాలపై పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సభ సాక్షిగా అప్పుల విషయంలో తప్పుడు లెక్కలు చెప్పారని ఆయన ఆరోపించారు. గతేడాది సుమారు రూ. 1.03 లక్షల కోట్ల అప్పు చేసిన ప్రభుత్వం, ఈ ఏడాది రూ. 97 వేల కోట్లు తీసుకుంటామని బడ్జెట్‌లో పేర్కొన్నప్పటికీ, కార్పొరేషన్ల ద్వారా పొందుతున్న రుణాలను మాత్రం దాచిపెడుతోందని విమర్శించారు. కేవలం రెండు నెలల్లోనే రూ. 57 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెప్పడం వాస్తవానికి విరుద్ధమని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండి పడ్డారు. ముఖ్యమంత్రి నివసిస్తున్న కరకట్ట నివాసం యాజమాన్యంపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలని నాని డిమాండ్ చేశారు. అది లింగమనేని రమేష్‌దా? సీఆర్డీయేదా? లేక చంద్రబాబుదా? అన్నది వెల్లడించాలని ప్రశ్నించారు.

## తిరుమల సమాచారం

### ఆధ్యాత్మికనగరంలో హరినామసంకీర్తన



**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం, శ్రీవారు కొలువైన తిరుపతిలో శనివారం ఉదయం పురవీధులు గోవింద నామాలతో మార్మోగుతున్నాయి. తిరుపతి క్షేత్రంలో అడుగడుగునా భక్తి భావం పెంపొందించాలన్న సంకల్పంతో స్థానిక భజన మండలి కళాకారులు,రాయలసీమ రంగస్థలం కళాకారులు శ్రీవారికి ఎంతో ఇష్టమైన శనివారం రోజున నగర సంకీర్తన చేస్తున్నారు. వందమందికి పైగా భజన మండలి కళాకారులు ప్రతి శనివారం ఉదయం ఐదు గంటలకి సాంప్రదాయ దుస్తులు ధరించి, నుదుటిన తిరునామంతో భజనలు చేస్తున్నారు. యాత్రికులేగాక నగరవాసులు ఆధ్యాత్మికభావనతో నామసంకీర్తన చేస్తున్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

### గోవిందుని సన్నిధిలో శ్రీరామనవమి ఆస్థానం



**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంధాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినం తరువాత సరిగ్గా వారంరోజులకు శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఇదే సాంప్రదాయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం పాటిస్తూ 26వతేదీ గురువారం వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 27న శుక్రవారం శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. శ్రీరామనవమిపర్వదినాన హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 26వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది.

## చంద్రబాబు పాపులేషన్ పాలసీ హాస్యాస్పదం : షర్మిల

**విజయవాడ.మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు పాపులేషన్ పాలసీ హాస్యాస్పదమని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జనాభా నియంత్రణ ఎత్తివేత, ఎక్కువ మంది పిల్లలను కనడంపై అసెంబ్లీలో చేసిన ప్రకటన పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల "ఎక్స్" వేదికగా వ్యంగ్యంగా స్పందించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఉన్న బిడ్డలకే దిక్కులేదు... ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనాలా? మీరిచ్చే బోడి 25 వేల కోసం మూడో బిడ్డను కనమంటారా? ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆటోలు తోలుకుంటూ, ట్యాక్సీ డ్రైవర్లుగా బ్రతుకుతున్నారు. రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు కాలేదు. మీరు, జగన్ గారు కలిసి రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు. సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ఉద్యోగుల జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆరోగ్య శ్రీ పథకానికి 3 వేల కోట్లు, ఫీజు రీయింబర్స్ పథకానికి 6 వేల కోట్లు బకాయిలు పెట్టారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారు. మాఫియాలు చేసుకుంటూ, రాష్ట్రాన్ని దోచుకుంటూ... బిడ్డలను కనమని చెబితే ఎలా చంద్రబాబు గారూ?" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

## పేదల ప్రాణాలు నిలుపుతున్న ఎస్వీ ప్రాణదానట్రస్ట్

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి నడుపుతున్న ట్రస్ట్‌లలో ఎస్వీ ప్రాణదానట్రస్ట్ ప్రధానం. ఈ ట్రస్ట్ ద్వారా దాతల విరాళాలతో పేదలప్రాణాలను నిలబెడుతున్న ఈ ప్రాణదాన ట్రస్ట్ టిటిడి నిర్వహిస్తోంది. స్విమ్స్ ఆధ్వర్యంలో ప్రాణదానం ట్రస్ట్ పేద వర్గాల ప్రాణాలకు వరంగా నిలుస్తోంది. రాయలసీమ జిల్లాలలో గుండె, మూత్రపిండాలు, క్యాన్సర్, న్యూరో సంబంధిత ప్రాణాంతక వ్యాధుల బారిన పడిన ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు ఖరీదైన వైద్య చికిత్సలను ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2001 అక్టోబర్ 01న ఈ ట్రస్ట్‌ను ప్రారంభించారు. దీర్ఘకాలిక మూత్రపిండాల వైఫల్యం, హీమోఫిలియా, థలసేమియా, క్యాన్సర్, గుండె జబ్బులు, నాడీ సంబంధిత వ్యాధులు, అటాక్సియా, కొరియా, హెమిబాలిస్మస్, అఫాసియా వంటి న్యూరోలాజికల్ తదితర వ్యాధులతో బాధపడుతున్న పేద రోగులకు ఉపశమనం కలిగేలా ప్రణాళికాబద్ధ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. పేద రోగులకు వైద్య ఖర్చులు, శస్త్రచికిత్సలు, కృత్రిమ అవయవాలు, ఇంప్లాంట్లు, బ్లడ్ బ్యాంక్ లాంటి వైద్య సేవలను ఎలాంటి వివక్ష లేకుండా అందిస్తున్నారు. పేద రోగులకు వైద్య సేవలు అందించేందుకు ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ నుండి వివిధ దశల్లో నిధులను పెంచుతూ వచ్చారు .

దారిద్ర్య రేఖకు దిగువనున్న రోగులను ఎస్వీ ప్రాణదాన ఎంపిక కమిటీ పరిశీలించి ఉచిత చికిత్సకు ఎంపిక చేస్తుంది. సంబంధిత వైద్యుడు ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తారు.

ఆరోగ్య కార్డులు, అధికార రికార్డులు పరిశీలిస్తారు. చికిత్స ఖర్చు అంచనా వేసి ఆమోదం పొందిన తర్వాత వైద్య సేవలు అందిస్తారు. స్విమ్స్ డైరెక్టర్ ద్వారా పంపిన కేసులను డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్ట్ పోర్టల్‌లో తనిఖీ చేసి నమోదు చేస్తారు. అత్యవసర కేసుల్లో తక్షణ ధృవీకరణతో చికిత్స అందిస్తారు.

## మాజీమంత్రి కారుమూరి, కుటుంబ సభ్యుల ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వు - లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కరు స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్, కోడలు వల్లూరు కీర్తి ముందస్తుబెయిల్‌పై తీర్పు రిజర్వు హైకోర్టు రిజర్వు చేసింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ హైకోర్టు చేపట్టింది.మద్యం రవాణాకు సంబంధించిన సబ్ కాంట్రాక్ట్ మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్ కార్యాలయంలో జరిగినట్లు సీఐడీ హైకోర్టుకు తెలిపింది. వచ్చిన లాభాల్లో 85 శాతం సొమ్ము సునీల్, ఆయన భార్య ఖాతాల్లోకి వెళ్లినట్లు న్యాయవాది సిద్ధార్థ అగర్వాల్ న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. సునీల్ భార్య కీర్తి బ్యాంక్ ఖాతాలో రూ.9.4 కోట్లు వచ్చి చేరినట్లు గుర్తించామన్నారు. ఎప్పుడు, ఎంత సొమ్ము వారి ఖాతాలకు చేరిందో ఆధారాలు లభించాయన్నారు. పిటిషనర్లను కస్టడీలోకి తీసుకొని విచారించాల్సి ఉన్నందున ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేయాలని సిట్ కోరింది. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం ఈ నెల 18న నిర్ణయం వెల్లడిస్తామని తెలిపింది. డిపోల నుంచి ప్రభుత్వ దుకాణాలకు మద్యం రవాణా చేసే ప్రధాన కాంట్రాక్ట్‌ను సిగ్మా సంస్థలకు అప్పగించడంలోనే అక్రమాలు చోటు చేసుకున్నాయని న్యాయవాది సిద్ధార్థ అగర్వాల్ వాదనలు వినిపించారు. సిగ్మా సంస్థకు కాంట్రాక్ట్ దక్కేలా నిబంధనలను రూపొందించారని తెలిపారు. సిగ్మా సంస్థ నుంచి వైఎస్సార్సీపీ నేతలు, వారి కుటుంబ సభ్యులు సబ్ కాంట్రాక్ట్ పొందారన్నారు. ఒప్పంద కాలం ఏడాదయితే దానిని మరో రెండేళ్లు పొడిగించుకున్నారు. డిపోల నుంచి దుకాణాలకు మద్యం రవాణా కాంట్రాక్టుల్లో రూ.200 కోట్లకు పైగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు విజిలెన్స్ నివేదిక ఇచ్చిందని గుర్తుచేశారు.సీఐడీ తరఫు న్యాయవాది సిద్ధార్థ అగర్వాల్ హైకోర్టుకు తెలిపారు. బెయిలు కోసం దిగువ కోర్టును ఆశ్రయించకుండా నేరుగా హైకోర్టుకు రావడం సరికాదన్నారు. ముందస్తు బెయిలు పిటిషన్లను కొట్టేయండి అని కోర్టును కోరారు. ఇరువైపు న్యాయవాదుల వాదనలు ముగియడంతో ముందస్తు బెయిలు కోసం వైఎస్సార్సీపీ మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్, కోడలు వల్లూరు కీర్తి దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తీర్పు రిజర్వు అయ్యింది.

## బాలల భద్రత.. సమాజ బాధ్యత!

### కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్




**గుంటూరు మార్చి 7 ప్రభాత వార్త ప్రతినిధి :** బాలల హక్కుల పరిరక్షణ, బాలల పై జరిగే నేరాల నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల భద్రత, చట్టాల అవగాహన పై డా. పెమ్మసాని మాట్లాడుతూ బాల బాలికల పై జరిగే నేరాల విషయంలో అవగాహన పెంచడం అత్యంత అవసరమని తెలిపారు. 2023 సంవత్సర డేటా ప్రకారం దేశవ్యాప్తంగా దాదాపు 1.70 లక్షల కేసులు చిన్నపిల్లలపై నమోదయ్యాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు సగటున 192 కేసులు బాలల పై లైంగిక నేరాలకు సంబంధించినవి నమోదవుతున్నాయని వెల్లడించారు. బాలలపై జరిగే నేరాల్లో 96 శాతం కేసుల్లో నేరస్తులు పిల్లలకు తెలిసిన వ్యక్తులే ఉంటారని చెప్పారు. చాలా సందర్భాల్లో బాధితులు భయం , సామాజిక ఒత్తిడి కారణంగా ఫిర్యాదు చేయరని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా నమోదయ్యే కేసుల్లో కేవలం 3 శాతం మాత్రమే అధికారికంగా రిపోర్ట్ అవుతున్నాయని తెలిపారు. ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 55 శాతం బాల కార్మికులు ఉన్నారని చెప్పారు.బాలలపై జరిగే నేరాలు వారి జీవితంపై దీర్ఘకాలిక మానసిక ప్రభావాలు చూపుతాయని పేర్కొన్నారు. శిక్షలు పడే రేటు కేవలం 32 శాతం మాత్రమే ఉండటం ఆందోళనకరమని తెలిపారు. చైల్డ్ లేబర్ వల్ల పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తును దెబ్బతీస్తుందని తెలిపారు.బాలల పై నేరాలు జరిగినా ఫిర్యాదు చేయకపోవడం కూడా చట్టపరంగా నేరమేనని స్పష్టం చేశారు. స్కూల్ స్థాయిలో యూనివర్సల్ స్క్రీనింగ్, హోమ్ విజిట్స్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని చెప్పారు. పిల్లలు సానుభూతి కోరుకోవడం కాదు, రక్షణ కోరుకుంటున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి , ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ , ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# భవానీ ద్వీపంలో జెట్టీ నిర్మాణంలోనూ నిర్లక్ష్యం: కాగ్ నివేదికలో వెల్లడి

**విజయవాడ మార్చి 07 ప్రభాతవార్త ప్రతినిధి:** జల రవాణాను ప్రోత్సహించే క్రమంలో విజయవాడ భవానీ ద్వీపంలో జెట్టీ నిర్మాణం ప్రాజెక్టు పనులో అవినీతి జరిగినట్లు కాగ్ నివేదిక ఆరోపించింది. వైకాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు ఇవ్వని కారణంగా అప్పటివరకు రూ.4.79 కోట్లతో చేసిన పనులు నిరుపయోగమయ్యాయి. రాష్ట్రంలో తొమ్మిది చోట్ల జట్టీల నిర్మాణానికి సాగరమాల ప్రాజెక్టులో కేంద్రం నిధులు కేటాయించింది. రూ.491.52 కోట్ల అంచనా వ్యయంలో 50శాతం భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2017 లో అంగీకరించింది. ఇందులో భాగంగా భవానీ ద్వీపంలో రూ.21.98 కోట్లతో జెట్టీ నిర్మాణ పనులు ప్రారంభించారు. కేంద్రం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 కోట్లలో మొదటి విడతగా 2017 జూన్‌లో రూ.5 కోట్లు విడుదల చేసింది. వైకాపా ప్రభుత్వం తన వాటా నిధులు ఇవ్వని కారణంగా 2019 డిసెంబరులో పనులు నిలిచిపోయాయని కాగ్ తప్పుపట్టింది.

అప్పటివరకు కేంద్రంఇచ్చిన నిధుల్లో రూ.4.79 కోట్లు ఖర్చు చేశారు. 8 చోట్ల పనులే మొదలు కాలేదు: భవానీ ద్వీపంతోపాటు మరో ఎనిమిది చోట్ల ప్రతి పాదించిన జెట్టీల నిర్మాణ పనులు గత ప్రభుత్వ నిర్వాకంతో మొదలే కాలేదు. వీటి నిర్మాణానికి 50 శాతం నిధులు ఇచ్చేందుకు కేంద్రం సమ్మతించినా తన వాటా నిధులు సమ కూర్చ డంలో వైకాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వదేశ్ దర్శన్ పథకంలో రూ.33.68 కోట్లతో ఎనిమిది చోట్ల చేపట్టిన వివిధ పర్యాటక ప్రాజెక్టులు గత ప్రభుత్వ అసమర్థత కారణంగా నిరుపయోగమై ప్రజాధనం దుర్వినియోగమైంది.

కొత్తకోడూరులో పర్యాటకుల స్వాగత కేంద్రం, రామతీర్థంలో పర్యాటకుల సౌకర్యాల కేంద్రం, ఎస్. యానాంలో స్వాగత కేంద్రం, కాకినాడలోని హౌస్ ఐలాండ్ వద్ద జెట్టీ వీటిలో ఉన్నాయి. 2018-2021 మధ్య చేపట్టిన పనులు 2023 మార్చి నాటికి వాడుకలోకి తీసుకురాని విష యాన్ని కాగ్ గుర్తించింది. నిబంధనల ప్రకారం వీటి నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్ప గించాలి.

స్పందన రానప్పుడు పర్యాట కాభివృద్ధి సంస్థ ఆ బాధ్యతలు తీసుకోవాలి. ప్రస్తుతం కూడా వీటి నిర్వహణ అంతం మాత్రంగానే ఉంది.

# ఉయ్యూరులో విద్యార్థులకు చెప్పుల దండ వేసిన స్కూల్ ప్రిన్సిపాల్

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరులోని ఓ ప్రైవేటు పాఠశాల్లో దారుణం చోటు చేసుకుంది. విద్యార్థులు పాఠశాలకు బూట్లు వేసుకు రాలేదని విద్యార్థులు వేసుకువచ్చిన చెప్పులను దండగా చేసి వారి మెడలో వేసుకోవాలని పాఠశాల యాజమాన్యం వారికి దండన విధించింది. ప్రైవేటు పాఠశాలకు 10 మంది విద్యార్థులు శుక్రవారం బూట్లు వేసుకురాలేదు. దాంతో ఆ విద్యార్థులు క్రమశిక్షణ పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన స్కూల్ యాజమాన్యం విద్యార్థుల మేడలో చెప్పుల దండ వేసి అందరి ముందు అగౌరవపరచి నిలబెట్టారు. విద్యార్థులు ఇంటికి వెళ్లి జరిగిన సంగతిని తల్లిదండ్రులకు చెప్పడంతో పాఠశాల తీరుపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయాన్ని తల్లి దండ్రులు విద్యాశాఖాధికారులు, పోలీసులకు శనివారం సమాచారం అందించారు. దాంతో సదరు పాఠశాలలో చెప్పుల దండ వివాదంపై విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఉయ్యూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి పద్మారాణి స్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ ను విచారిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేస్తున్నామని, పూర్తి వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారికి అందిస్తామని పద్మారాణి ఈ సందర్భంగా తెలిపారు. తమతో పాటు 10 మంది చెప్పులు దండ వేశారని విద్యార్థులు వాపోతున్నారు. దీనిపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై ఉపాధ్యాయులను ప్రశ్నించగా పిల్లలకు క్రమశిక్షణ అలవడాలనే ఉద్దేశంతోనే అలా చేశామని వారు బదులిస్తున్నారు. ఇందులో తప్పేమిటన్నట్లుగా వారు మాట్లాడుతున్నారు, విద్యార్థులకు ఇటువంటి చెప్పుల దండను వేస్తే మా పిల్లలు అవమాన భారంతో ఏమైనా అఘాయిత్యానికి పాల్పడితే ఎవరు బాధ్యత వహిస్తారని స్కూల్‌కు వచ్చిన తల్లిదండ్రులు అధ్యాపకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు బూట్లను ధరించడం లేదని అధ్యాపకులు చెప్పులను దండగా వేశారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని డివైఇవో పద్మారాణి తెలిపారు. స్థానిక ప్రైవేటు పాఠశాలకు వచ్చి విచారణను చేపట్టాం. విచారణ అనంతరం దీనిపై సమగ్ర నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పిసామని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ సైతం విద్యార్డుల మెడలో దండలు వేయడాన్ని తప్పుపడుతున్నారు. ఇది దారుణమైన చర్యగా ఆయన వ్యాఖ్యానించారు. కచ్చితంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు.

# చోరీ కేసులో ముద్దాయిలు అరెస్టు

## - 153 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 63 వేలు నగదు రికవరీ




**నెల్లూరు క్రైమ్, మార్చి 7, ప్రభాతవార్త:** నెల్లూరు నగరం నడిబొడ్డున సంచలనం రేపిన దొంగతనం కేసులో ముద్దాయిలను చిన్న బజారు పోలీసులు అరెస్టు చేసి చోరీ సొత్తును రికవరీ చేయగలిగారు. చోరీ జరిగిన వారం రోజుల లోపల ముద్దాయిలను పట్టుకుని సొత్తును రికవరీ చేయడంతో చిన్న బజారు పోలీసులపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సంఘటనపై శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర ఏఎస్పీ దీక్ష వివరాలను వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు ఆటంబాకు నాగరత్న అనే ఒంటరి మహిళ స్థానిక విఆర్‌సి కూడలి సమీపంలో టిఫిన్ దుకాణం నిర్వహిస్తుంటారు. గత నెల 28వ తేదీ అర్ధరాత్రి ముసుగు ధరించిన ఇద్దరు వ్యక్తులు ఇంటి వెనుక వైపు నుండి లోనికి ప్రవేశించి నాగరత్నమ్మను బెదిరించి, తాళ్లతో కట్టేసి ఇంట్లోని బీరువాలో ఉంచిన 160 గ్రాములు బంగారు ఆభరణాలు, రూ. 1,50,000 నగదు దోచుకుని వెళ్లారు. బాధిత మహిళ ఫిర్యాదుతో చిన్న బజారు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని ఆధారాలు సేకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో, నగర ఏఎస్పి దీక్ష పర్యవేక్షణలో చిన్న బజారు సీఐ చిట్టెం కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం, మట్లపాలెం కు చెందిన తోటకూర రామకృష్ణ రాజు అలియాస్ రాజేష్, బిట్రగుంటకు చెందిన మారుబైన మాల్యాద్రి అలియాస్ మాలి, అలియాస్ బిట్రగుంట బాబాయ్ అనే ఇద్దరు వ్యక్తులు ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నాగరత్న ఒంటరిగా ఉంటుండం, తన వద్ద బంగారు ఆభరణాలు ఉండడాన్ని గమనించిన స్థానికుడైన ఒక వ్యక్తి ముద్దాయిలకు సమాచారం ఇచ్చి దొంగతనానికి ప్రేరేపించినట్లు కూడా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో చోరీచేసిన సొత్తుతో పారిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇద్దరు నిందితులను స్థానిక వెంకటేశ్వరపురం ఫ్లైఓవర్ వంతెన సమీపంలో చిన్న బజారు సీఐ కోటేశ్వరరావు, సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి చోరీచేసిన సొత్తులో 153.4 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 63వేలు నగదు రికవరీ చేశారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన సీఐ కోటేశ్వరరావు, ఎస్సై కిషోర్ బాబు, హెడ్ కానిస్టేబుళ్లు సురేష్ బాబు, నజ్మల్ హుస్సేన్, కానిస్టేబుళ్లు శ్యాంప్రసాద్, సుబ్బారావు, వర్ధన్, షేక్ మొహమ్మద్, హోంగార్డు రామాంజనేయులు, పిసిఆర్ సిబ్బంది శ్రీకాంత్, షేక్ వలీలను ఎస్పీ అజిత వేజెండ్ల, నగర ఏఎస్పి దీక్ష ప్రత్యేకంగా అభినందించారు.

# న్యాయస్థానాల్లో పిపిలదే కీలక పాత్ర

## - బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి - న్యాయసదస్సులో జడ్జి రామగోపాల్



**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయస్థానాల్లో బాధితులకు న్యాయం జరిగేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వారి వాక్ పటిమ చూపించాలని తిరుపతి జిల్లా ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి రామగోపాల్ అన్నారు. ముద్దాయిలకు శిక్ష పడేలాగా , నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు. తిరుపతిలోని ఓ హోటల్‌లో శనివారం సాయంత్రం వరకు అంతర్జాతీయ న్యాయ మిషన్ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో ఒక రోజు సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా మానవ అక్రమరవాణా, మహిళలు,చిన్నపిల్లల భద్రతపై పలు అంశాలు చర్చించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా తిరుపతి ఐదవ అదనపు జిల్లా జడ్జి జస్టీస్ రామ గోపాల్ ,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,,ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరావు ఇతర పోలీస్ అదికారులు, న్యాయవ్యవస్థ ప్రతినిధులు హాజరయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా, అనంతపురం ,నెల్లూరు కర్నూలు, కడప,ప్రకాశం జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చెన్నైకి చెందిన న్యాయవాది డేవిడ్ సుందర్ ప్రసంగించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, విజయ ఆరు జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు. బాధితులకు సహాయం కింద 30 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. జడ్జి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ కోర్టులో నేరం నిరూపణజరిగి ముద్దాయిలకు శిక్ష పడ్డ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం మూడు లక్షల వరకు ఉంటుందని తెలిపారు.

# వస్తువుల కొనుగోలు ప్రక్రియ మరింత పారదర్శకం

## - టిటిడి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి



**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** ఇకపై టిటిడిలో వస్తువుల కొనుగోలు ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ ప్రొక్యూర్‌మెంట్ , టెండర్ పోర్టల్ అభివృద్ధిపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి సమీక్షించారు. శనివారం సాయంత్రం తిరుమల పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో అదనపు ఎఫ్ఎసిఎఒ రవి ప్రసాదు, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ వెంకట రమణ, టీటీడీ ప్రొక్యూర్ మెంట్ జీఎం పద్మావతి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సమావేశం నిర్వహించారు. ఈ పోర్టల్ ద్వారా కొనుగోలు ,టెండర్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు పలు ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. ఇందుకోసం రేడియంట్ ఇన్ఫోనెట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూపొందించిన వెబ్ సైట్ ప్రోటోటైప్, డిజైన్ పై అధికారులతో కలిసి చర్చించారు. టెండర్ ప్రక్రియలో పాల్గొనదలిచిన సరఫరాదారులు ముందుగా పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు కావాలి. నమోదైన సరఫరాదారుల వివరాలు, అర్హతలు నేపథ్యాన్ని పూర్తిగా పరిశీలించి అర్హత కలిగిన సరఫరాదారులకు మాత్రమే అవకాశం కల్పిస్తారు. భవిష్యత్ కొనుగోలు ప్రక్రియలకు ఉపయోగపడే విధంగా ధ్రువీకరించిన సరఫరాదారుల విశ్వసనీయ సమగ్రసమాచారం రూపొందించ బడుతుంది. ఈ వ్యవస్థ ద్వారా నకిలీ సరఫరాదారులు, మధ్యవర్తులను గుర్తించి తొలగించడం సాధ్యమవుతుంది. దీంతో టెండర్లలో నిజమైన సరఫరాదారులకు సమాన అవకాశాలు కల్పించబడతాయి. మార్కెట్ ధోరణులు, ధరల మార్పులు, సరఫరా పరిస్థితులను విశ్లేషించేందుకు ఏఐ సాంకేతికతను ఉపయోగించి మెరుగైన కొనుగోలు నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుంది. టెండర్ ప్రక్రియ, సరఫరా నిర్వహణ, చెల్లింపుల వ్యవస్థలను ఒకే వేదికపై సమగ్రంగా అనుసంధానమవుతాయి. డిజిటల్ విధానంలో చెల్లింపులు వేగంగా జరిగేలా ఈ వ్యవస్థ సహకరిస్తుంది. దీని ద్వారా సరఫరాదారుల్లో విశ్వాసం పెరుగుతుంది. పారదర్శక వ్యవస్థ కారణంగా ఎక్కువ మంది అర్హత కలిగిన సరఫరాదారులు టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఈ పోర్టల్ ద్వారా కొనుగోలు ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా, సమర్థవంతంగా నిర్వహించబడు తుందని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్పష్టం చేశారు.

# ప్రకృతి సాగుతో ఆదాయం, ఆరోగ్యం : మంత్రి సవిత



ప్రకృతి వ్యవసాయంపై వర్క్ షాప్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి సవిత

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి వ్యవసాయంతో ఆదాయంతో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. వ్యవసాయం భారం కాకుండా లాభసాటి కావాలంటే ప్రకృతి సాగే సరైన విధానమని స్పష్టం చేశారు. విజయవాడలోని ఓ హోటల్లో శనివారం ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయుల కోసం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై వర్క్ షాప్‌ను మంత్రి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం ఈ సభలో ప్రసంగిస్తూ ప్రకృతి సాగుపై వర్క షాప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గాల అభ్యున్నతికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే... మరో వైపు స్వయం సమృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలను సీఎం చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్నారన్నారు. దేశంలోనే అత్యధిక మంది జీవనాధారం వ్యవసాయమన్నారు. ప్రస్తుతం ఎరువులు, పురుగు మందుల ధరలు పెరుగుతుండడంతో, వ్యవసాయ పెట్టుబడి భారంగా మారిందన్నారు. వ్యవసాయంలో ఖర్చును తగ్గిస్తూ, లాభాలు పెంచడానికి ప్రకృతి సాగు ఎంతో దోహదపడుతుందన్నారు. రసాయనాలపై ఆధారపడకుండా సహజ వనరులతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చొచ్చునన్నారు. అటు ఆరోగ్యం, ఇటు ఆదాయం ప్రకృతి వ్యవసాయం వల్లే సాధ్యమవుతుందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఆర్గానిక్ వ్యవసాయం ఆవశ్యకత గురించి పెద్దఎత్తున ప్రచారం చేస్తోందన్నారు. జీవామృతం, ఘన జీవామృతం వంటి సహజ వనరుల వినియోగంతో నేల సారం పెరుగుతుందన్నారు. కరోనా నుంచి ప్రజల ఆహారపు అలవాట్లు మారాయని, ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగిందని అన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తులు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దూరంగా ఉండొచ్చునన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తులకు అధిక ధరతో పాటు డిమాండ్ కూడా ఎక్కువేనన్నారు. ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయుల్లో ఉన్న రైతులు ప్రకృతి సాగుపై దృష్టి సారించి, అధిక లాభాలు సాధించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయితో పాటు జిల్లా స్థాయిలోనూ ఇటువంటి వర్క్ షాపులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వర్చువల్ గా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ రైతు సాధికార సమితి వైస్ చైర్మన్ టి.విజయ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల సంఖ్య 60 లక్షలకు చేర్చాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ఈడబ్ల్యూఎస్ సంక్షేమ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.సునీత మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంపై ఆర్థిక వెనుకబడిన వర్గీయులను మొగ్గుచూపేలా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. అంతకుముందు సేంద్రియ ఎరువులతో సాగుచేసిన కూరగాయలు, అపరాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సవిత పరిశీలించారు. ఏయే సహజ వనరులు వినియోగించి ప్రకృతి సాగు చేశారో అడిగి తెలుసుకుని, రైతులను అభినందించారు. అనంతరం వర్క్ షాప్ ను మంత్రి సవిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు బుచ్చి రాంప్రసాద్, బ్రహ్మం చౌదరి, దూండి రాకేశ్, ఈడబ్ల్యూఎస్ అధికారులు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# హుస్సేన్ హత్య కేసును ఛేధించిన నాయుడుపేట పోలీసులు



**నాయుడుపేట, మార్చి 7 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణానికి చెందిన హుస్సేన్ అనే వ్యక్తిని అతి కిరాతకంగా కొట్టి హత్య చేసి మృతదేహాన్ని ఏడు మంది హిజ్రాలు రైల్వే పట్టా లపై పడవేసినట్లుగా విచారణలో వెల్లడైనట్లు నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పేర్కొన్నారు. పట్టణంలోని పోలీస్ సబ్ డివిజనల్ కార్యాలయంలో శనివారం అర్బన్ సీఐ సీ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బ్రహ్మానాయుడుతో కలిసి డీఎస్పీ చెంచుబాబు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. పట్టణంలోని ముస్లీం వీధికి చెందిన షేక్ హుస్సేన్‌ను పట్టణానికి చెందిన కొంతమంది హిజ్రాలు కిడ్నాప్ చేసి తీసుకువెళ్లారని ఈ నెల 26వ తేదీన అతని సోదరుడు ఉస్మాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేశామన్నారు. అయితే గూడూరు రైల్వే పోలీసులు పండ్లూరు సమీపంలో రైలు పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం లభించడంతో హుస్సేన్ కుటుంబ సభ్యులు గూడూరు వెళ్లి హుస్సేన్ మృతదేహంగా గుర్తించారు. అయితే రైల్వే పోలీసుల నుంచి ఈ కేసును నాయుడుపేట పోలీసులు బదలాయించి హత్యకేసుగా నమోదు చేశారు. ఈ క్రమంలో హుస్సేన్‌ను బంగారు గొలుసు కోసమే పట్టణంలోని విన్నమాల నివాసం ఉంటున్న రాయపు భాను, భావన, సద, అశ్విని, గంగ, మైన, భవనీలు ఓ ఇంట్లో నిర్భంధించి తీవ్రంగా దాడిచేయడంతో హుస్సేన్ మృత్యువాత పడడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మృతదేహాన్ని రైలు పట్టాలపై పడవేసి ఆత్మహత్యగా చిత్రీకరించాలని కుట్రలు పన్నడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తులో ఏడుమంది హిజ్రాలు కలిసి హుస్సేన్‌ను హత్యచేసి రైల్వేట్రాక్‌పై పడవేసినట్లుగా విచారణలో వెల్లడైందన్నారు. హుస్సేన్ హత్యచేసిన ఏడుమంది హిజ్రాలను విన్నమాల సచివాలయం వద్ద అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు వివరించారు.

హత్యకేసును ఛేధించడంలో చాకచక్యంగా వ్యవహరించిన డీఎస్పీ చెంచుబాబుతో పాటు సీఐ వెంకటేశ్వర్లును ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు అభినందించినట్లు తెలిపారు.

# ఎపిజెఎసి అమరావతి ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవం




వేదికపై మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వరరావు

**విజయవాడ, మార్చి 7, ప్రభాతవార్త :** ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం స్టేట్ చైర్ పర్సన్ పారే లక్ష్మి ౖ, సెక్రటరీ జెనరల్ పొన్నూరు విజయలక్ష్మి ౖ సారథ్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథి రాష్ట్ర శిశు సంక్షేమశాఖప్రధాన కార్యదర్శి ఏ.సూర్యకుమారి, ఎన్టీఆర్ జిల్లా జాయింటు కలెక్టర్ ఇలక్కియ, ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు, విశిష్ఠ అతిథులుగా పంచాయతీ రాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కె విజయకుమారి, జాయింట్ డైరెక్టర్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ బి అనుపమ పాల్గొని మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, కుటుంబ పురోగతి మరియు దేశ ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కుమారులు కలిగిన ప్రతి మహిళా కుమారులకు కూడా వంట నేర్పించాలని తద్వారా ఉద్యోగాల్లో భార్యాభర్తలు ఉద్యోగాలు చేసుకొనే వారు అన్నింటా బాధ్యతలు పంచుకోవడానికి పనిచేస్తుందని, ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను నిరూపిస్తూ ముందుకు సాగుతున్నారని, ప్రభుత్వ సేవల్లో కూడా మహిళల భాగస్వామ్యం నేడు పెరగడం చాలా శుభపరిణామమని అన్నారు. మహిళల భద్రత, హక్కులు, నాయకత్వం కోసం మనం చేసే ప్రతి ప్రయత్నం సమానత్వంతో కూడిన శక్తివంతమైన సమాజాన్ని నిర్మిస్తుందన్నారు. బొప్పరాజు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబునాయుడు గారు మహిళలకు పెద్దపీట వేస్తున్నారని, అందులో బాగంగానే మహిళలు ఆర్దికంగా బలోపేతం చేయడం కోసం, పేదవర్గాల మహిళలకు ప్రతిరోజు ప్రయోజనం కలిగేలా ఆర్టీసి బస్సుల్లో స్త్రీశక్తి పథకాన్ని ప్రవేశ పెట్టారని, మహిళా ఉద్యోగులకు దీపావళికానుకగా చైల్డుకేర్ లీవ్‌కు ఉన్న ఏజ్ లిమిట్ 18 సంవత్సరాలు క్యాఫ్ ను ఎత్తివేసి ఉద్యోగిణి రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా వాడుకొనేలా ఇచ్చేందుకు వెంటనే అంగీకరించి వెంటనే జిఓ నెం: 70 విడుదల చేసి నారా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతిగా నిరూపించుకొన్నారని తెలియచేశారు. కె విజయకుమారి, బి అనుపమ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఏపిజేఏసి అమరావతి స్టేట్ అసోసియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశాధికారి తిమ్మసర్తి నాగేశ్వరరావు గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.కిషోర్ కుమార్,కో చైర్మన్ సంసాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ ౖ. మల్లేశ్వర రావు, వి.ఆర్లయ్య, సిటీ యూనిట్ చైర్మన్ రవి ప్రసాద్, జనరల్ సెక్రెటరీ మందపాటి శంకర రావు, తిశిరితిది అమరావతి విగిళి జిల్లా చైర్మన్ బత్తిన రామక్రిష్ణ, జనరల్ సెక్రెటరీ వై. ఎస్.రావు తదితరులు. ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర నాయకులు, ఉమెన్ కమిటీ ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అమరావతిలో పెట్టుబడులకు రాజీవ్‌సింగ్ ఆసక్తి

## సైబరాబాద్ విషయంలో చేసిన తప్పు కానివ్వనని వెల్లడి

**విజయవాడ.మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** ముప్పయి ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సలహా పాటించక హైదరాబాద్‌లో ఓ కీలక పెట్టుబడి అవకాశాన్ని, గొప్ప ఆదాయాన్ని కోల్పోయామని ప్రముఖ రియల్ ఎస్టేట్, హౌసింగ్ సంస్థ డీఎల్ఎఫ్ చైర్మన్ రాజీవ్ సింగ్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో భూములపై పెట్టుబడులు పెట్టాల్సిందిగా చంద్రబాబు సూచించినా... భవిష్యత్‌ను సరిగ్గా అంచనా వేయలేక పెట్టుబడులు పెట్టలేదని రాజీవ్ సింగ్ అన్నారు. ఢిల్లీలోని రైసినా డైలాగ్ వేదిక వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబుతో డీఎల్ఎఫ్ చైర్మన్ రాజీవ్ సింగ్ కొద్దిసేపు భేటీ అయ్యారు. వారి భేటీలో నాటి అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. సీఎం చంద్రబాబు దార్శనికత, సైబరాబాద్ నిర్మాణంతో రాయదుర్గం ప్రాంతం హైదరాబాద్‌లో ప్రముఖ ఐటీ కేంద్రంగా ఎదిగిందని అన్నారు.

నాడు భూములపై పెట్టుబడి పెట్టకుండా అవకాశం కోల్పోయానని... ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మితం అవుతున్న రాజధాని అమరావతిలో ఆ తప్పు పునరావృతం కానివ్వనని అన్నారు. అమరావతిలో పెట్టుబడులకు రాజీవ్ సింగ్ ఆసక్తి వ్యక్తం చేశారు. త్వరలో అమరావతిని సందర్శించి పెట్టుబడి అవకాశాలను పరిశీలిస్తానని ముఖ్యమంత్రికి తెలిపారు. అమరావతితో పాటు విశాఖపట్నం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని డీఎల్ఎఫ్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ రెండు నగరాలను అభివృద్ధి చేయటమే తమ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను, పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

# రైల్వే కోడూరు ఎమ్మెల్యే పై నమోదుచేసిన కేసులో ఎఎస్పి ఎదుట హాజరైన హర్షవీ

**రాజంపేట,మార్చి 7 ప్రభాతవార్త** రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేసిన హర్ష వీణ ఈ కేసుకు సంబంధించి రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే ఎదుట విచారణకు హాజరయ్యారు. శనివారం హర్ష వీణ ఎఎస్పీ కార్యాలయానికి న్యాయవాది సాయి కృష్ణ ఆజాద్ తో కలిసి వచ్చారు. జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్పీ ఆమెను విచారించారు. రైల్వే కోడూరు గ్రామపంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న హర్షవీణకు తాము ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు హాజరయ్యారని ఎఎస్పీ తెలిపారు. కేసు విచారణలో వెల్లడయ్యే అంశాలను ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకుపోతామని ఎఎస్పీ తెలిపారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే పై ఆమె ఫిర్యాదు చేశారని వెల్లడించారు. విచారణ అనంతరం హర్షవీణ కేసును వాదిస్తున్న న్యాయవాది సాయి కృష్ణ ఆజాద్ మీడియాతో మాట్లాడుతూ తాముచ్చిన ఫిర్యాదుకు నమోదు చేసిన కేసుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఒక సాధారణ కేసును మాత్రమే నమోదు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే పెళ్లి చేసుకుంటారని నమ్మించి హర్షవీణాను మోసం చేశారని, అలాగే అత్యాచారం చేశారని ఫిర్యాదు చేసామన్నారు. సెక్షన్ 63, 64, 69కింద కేసు నమోదు చేయాల్సి ఉండగా కేవలం సాధారణ శిక్షలతో కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే హర్ష వీణ పై మాత్రం పదేళ్ల శిక్ష పడే 308 కింద కేసు నమోదు చేశారని వివరించారు. విచారణలో ఈ విషయాన్ని కూడా తాము ఎఎస్పీకి తెలియజేశామన్నారు. దీనిపై హైకోర్టులో పోరాడుతామన్నారు. ఇక్కడ రాజకీయ ప్రభావంతో న్యాయం జరగదని జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ను ఆశ్రయించినట్లు న్యాయవాది పేర్కొన్నారు.

# మండలి బుద్ధప్రసాద్‌కు కలకత్తా ఆంధ్ర సంఘం ఉగాది విశిష్ట పురస్కారం

## - 29 న ప్రదానం డాక్టర్ నల్లాని రాజేశ్వరి హర్షం



మండలి బుద్దప్రసాద్, నల్లాని రాజేశ్వరి

**విజయవాడ, మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** కలకత్తా ఆంధ్ర సంఘం వారి ఉగాది విశిష్ట పురస్కారానికి అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాల చైర్మన్, రాష్ట్ర అసెంబ్లీ నైతిక విలువల కమిటీ చైర్మన్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఎంపికయ్యారు. కలకత్తా ఆంధ్ర సంఘం 90 వసంతాల తెలుగు వెలుగులు కార్యక్రమం ఈ నెల 29వ తేదీ ఆదివారం ఉదయం 10:00 గంటలకు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను పురస్కరించుకొని బుద్ధప్రసాద్ గారికి "ఉగాది విశిష్ట పురస్కారం" ప్రదానం చేయనున్నారు.

తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తులలో ఒకరిగా, విద్యా, సాంస్కృతిక రంగాలలో చేస్తున్న నిరంతర కృషి, తెలుగు భాష వికాసానికి అందిస్తున్న తోడ్పాటుకు గుర్తింపుగా ఈ పురస్కారం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా మండలికి అవార్డు రావడం పట్ల ప్రముఖ సామాజికవేత్త, రచయిత్రి, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ నల్లాని రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్రమంతా ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'

**సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తున్న పోలీసులు**

**నివాసితుల ధ్రువీకరణ పత్రాలు తనిఖీ.. అనుమానిత వ్యక్తులు, గంజాయి విక్రయాలపై ముమ్మర సోదాలు**

**తనిఖీలో భారీగా వాహనాల సీజ్, అదుపులోకి పలువురు అనుమానితులు**

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపరేషన్ "వజ్ర ప్రహార్"లో భాగంగా పోలీసుల, ఈగల్ టీమ్ రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. కార్యక్రమంలో భాగంగా పోలీసులు నిర్బంధ తనిఖీలు చేపట్టారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ సాధనే ప్రధాన లక్ష్యం. ఒడిశా నుంచి వస్తున్న గంజాయికి అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఈగిల్ చీఫ్ ఆరె రవికృష్ణ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 849 హాట్ స్పాట్స్ గుర్తించాం. వీటికి అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు చేపడుతున్నాం. పలు జిల్లాల్లో 100కు పైగా బృందాలతో సోదాలు చేపట్టారు. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ క్రమంలో విజయవాడలో తుపాకి కలకలం రేపింది. పోలీసులు కార్టన్ సెర్చ్ చేస్తుండుగా దుండగుడు పోలీసుల పైకి కాల్పులకు యత్నించాడు. ఈ ఘటన విజయవాడ నగరంలో చోటు చేసుకుంది. బస్టాండ్ సమీపంలోని బాలాజీ హోటల్ లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇదే సమయంలో దుండగుడు పోలీసులు, ఈగల్ టీమ్ అధికారుల పైకి కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. అనంతరం పారిపోతున్న నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిని తెలంగాణలోని వరంగల్‌కు చెందిన మురళిగా గుర్తించారు. 9 ఎంఎం టైప్ పిస్టల్, 5 రౌండ్ల బుల్లెట్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ట్రిగ్గర్ ప్రెస్ చేయకపోవడంతో బుల్లెట్ ఛాంబర్‌లోకి రాలేదని పోలీసులు తెలిపారు. ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు నిర్బంధ తనిఖీలు చేస్తున్నారు. జిల్లా ఎస్పీల ఆదేశాలతో తెల్లవారుజాము నుంచే పలు జిల్లాల్లో వందకు పైగా బృందాలతో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు సీజ్ చేస్తున్నారు. వీటితో పాటు అనుమానిత వ్యక్తులు, గంజాయి విక్రయాల పై ఉక్కుపాదం మోపుతున్నారు. ఆపరేషన్ వజ్రహార్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సుమారు 10 టీములుగా సిబ్బంది ఏర్పడ్డారు. వీరంతా రాముడు కుంట చెరువు ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. శ్రీకాకుళం నగరంలోని వాంబే కోలనీ, టెక్కలిలోని ఆది ఆంధ్రా వీధి, కాశీబుగ్గపలాస మున్సిపాలిటీ పరిధిలోని సూదికొండ తదితర ప్రాంతాల్లో దాడులు చేశారు. దాడుల్లో మద్యం బాటిల్స్ తో పాటు పత్రాలు లేని ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మార్కాపురం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు కార్డెన్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 22 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలోని అప్పారావు కాలనీలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్ లో పోలీసులు 31 వాహనాలను సీజ్ చేశారు. గంజాయి మొక్క పెంచుతున్న ఓ మహిళ పైన కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు. ప్రకాశం జిల్లా కొరిశపాడులోని గాంధీ నగర్ లో పోలీసులు నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. గృహాలతో పాటు బస్టాండ్ సెంటర్ లోని దుకాణాలను, అనుమానిత వ్యక్తులను తనిఖీలు చేసి విచారిస్తున్నట్లు డీఎస్పీ దర్శి తెలిపారు. సరైన పత్రాలు లేని 40 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు.

నెల్లూరు జిల్లా మద్దూరు పాడు టిడ్కో గృహాలను పోలీసులు తనిఖీ చేశారు. డీఎస్పీ ఆదేశాలతో 50 మంది సిబ్బంది ఈ కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్నారు. పత్రాలు లేని 26 బైకులు రెండు ఆటోలు సీట్ చేసినట్లు డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని కోతి గుట్ట ప్రాంతంలో పోలీసులు ఆపరేషన్ వజ్రప్రహార్ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. విద్యార్థులు, యువత, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. "మత్తు వద్దు జీవితమే ముద్దుఖి అంటూ నినాదాలు కూడా చేయించారు.

# మహిళా సాధికారత దిశగా మరో కీలక అడుగు

- లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తల లక్ష్యాన్ని అధిగమించిన ప్రభుత్వం - ఈ యేడాది 5 లక్షలమంది పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దేలా నయా నిర్దేశం- అమరావతి పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఏర్పాట్లు - మహిళలతో ముఖాముఖి నిర్వహించనున్న సిఎం

**విజయవాడ, మార్చి 7, ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించ నుంది. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రాజధానిలోని అమరావతి పరేడ్ గ్రౌండ్స్ లో జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. వివిధ రంగాల్లో సక్సెస్ అయిన మహిళలతో ముఖ్య మంత్రి చంద్రబాబు ముఖాముఖి నిర్వహించ నున్నారు. 20 నెలల కూటమి పాలనలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, సాధికారతను వివరించేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. మహిళలు, చిన్నారుల భద్రత మొదలుకుని వారి ఆర్థిక స్వావలంభన వరకు చాలా కార్యక్రమాలను అమలు చేసింది. రాష్ట్రంలో కీలకమైన పథకాల్లో మహిళలను భాగస్వాములను చేసింది...మహిళలకే ప్రాధాన్యత ఇచ్చింది. సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, స్త్రీ శక్తి వంటి పథకాలు మహిళ కోసం రూపొందించినవే. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తే... ఆ పథకాల అమల్లో స్త్రీ శక్తి పథకం సూపర్ సక్సెస్ అయింది. ఇప్పటివరకు 50 కోట్ల ఉచిత ప్రయాణాల మైలు రాయిని ఈ పథకం చేరుకుంది. సంక్షేమంలోనే కాదు... అభివృద్ధిలోనూ మహిళలకు భాగస్వామ్యం.. మహిళలకు వివిధ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు... రాష్ట్రాభివృద్ధిలోనూ కూటమి ప్రభుత్వం మహిళలను కీలక భాగ స్వాములుగా చేసింది. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అతి కీలక నిర్ణయాల్లో వన్ ఫ్యామ్లీవన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానం ప్రధానంగా ఉంది. ఈ విధానంలోనూ మహిళలకు పెద్ద పీట వేసింది కూటమి ప్రభుత్వం. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని గత మహిళా దినోత్సవం నాడు రాష్ట్ర ప్రభుత్వం లక్ష ్యంగా పెట్టుకుంది. ఏడాది గడిచే సరికి లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తల లక్ష్యాన్ని చేరుకుంది. ఇప్పుడు తాజాగా మరో 5 లక్షల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోనుంది. ఇవే అంశాలను సీఎం చంద్రబాబు సభలో ప్రముఖంగా ప్రస్తావించనున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో మహిళల్లో సాధికారత తెచ్చిన ముఖ్యమంత్రి... ఇప్పుడు డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి బ్రాండింగ్ కల్పించేలా గత కొంత కాలంగా కసరత్తు చేస్తున్నారు. దీంట్లో భాగంగా డ్వాక్రా ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం స్వయం పేరుతో బ్రాండింగ్ చేయాలని నిర్ణయించారు. అలాగే స్వయం లోగోను తీర్చిదిద్దారు. స్వయం బ్రాండ్ పేరు, లోగోలను ముఖ్యమంత్రి మహిళా దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించనున్నారు. ఆదివారం ఉదయం 11:30 గంటలకు అమరావతి పరేడ్ గ్రౌండ్స్ చేరుకుని.. ముఖ్యమంత్రి సుమారు నాలుగు గంటల పాటు జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. జ్యోతి ప్రజ్వలన, మా తెలుగుతల్లి గీతాలాపనతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రత్యేక వీడియోలతో పాటు, లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తల సాధించిన విజయాలు, భవిష్యత్ లక్ష్యాలపై రూపొందించిన ప్రజెంటే షన్లను సీఎం చంద్రబాబు వీక్షిస్తారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ చేస్తారు. కీలకోపన్యాసం అనంతరం వివిధ శాఖలకు చెందిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శిస్తారు. చిరుధాన్యాల బండ్లు, ఎగ్ కార్ట్స్, ఫామ్ బజార్ వ్యాన్లు వంటి వాటిని లబ్దిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత సీఎం చంద్రబాబు సమక్షంలో 36 ఎంవోయూలపై ఉన్నతాధికారులు సంతకాలు చేయనున్నారు. ఈ క్రమంలో 5 కొత్త పథకాలను ప్రారంభించి, 7 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన ఫలకలను సీఎం చంద్రబాబు ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత 50 మంది మహిళా పారిశ్రామికవేత్తలు, ఆర్‌టిసి మహిళా డ్రైవర్లు సహా వివిధ రంగాల్లో సక్సెస్ అయిన మహిళా ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి హోం మంత్రి అనిత, మహిళా సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, బి.సి. సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనున్నారు.

# ఎస్సీ ఎస్టీ ఇతర వెనుకబడిన వర్గాలలో విద్య వ్యాప్తి , సంక్షేమ పథకాలు అమలు పై ప్రత్యేక దృష్టి సారించాలి..

**- బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ పూర్తి చెయ్యాలి - అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పై క్షేత్ర పరిశీలన చేపట్టాలి - జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి7,ప్రభాతవార్త.** ఎస్సీ ఎస్టీ ఇతర వెనుకబడిన వర్గాలలో విద్య వ్యాప్తి ,సంక్షేమ పథకాలు అమలు పై ప్రత్యేక దృష్టి సారించాలని జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా అన్నారు. అలాగే బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ పూర్తి చెయ్యాలని అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పై క్షేత్ర పరిశీలన చేపట్టాలని ఆయన సూచించారు.

జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా శనివారం రాజమహేంద్రవరం రిలయన్స్ ఓఎన్‌జీసీ గోదావరి భవన్ సమావేశ మందిరంలో ముఖ్య అతిథిగా హాజరై తూర్పు గోదావరి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అమలు జరుగుతున్న కార్యక్రమాలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలు, ఎదురవుతున్న సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై వివరాలను సమర్పించారు. సమీక్షలో భాగంగా ఛైర్మన్ కిషోర్ మక్వానా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమ రంగాల్లో మరింత సమర్థవంత మైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్య వ్యాప్తికి ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయాలని అన్నారు. ఆయా వర్గాలకు ప్రయోజనం చేకూరేలా ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి వాటిని సమర్థంగా అమలు చేయడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. డ్రాప్ అవుట్ లు లేకుండా ఆయా వర్గాలకు చెందిన వారు చదువుకునే విధంగా అవగాహన , చైతన్య పరచడం ముఖ్యం అన్నారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ స్పష్టం చేశారు. విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు వసతి గృహాల నిర్వహణలో నాణ్యతను పెంచాలని తెలిపారు. ఇందుకు అవసరమైన ఆర్థిక వనరులు మంజూరు కావడానికి కేంద్ర స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకునేలా పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఆమేరకు ప్రతిపాదనలు పంపాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖలలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ అమలు, సంక్షేమ పథకాల అమలు పరిస్థితులు, లబ్ధిదారుల కు అందుతున్న సేవలపై కూడా విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అందుతున్న సేవల్లో పారదర్శకత, సమర్థత ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని చైర్మన్ కిషోర్ మక్వానా సూచించారు. జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ వర్గాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులను సూచించారు. రిజర్వేషన్ నిబంధనలు సక్రమంగా అమలవు తున్నాయా అనే అంశంపై కూడా శాఖల వారీగా వివరాలు తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్య, ఉపాధి, సామాజిక భద్రత, గృహ నిర్మాణం వంటి రంగాల్లో ఆయా వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కమిషన్ సూచనల మేరకు మరింత మెరుగైన కార్యాచరణతో కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం లో భాగంగా విద్య వ్యాప్తి కోసం మెరుగైన చర్యలు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. వసతి గృహాలలో బాలుర కంటే బాలికలు నమోదు ఎక్కువగా ఉన్నారని తెలియ చేశారు. ఓపెన్ కేటగిరీ లో విద్యను అభ్యసించే వారితో సమానంగా ఎస్సీ ఎస్టీ తదితర వెనుక బడిన వర్గాల వారు కూడా విద్య ను అభ్యసించే క్రమంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం తగిన చర్యలు తీసుకుంటామని, శాఖల వారిగా ఖాళీలు భర్తీ చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం అర్హత కలిగిన లబ్ధిదారులకు ఆయా పథకాలు అందించడం కోసం కమిషన్ సూచించిన మార్గదర్శకాలు సూచనలు క్షేత్ర స్థాయిలో అమలు చేస్తామని తెలియ చేశారు.

జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు రక్షణ భద్రత కల్పించే విషయంలో పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ వర్గాలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసులను వేగంగా నమోదు చేసి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చట్టంపై అవగాహన పెంపొందించే చర్యలు చేపడుతున్నామని వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తదితర జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మునిసిపల్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్.డి. గయాజుద్దీన్, ఇంచార్జి ఆర్డీవోలు కె భాస్కర్ రెడ్డి, ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, ఉమ్మడి తూర్పు గోదావరి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జేసత్యవతి, జిల్లా అధికారులు బి నగేష్, కె తిలక్ కుమార్, ఎమ్. నాగ మహేశ్వర రావు, కె వాసు దేవరావు, వి. శాంతామణి, ఏంవివి రమణ, కె లక్ష్మీ నారాయణ, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**మంజూరు చేసిన ఇళ్లన్నీ గ్రౌండింగ్ కావాల్సిందే**

**డబుల్‌బెడ్ ఇళ్లకు లబ్ధిదారులను గుర్తించండి**

**జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లతో మంత్రి పొంగులేటి విడియో కాన్ఫరెన్స్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి7:** రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తోందని, ఈ పథకం ఒక బెంచ్ మార్క్‌గా నిలవబోతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకు 3.60 లక్షల ఇండ్లను మంజూరు చేయగా ఇందులో లక్ష ఇండ్లకు ఈనెల 31వ తేదీలోగా గృహప్రవేశాలు జరుగనున్నాయని తెలిపారు. ఇందుకోసం త్వరలోనే గృహప్రవేశాలకు అనుకూలమైన తేదీలను అధికారికంగా తెలియజేస్తామని తెలిపారు. ఇండ్లు మంజూరు చేసిన తర్వాత కూడా కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ పూరిగుడిసెలు కనిపిస్తున్నాయని, అటువంటి కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ల నిర్మాణంలో చేర్చాలని మంత్రి ఆదేశించారు.



# ప్రపంచస్థాయి ఎఐ ఆర్థిక ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్

**మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతుందని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం బాచుపల్లిలోని విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్‌లో ఫిక్కి నిర్వహించిన సిఎఫ్ఓల సదస్సులో మంత్రి కీలకోపన్యాసం చేసారు. ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక సంస్థలు నగరంలో తమ ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ కేంద్రాలను స్థాపిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కృత్రిమ మేధ టెక్నాలజీ పాత్రను పూర్తిగా మార్చేసునందని, ఇప్పటివరకు కంపెనీ ఖర్చులను లెక్కించడానికి ఉపయోగపడిన టెక్నాలజీ, ప్రస్తుతం ఆవిష్కరణలు, మెరుగైన ఆర్థిక నిర్ణయాలకు సహాయపడుతుందన్నారు. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత బలమైన ఫైనాన్షియల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లలో ఒకటిగా అభివృద్ధి చెందిందన్నారు. వ్యాన్ గార్డ్, యుబిఎస్, వెల్స్ ఫార్గో, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మాస్ మ్యూచువల్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జెపి మోర్గాన్ చేస్, గోల్డ్ మ్యాన్ శాక్స్, సిటి గ్రూప్ లాంటి ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నగరంలో భారీ టెక్నాలజీ, అనలిటిక్స్ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. నగరంలో ప్రస్తుతం 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మూడు లక్షల మందికి పైగా వృత్తి నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నాయి. తెలంగాణ ఐటి రంగం ఎగుమతులు సంవత్సరానికి దాదాపుగా 40 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. తదుపరి దశ విస్తరణ కోసం ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐకేఏఎంలను ఏర్పాటు చేస్తున్నాం. వీటి ద్వారా ఏఐ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడం, డిజిటల్ మౌలిక వసతులను మెరుగుపర్చడం, ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నిపుణులను తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. డిజిటల్ యుగంలో సిఎఫ్ఓల పాత్ర మరింత కీలకంగా మారిందని అన్నారు. కృత్రిమ మేధ, డేటా ఆధారిత రంగాల్లో పెట్టుబడులకు మార్గనిర్దేశం చేయడంలో వారి సేవలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ సదస్సులో మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, ప్రముఖ నిర్మాత, విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ అధ్యక్షుడు దగ్గుబాటి సురేశ్ బాబు, ఫిక్కి సిఎఫ్ ఓ కౌన్సిల్ ఛైర్మన్ రజనీష్ జైన్, కో ఛైర్మన్ సుబ్బయ్య కుమార్, విజ్ఞాన జ్యోతి సంస్థల సిఇఓ, మాజీ డిజిపి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే యేడాది నుండి వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ నిధులు

**రైతుల ఖాతాలోకి బదలీ చేసేలా విధివిధానాలు తయారుచేయాలి**

**అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించి, అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్ధతి ఉంది అలా కాక, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్ధంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు రెడ్కో సంస్థ సహకారం తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. మొదట ప్రయోగాత్మకంగా జంగారెడ్డిపల్లి, జనంపేట రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వాటి పనితీరును పరిశీలించిన తరువాత మొదటి దశలో రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో రెడ్కో ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రానున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించి నిల్వ ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కూడ ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటల సాగు విస్తృతంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మక్క పంటకు వరి లేదా పత్తి పంటలతో పోలిస్తే యూరియా అవసరం దాదాపు మూడింతలు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్-2026 సీజన్‌కు రాష్ట్రానికి 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు.

# ఎప్‌సెట్‌కు 1.12 లక్షల దరఖాస్తులు

**ఇంజినీరింగ్‌కు 75,089.. అగ్రికల్చర్, ఫార్మసీకి 37,372**

**ఎప్‌సెట్ కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఈఏపి(ఎప్) సెట్-2026కి సంబంధించి ఇప్పటి వరకు 1,12,587 దరఖా స్తులు వచ్చాయి. ఫిబ్రవరి 19 నుంచి ఆన్‌లైన్‌లో ఎప్ సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారం సాయంత్రం వరకు మొత్తం 1,12,587 దరఖాస్తులు వచ్చినట్టు ఎప్ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ కె విజయ్‌కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్‌కి 75,089 దరఖాస్తులు రాగా, అగ్రికల్చర్, ఫార్మసీకి 37372 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. రెండింటికి కలిపి 126 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఫిబ్రవరి 14న నోటిఫికేషన్ జారీ చేయగా.. ఫిబ్రవరి 19 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించారు. ఏప్రిల్ 4 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 10వేలతో పరీక్షకు రెండు రోజుల ముందు వరకు అనగా.. మే 2 వరకు దరఖాస్తులను స్వీకరిం చనున్నారు. పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 500 కాగా.. ఇతరులకు రూ. 900గా నిర్ణయించారు. రెండు పరీక్షలకు హాజ రయ్యే ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 1000 కాగా, ఇతరులకు రూ. 1800గా నిర్ణయించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. రూ. 250 అపరాధ రుసుంతో ఏప్రిల్ 10 వరకు, రూ. 500తో ఏప్రిల్ 15 వరకు, రూ. 2500తో ఏప్రిల్ 20 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో ఏప్రిల్ 24 వరకు స్వీకరించనుండగా.. అపరాధ రుసుం రూ. 10వేలతో మే 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అగ్రికల్చర్ పరీక్షలను మే 4, 5 తేదిల్లో నిర్వహించనుండగా.. మే 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వ హించనున్నారు.

# స్వాతంత్ర్య యోధుడు ఎంఎస్ ఆచార్య విగ్రహావిష్కరణ

**పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 7, ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి మండల పరిధి లోని గోపన్‌పల్లి జర్నలిస్టుకాలనీ ఫేజ్-3లో శనివారం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, జర్నలిస్టు ఎంఎస్.ఆచార్య విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు ముఖ్య అతిధులుగా హాజరై ఎంఎస్.ఆచార్య విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు రామ చంద్రమూర్తి, మాజీ సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. ఎంఎస్.ఆచార్య విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్దిన శిల్పి ఉపేందర్‌ను మంత్రులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఎస్.ఆచార్య ప్రారంభించి 30 యేళ్ల క్రితం నిలిచిపోయిన జనధర్మ పత్రికను మంత్రుల చేతుల మీదుగా పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జనధర్మ పత్రిక సంపాదకుడిగా పత్రిక నిర్వ హణలో ఎంఎస్ ఆచార్య స్ఫూర్తిప్రదాతగా నిలిచారని అన్నారు. ఎంఎస్ ఆచార్య వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ఆయన కుమారుడు మాడభూషి శ్రీధర్ అనేక రంగాల్లో ప్రావీణ్యత సాధించారని అనా న్నరు. ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటుతూ నిష్పాక్షికమైన వార్తలను ప్రజలకు జనధర్మ పత్రిక ద్వారా ఎంఎస్ ఆచార్య అందించారని మంత్రి గుర్తు చేసుకున్నారు.

# పెంచిన ఇంజినీరింగ్ ఫీజులపై భగ్గుమంటున్న విద్యార్థి సంఘాలు

**తగ్గించకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిక**

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులను పెంచుతూ ప్రభుత్వం జిఓఎంఎస్ నంబర్ 6ను జారీ చేయగా.. పెంచిన ఫీజులపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పెంచిన ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సంఘాలు డిమాండ్ చేశాయి. ఫీజులను తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే ఉద్య మం తప్పదని విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కళాశాలల్లో ఫీజులను భారీగా పెంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఇంజనీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కళాశాలల్లో ఫీజులను లక్షల రూపాయల వరకు పెంచడం విద్యను సామాన్య విద్యార్థులకు దూరం చేసే చర్య అని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మండిపడ్డారు. సీఎస్ఈ కోర్సుకు అత్యధికంగా రూ.1.83 లక్షల వరకు ఫీజు నిర్ణయించడం, కొన్ని కళాశాలల్లో గతంతో పోలిస్తే రూ.45 వేల వరకు పెంచడం విద్యార్థులపై భారీ ఆర్థిక భారం మోపే నిర్ణయమన్నారు. ఉన్నత విద్యారంగంలో ఇంజనీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కోర్సు ల ఫీజులను పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం చేయడం సరికాదని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ విమర్శించింది. ఫీజులు పెంచడంపై ఉన్న శ్రద్ధ ప్రైవేట్ కళాశాలల్లో నాణ్యత ప్రమాణాలు అమలుపై లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు. ప్రైవేట్ ఇంజి నీరింగ్, ఫార్మా కళాశాలలలో ఫీజుల పెంపును ప్రభుత్వం ఉపసం హరించుకోవాలని అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

08-03pg10exHMNWJQET 12 ONG_08-03pg10exHMNWJQET.qxd 08/Mar/26 12:08 AM Page 1



# కప్ కోసం తుది యుద్ధం

## అహ్మదాబాద్‌లో ఫైనల్ ఫీవర్ ● కివీస్‌తో భారత్ అమీతుమీ

*సూర్యసేన చరిత్రకు అడుగుదూరంలో ఉంది. వరుసగా రెండు సార్లు టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టుగా అవతరించాలని పట్టుదలగా ఉంది. ముచ్చటగా మూడోసారి పొట్టి ప్రపంచకప్ అందుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న టీమిండియా... జింబాబ్వే, వెస్టిండీస్, ఇంగ్లాండ్‌ల తరహాలో కివీస్‌పై తుది దాడికి సిద్ధమైంది. మరోవైపు సౌతాఫ్రికాను చిత్తుచేసి ఫైనల్ చేరిన న్యూజిలాండ్.. తొలిసారి ఛాంపియన్‌గా అవతరించాలన్నది లక్ష్యం. అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్ ఫీవర్‌కు అంతా సిద్ధమైంది.*



**అహ్మదాబాద్:** సొంతగడ్డపై టీ20 వరల్డ్‌కప్ ఆడుతున్న టీమిండియా లీగ్ దశలో అజేయంగా నిలిచింది. సూపర్8లో తొలుత తడబడినా..తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో జింబాబ్వే,విండీస్‌లను ఓడించి సెమీస్ చేరింది.ఇక సెమీస్‌లో ఇంగ్లండ్‌తో ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లోనూ 7 రన్స్ తేడాతో గెలిచి.. టైటిల్ పోరుకు అర్హత సాధించింది. వరుసగా రెండుసార్లు ప్రపంచకప్ టోర్నీ ఫైనల్‌కు చేరిన జట్టుగా నిలిచింది. ట్రోఫీ కోసం న్యూజిలాండ్‌తో నేడు అహ్మదాబాద్ వేదికగా అమీతుమీ తేల్చుకోనుంది.

2007, 2024లో ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా.. సొంతగడ్డపై మూడోసారి, వరుసగా రెండోసారి కప్ అందుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. న్యూజిలాండ్‌పై ఇటీవలే టీ20 సిరీస్‌ను 4-1తో నెగ్గిన రికార్డు ఉన్న టీమిండియాకు.. సొంతగడ్డపై ఆడుతుండడం కలిసివచ్చే అవకాశం. అదే స్థాయిలో ఒత్తిడి కూడా ఉంటుంది. బ్యాటింగ్ పరంగా అంతా సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఎటొచ్చి అభిషేక్ శర్మ అంశమే ఆందోళనగా ఉంది. సంజూ సాంమ్సన్, ఇషాన్ కిషన్,సూర్యకుమార్, తిలక్‌వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే.. ఇలా ప్రతిఒక్కరూ ప్రత్యర్థి బౌలర్లపై దాడి చేస్తుండడంతో అభిషేక్‌ను కొనసాగించడానికే టీమ్ మేనేజ్‌మెంట్ మొగ్గు చూపుతోంది. అభిషేక్ గాడిలోపడితే భారత్‌కు తిరుగుండదు. లెఫ్ట్, రైట్ కాంబినేషన్ సక్సెస్ అవుతుండడంతో ఇదే ఫార్ములా ఫైనల్లోనూ ప్లాన్ చేయనుంది.

ఇంగ్లాండ్‌పై దారాళంగా పరుగులివ్వడం ఆందోళన రేపుతున్నా... టీమిండియా బౌలింగ్ ప్రత్యర్థిని కట్టడిచేసే స్థాయిలోనే ఉంది. బుమ్రా వికెట్ టేకర్‌గా ఉన్నాడు. హార్దిక్, అర్షదీప్ కూడా రాణిస్తే న్యూజిలాండ్‌కు కష్టాలు తప్పవు.అహ్మదాబాద్‌లో చక్కని ట్రాక్ రికార్డు ఉన్న వరుణ్‌తో పాటు అక్షర్ పటేల్.. స్పిన్నర్లకు అనుకూలించే అహ్మదాబాద్ పిచ్‌పై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది.



### అహ్మదాబాద్ ఎవరిదో?

ఆహ్మదాబాద్‌లో టీమిండియాకు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. గ్రూప్ స్టేజ్‌లో నెదర్లాండ్స్‌పై 17రన్స్‌తో నెగ్గగా, సూపర్8లో సౌతాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో ఓడింది. ఈ రెండుసార్లు కూడా బ్యాటింగ్‌లో తడబడింది. దూబే ఒక్కడే సక్సెస్ అయ్యాడు. నెదర్లాండ్స్‌పై 66, సౌతాఫ్రికాపై 42 రన్స్ సాధించాడు. సెంటిమెంట్ పరంగానూ టీమిండియాకు కాస్త ఇబ్బందికరమే. ఇదే వేదికపై 2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడింది. మరోవైపు న్యూజిలాండ్ ఇక్కడ ఆడింది ఒక్క మ్యాచే. గ్రూప్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా చేతిలో దారుణంగా ఓడింది.

ఆహ్మదాబాద్ పిచ్ ఎర్రమట్టి,నల్లరేగడి మట్టి మిశ్రమంతోరూపొందించారు.ఎర్రమట్టితో చేసిన పిచ్‌బ్యాటింగ్‌కు బాగా అనుకూలిస్తోంది.ముంబైలో ఇదే జరిగింది.అహ్మదాబాద్‌లో నల్లరేగడి మట్టితో చేసిన పిచ్‌పై సౌతాఫ్రికా చేతిలో బోల్తా కొట్టింది. మిశ్రమ మట్టితో తయారైన స్పోర్టింగ్ పిచ్ ఎదురుకానుంది. బౌలర్లకు కాస్త బౌన్సీగా ఉండటంతో పాటు..బ్యాటర్లకు కూడా అనుకూలిస్తుంది. 200 పరుగులు రావచ్చని అంచనా.

కాగా టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఇక్కడ 5 మ్యాచ్‌లలో పేస్ బౌలింగ్‌లో 762 బంతుల్లో బ్యాటర్లు 1062 రన్స్, స్పిన్ బౌలింగ్‌లో 421 బంతుల్లో బ్యాటర్లు 617రన్స్ రాబట్టారు. సాధించారు.ఫాస్ట్ బౌలర్లకు 45వికెట్లు దక్కగా, స్పిన్నర్ల ఖాతాలో 20 వికెట్లు చేరాయి.

#### ఫైనల్ చేరిన క్రమం

- సెమీస్‌లో ఇంగ్లాండ్‌పై 7 రన్స్‌తో విక్టరీ
- సూపర్8:వెస్టిండీస్‌పై 5 వికెట్లతో విజయం
- సూపర్8:జింబాబ్వేపై 73 రన్స్‌తో గెలుపు
- సూపర్8:సౌతాఫ్రికా చేతిలో 76 రన్స్‌తో ఓటమి
- గ్రూప్-ఎ: నెదర్లాండ్స్‌పై 17 రన్స్‌తో విజయం
- గ్రూప్-ఎ: పాకిస్థాన్‌పై 61రన్స్‌తో గెలుపు
- గ్రూప్-ఎ: నమీబియాపై 93 రన్స్ విజయం
- గ్రూప్-ఎ: అమెరికాపై 29రన్స్‌తో గెలుపు

#### టీమిండియా(అంచనా)

అభిషేక్ శర్మ, సంజూ సాంమ్సన్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి

#### న్యూజిలాండ్(అంచనా)

టిమ్ సీఫర్ట్,ఫిన్ అల్లెన్, రచిన్ రవీంద్ర,గ్లెన్ ఫిలిప్స్, డారెల్ మిచెల్, మార్క్ చాంప్‌మన్, మిచెల్ సాంట్నర్ (కెప్టెన్),మాట్ హెన్రీ,ఇష్ సోది,ఫర్గ్యూసన్,జాకబ్ డఫీ

#### ఫైనల్ చేరిన క్రమం

- సెమీస్‌లో సౌతాఫ్రికాపై 9 వికెట్లతో విజయం
- సూపర్8: ఇంగ్లాండ్ చేతిలో 4 వికెట్ల ఓటమి
- సూపర్8: శ్రీలంకపై 61రన్స్ విక్టరీ
- సూపర్8: పాకిస్థాన్‌తో మ్యాచ్ వర్షార్పణం
- గ్రూప్-డి: కెనడాపై 8 వికెట్లతో విజయం
- గ్రూప్-డి: సౌతాఫ్రికా చేతిలో 7 వికెట్ల ఓటమి
- గ్రూప్-డి: యూఏఈపై 10 వికెట్ల విజయం
- గ్రూప్-డి: ఆఫ్ఘనిస్థాన్‌పై 5 వికెట్ల విజయం

### పొట్టి ప్రపంచకప్ కివీస్‌కు దక్కేనా?

టీ20 ప్రపంచకప్ 2021లో రన్నరప్ నిలిచిన న్యూజిలాండ్... తొలిసారి కప్ అందుకోవాలని ఉవ్విళూరుతోంది.ఈ ప్రపంచకప్‌లో కివీస్ రికార్డేమీ ఘనంగా లేదు. గ్రూప్ స్టేజ్‌లో రెండోస్థానం పొందిన సాంట్నర్ సేన... సూపర్8 లక్కీ కొద్ది బెటర్ రన్‌రేట్‌తో గటెక్కింది. అయితే సెమీస్‌లో ఇంగ్లాండ్‌ను చిత్తుచేసి ఫైనల్‌కు వచ్చింది. ఆ జట్టుకు మెరుపు వీరులు, ఆల్‌రౌండర్లే అసలు బలం.ముఖ్యంగా ఓపెనర్లు సీఫర్ట్, ఫిన్ అలెన్ జోరు మీదున్నారు. ప్లెయింగ్ స్టార్ట్‌పై ఆశలు పెట్టుకుంది. రచిన్ రవీంద్ర ఆల్ రౌండ్ షో చేస్తున్నాడు.బ్యాట్‌తో మెరుపులు మెరిపిస్తూనే ఏకంగా 11వికెట్లు పడగొట్టాడు.ఆతర్వాత వచ్చే గ్లేన్ ఫిలిప్స్, ఛాంప్‌మన్, మిచెల్ దూకుడుగా ఆడగల దిట్టలు. భారత బౌలర్లకు అసలైన పరీక్షే. నీషమ్, కెప్టెన్ సాంట్నర్ లోయర్‌ఆర్డర్‌లో పరుగులు రాబట్టగలరు. బౌలింగ్‌లోనూ కివీస్ వైవిధ్యంగా ఉంది. సాంట్నర్, మెకాంచీ, రచిన్ రవీంద్ర రూపంలో స్పిన్నర్లు... మాట్ హెన్రీ, లూకీ ఫెర్గ్యూసన్, జేమ్స్ నీషమ్ రూపంలో పేస్ అటాక్ ఉంది. టీమిండియాను ఎంత వరకు కట్టడిచేస్తారో చూడాలి.

#### హెడ్ టు హెడ్

న్యూజిలాండ్‌పై టీ20ల్లో టీమిండియాదే పైచేయి. 30 మ్యాచ్‌ల్లో తలపడితే భారత్ 18, న్యూజిలాండ్ 11 గెలుపొందాయి. ఒక మ్యాచ్ టై అయింది. ఇక పొట్టి ప్రపంచకప్‌లో మాత్రం న్యూజిలాండ్‌దే పైచేయి. మూడు టీ20ల్లోనూ భారత్‌పై కివీస్ గెలుపొందింది.

#### వెదర్ అప్‌డేట్

ఫైనల్‌కు ఎలాంటి వర్షం గండం లేదు. ఆహ్మదాబాద్‌లో నేడు వర్షం కురిసే అవకాశం సున్నా. గాలిలో తేమ 22 శాతం. చక్కగా ఎండకాస్తుంది. రాత్రి సమయంలోనూ వేడిగా ఉంటుంది. గాలి వేగం గంటకు 10కి.మీ.

## ఆల్ ఇంగ్లాండ్ ఫైనల్లో లక్ష్యసేన్



**బర్మింగ్హామ్:** భారత షట్లర్ లక్ష్యసేన్... ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ షిప్‌లో సంచలనాల మోత మోగిస్తున్నాడు. కెనడాకు చెందిన విక్టర్ లైయ్‌ను ఓడించి ఫైనల్లోకి దూసుకెళ్లాడు. మూడు గేమ్‌లో పాటు జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో గంట 37 నిమిషాలు హోరాహోరీగా తలపడ్డారు. 12వ సీడ్ లక్ష్యసేన్ తొలి గేమ్‌ను 21-16తో నెగ్గి శుభారంభం చేశాడు. రెండో గేమ్‌లో పత్ర్యర్థి నుంచి ప్రతిఘటన ఎదురైంది. పుంజుకున్న 18వ సీడ్ విక్టర్... 21-18తో నెగ్గి సమం చేశాడు. కీలకమైన మూడో గేమ్‌లో లక్ష్యసేన్ మరింత జోరు చూపాడు. ఈసారి ఎలాంటి పొరపాట్లు చేయకుండా 21-15తో ముగించి ఫైనల్ చేరాడు. ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ షిప్ ఫైనల్ చేరడం లక్ష్యసేన్‌కు ఇది వరుసగా రెండోసారి. 2022లో ఫైనల్ చేరిన లక్ష్యసేన రన్నరప్‌తో సరిపెట్టాడు. ఆదివారం జరిగే ఫైనల్లో చైనీస్ తైపీ ప్లేయర్ లిన్ చున్‌యి తో లక్ష్యసేన్ తలపడతాడు. మరో సెమీఫైనల్లో చున్‌యి... ప్రపంచ నెంబర్ టూ థాయిలాండ్ ప్లేయర్ కున్లావుట్‌ను ఓడించాడు.

## హైదరాబాదీ సాకర్ దిగ్గజం కన్నుమూత



**హైదరాబాద్:**సాకర్ దిగ్గజం ఎస్‌హెచ్ హమీద్(95) కన్నుమూశారు. కొంతకాలంగా వృద్ధాప్య సంబంధమైన అనారోగ్యంతో బాధపడుతున్నారు. మల్లేపల్లిలోని కుమారిడి ఇంటిలో తుదిశ్వాస విదిలారు. హమీద్ మృతికి హైదరాబాద్ ఫుట్‌బాల్ అసోసియేషన్‌తో పాటు పలువురు ఫుట్‌బాలర్లు సంతాపం వ్యక్తం చేశారు. ఎల్బీ స్టేడియంలోని ఫుట్‌బాల్ సంఘం కార్యాలయంలో హమీద్‌కు పుష్పాంజలి ఘటించారు.

1941 మార్చి 11న హైదరాబాద్ సమీపంలోని భువనగిరిలో హమీద్ జన్మించారు. 1960 రోమ్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత ఫుట్‌బాల్ జట్టు సభ్యుడు. ఆ ఒలింపిక్స్‌లో భారత్ అద్భుత ప్రదర్శనతో ఆరో స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు భారత ఫుట్‌బాల్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. లెఫ్ట్, రైట్, సెంటర్‌లో ఆడగల నైపుణ్యమున్న హమీద్...భారత్‌కు చిరస్మరణీయ విజయాలు అందించారు. 1964 ఆసియాకప్ రన్నరప్‌గా భారత్ నిలవడంతో కీలకపాత్ర పోషించారు.సైఫాబాద్ సైన్స్ కాలేజీకి, హైదరాబాద్ స్పోర్టింగ్, హైదరాబాద్ పోలీస్ జట్లకు హమీద్ ప్రాతినిధ్యం వహించారు. తర్వాతి కాలంలో కోల్‌కతాకు తరలివెళ్లి ప్రతిష్టాత్మక మహ్మదన్ స్పోర్టింగ్, ఈస్ట్ బెంగాల్ క్లబ్‌లకు ఆడారు. మహమ్మదన్ స్పోర్టింగ్ క్లబ్‌కు డ్యూరాండ్ కప్‌ను అందించారు. కోల్‌కతా నుండి ముంబైలోని మఫత్‌లాల్ క్లబ్‌కు మారి రోవర్స్ కప్ అందించారు.



## భగ్గుమన్న వంటగ్యాస్

### సిలిండర్‌పై రూ. 60 పెంపు.. వాణిజ్య సిలిండర్ కూడా హెచ్చింపు

**న్యూఢిల్లీ, మార్చి 7:** సామాన్య, మధ్య తరగతి ప్రజలపై మరోసారి ధరల భారం పడింది. దేశీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు గ్యాస్ సిలిండర్ల ధరలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. గృహ వినియోగ, వాణిజ్య సిలిండర్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. పెరిగిన ఈ ధరలు శనివారం నుంచే దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. తాజా పెంపుతో 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్‌పై రూ. 60 పెరిగింది. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ. 853 నుంచి రూ. 913కి చేరింది. సుమారు 11 నెలలుగా స్థిరంగా ఉన్న వంట గ్యాస్ ధర ఇప్పుడు పెరగడం గమనార్హం. అయితే,ప్రధానమంత్రి ఉజ్వలయోజన లబ్ధిదారులకు ఈ ధరల పెంపు నుంచి మినహాయింపు ఇచ్చారు. వారికి పాత ధరలే వర్తిస్తాయని కేంద్రం స్పష్టంచేసింది.మరోవైపు, హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగించే 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధరను ఏకంగా రూ. 115 మేర పెంచారు. ఫలితంగా ఢిల్లీలో దీని ధర రూ. 1,883కి చేరింది. ఈ పెంపు ప్రభావంతో బయటఆహార పదార్థాల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పశ్చిమాసియాలో ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగాయి. ఈ ప్రభావమే దేశీయ గ్యాస్ ధరల పెంపునకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. భారత్ తన ఇంధన అవసరాల్లో దాదాపు 90%దిగుమతులపైనే ఆధారపడటంతో, అంతర్జాతీయ పరిణామాలు దేశీయ ధరలపై నేరుగా ప్రభావం చూపుతున్నాయి.

## వాణిజ్యం

### మీషోకు ఐటిశాఖ రూ.1500 కోట్ల పన్ను నోటీసు!

**ముంబయి, మార్చి 7:** ఆన్‌లైన్ వాణిజ్యసంస్థ మీషోకు ఆదాయపు పన్నుశాఖ రూ.1500 కోట్ల పన్ను చెల్లించాలని నోటీసులు పంపించింది. 2024-24 అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి ఈ మొత్తం చెల్లించాలనిసూచించింది. డిమాండ్‌నోటీసుతో పాటు ఇతర సర్దుబాట్లరూపంలో కూడా కంపెనీ భారీ మొత్తం చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. కంపెనీ




కూడా ఈనెల 6వ తేదీ తమకు ఐటిశాఖ నోటీసులు ఇచ్చిందని, పనున డిమాండ్ రు.1499.73 కోట్లు అని కంపెనీ చెప్పింది. ఈ మొత్తంలోనే వడ్డీతోపాటు నోటీసు ఇచ్చిందని కంపెనీ వివరించింది. అయితే కంపెనీ ఈ నోటీసును పరిశీలనచేస్తోందని ఈ పన్ను డిమాండ్‌ను ఉన్నతస్థాయిలో సవాల్‌చేయనున్నట్లు కూడా ఆలోచిస్తోంది.ప్రస్తుతం కంపెనీ న్యాయనిపుణులు ఐటి నోటీసును మదింపుచేస్తున్నారు. అంతకుముందు అసెస్‌మెంట్ సంవత్సరం 2022-23లో కూడా కంపెనీ నోటీసులు అందుకుంది. కర్ణాటక హైకోర్టు అంతకుముందు ఇచ్చిన డిమాండ్ నోటీసుపై తాత్కాలిక ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం కోర్టులో ఈకేసు పెండింగ్‌లోఉంది. అయితే ప్రస్తుత నోటీసువల్ల కంపెనీ వాణిజ్యకార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం చూపించలేదని మీషో వెల్లడించింది.



## 308 మందికి పెరిగిన భారత్ బిలియనీర్లు

### మొత్తం సంపద రూ.112.6 లక్షలకోట్లు

**న్యూఢిల్లీ, మార్చి 7:** భారత్‌లో సంపన్నుల సంఖ్య ఏటా పెరుగుతూనే ఉంది. తాజాగా విడు దలైన హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్2026 ప్రకారం ప్రపంచంలో అత్యధిక బిలియనీర్లు ఉన్న దేశాల జాబితాలో భారత్ మూడో స్థానంలో నిలిచింది. అమెరికా, చైనా తర్వాత భారత్ ఈ ఘనత సాధించింది. ప్రస్తుతం దేశంలో మొత్తం 308 మంది బిలియనీర్లు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. దేశంలో సంపద సృష్టి, ఆర్థిక వృద్ధి బలంగా ఉందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి కొత్తగా 24 మంది బిలియనీర్ల జాబితాలో చేరారు. భారతీయ కుబేరుల మొత్తం సంపద 10 శాతం పెరిగి రూ.112.6 లక్షల కోట్లకు చేరింది. 199 మంది సంపద పెరగ్గా, 109 మంది సంపద తగ్గడం లేదా స్థిరంగా ఉండటం గమనార్హం. ఈసారి సంప్రదాయ రంగాలకు మించి ఇతర రంగాల వారు కూడా జాబితాలో చోటు దక్కించుకున్నారు. అత్యధికంగా హెల్త్‌కేర్ రంగం నుంచి 53 మంది, ఇండస్ట్రియల్ గూడ్స్ నుంచి 36 మంది, కన్స్యూమర్ గూడ్స్ నుంచి 31 మంది కొత్తగా ఈ జాబితాలో చేరారు. అయితే తక్కువ మంది ఉన్నప్పటికీ, ఇంధన రంగం (ఎనర్జీ) అత్యధిక సంపదను కలిగి ఉంది. కేవలం 8 మంది బిలియనీర్లే రూ.18.3 లక్షల కోట్ల సంపదతో దేశీయ కుబేరుల మొత్తం సంపదలో 16 శాతం వాటాను కలిగి ఉన్నారు. నగరాల వారీగా చూస్తే ముంబై 95 మంది బిలియనీర్లతో దేశంలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆసియా బిలియనీర్ క్యాపిటల్ హోదాను మాత్రం ముంబై కోల్పోయింది. 133 మంది కుబేరులతో చైనాలోని షెన్‌జెన్ నగరం ఆసియాలో టాప్ ప్లేస్‌కు చేరింది. ముంబైలో కొత్తగా 15 మంది బిలియనీర్లు చేరగా, ఇది న్యూయార్క్ (14), లండన్ (9) కంటే ఎక్కువ కావడం విశేషం. భారతీయ బిలియనీర్లలో మహిళల వాటా 7 శాతంగా ఉంది. మొత్తం 23 మంది మహిళా కుబేరుల వద్ద రూ.9.8 లక్షల కోట్ల సంపద ఉన్నట్లు హురున్ నివేదిక తెలిపింది. ప్రపంచ సగటు వయసు (65) కంటే భారతీయ బిలియనీర్ల సగటు వయసు (67) ఎక్కువగా ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps